

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

8-3-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 36, పేజీలు : 10+4 వెల : 6.50


## తీహార్ జైలులో తొలిరోజు సిసోడియా

## నాగాలాండ్, మేఘాలయ కొత్త సిఎంల ప్రమాణం

2లో

## పారిశ్రామికంగా
# ఇక ఏపి ముందంజ



మంగళవారం సిఎం జగన్‌ను సత్కరించిన మంత్రులు అమర్నాథ్, బుగ్గన తదితరులు

## విశాఖ గ్లోబల్ సమ్మిట్ సక్సెస్

## మంత్రులు, అధికారులను అభినందించిన సిఎం జగన్

**విజయవాడ,మార్చి7,ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశంలో భవిష్యత్తులో పారిశ్రామికరంగంలో ఆంధ్రప్రదేశ్ ముందంజన నిలవడం ఖాయమని సిఎం జగన్ స్పష్టం చేసారు.రాష్ట్రంలో వివిధ రంగాలకు చెందిన పరిశ్రమల స్థాపనకు, ఐటి రంగ అభివృద్ధికి మనం తీసుకుంటున్న చర్యలు, మౌలిక సదుపాయాల కల్పన తదితరంశాల పట్ల దేశ,విదేశీ పెట్టుబడుదారులు స్వచ్ఛంధంగా ఆకర్షితులవుతున్నారన్నారు. విశాఖ గ్లోబెల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ అనంతరం పారిశ్రామికీకరణ పరంగా రాష్ట్రంలో అత్యంత ఆశాజనక పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. మనం చిత్తశుద్ధితో చేసే కృషికి తగిన ఫలితం లభిస్తోందన్నారు. ఈ,నెల 3,4 తేదిల్లో గ్లోబెల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో రెండురోజుల్లో రూ.13,41లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయన్నారు. 378 అవగాహన ఒప్పందాలు జరిగాయన్నారు.6.09 లక్షల మంది ఉపాధి లభించనున్నదన్నారు. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ విజయవంతమైన సందర్భంలో ఆయన ఇందుకు పరిపూర్ణ స్థాయిలో కృషి చేసిన మంత్రులు,అధికారులను మంగళవారం సిఎం జగన్ తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా వారంతా సమ్మిట్ విజయానికి వెన్నుదన్నుగా నిలిచిన ముఖ్యమంత్రిని ఘనంగా సత్కరించారు. ఆయనతో సదస్సు విజయవంతమైన సంతోషాన్ని పంచుకున్నారు.

సిఎం జగన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంవోయులు అమలు దిశగా ఇప్పటికే మనం చర్యలు ప్రారంభించామన్నారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేసామన్నారు. ఈ కమిటీ పూర్తి లక్ష్య నిర్దేశనంతో పనిచేయాలన్నారు.ఒప్పందాలన్ని అమలులోకి వచ్చే విధంగా చర్యలు ముమ్మరం చేయాలన్నారు.ఈ కమిటీ ప్రతివారం సమావేశమై సదస్సులో కుదిరిన ఎంవోయులు అమలు దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో మంత్రులు, అధికారులు మరింత నిబద్ధతతో పనిచేయాలన్నారు. సదస్సు ఉద్దేశాన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విశేషంగా ప్రచారం చేయడంలో వారికృషి అభినంద నీయమన్నారు. మరింతగా రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షిం ≫2



## లిక్కర్ స్కాంలో
# పిళ్లై అరెస్టు

### వారం రోజులు ఇడి కస్టడీ

### తాను కవిత బినామీ అని ఒప్పుకున్న పిళ్లై

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ కేసుకు సంబంధించి 17వ నిందితుడుగా వున్న హైదరాబాద్ వాసి అరుణ్ రామచంద్ర పిళ్లైని ఇడి అధికారులు సోమవారం రాత్రి బాగా పొద్దుపోయిన తరువాత అరెస్టు ≫2



మీడియాతో మాట్లాడుతున్న సజ్జల

## నెలాఖరులోగా
# బకాయిల చెల్లింపు

## ప్రభుత్వ ఉద్యోగులకు సర్కార్ హామీ

### ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో మంత్రుల కమిటీ భేటీ

**విజయవాడ,మార్చి7,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం మంచికబురు చెప్పింది. మార్చి 31లోగా బకాయిలన్ని చెల్లిస్తామని మంత్రి వర్గ ఉపసంఘం ప్రకటించింది. ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో మంగళవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రుల కమిటీ సమావేశమైంది.ఈ సమావేశంలో రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాధ, మున్సిపల్ శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, ప్రభుత్వ ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి (హెచ్‌ఆర్) చిరంజీవి చౌదరి పాల్గొన్నారు. ఉద్యోగులు ప్రతి నెల వేతనాలు,పెన్షనులు చెల్లింపు,తమ జీపీఎఫ్‌ఖాతాల్లో నిధుల జమ,సరెండర్‌లీవ్,పాత పెన్షన్ విధానం అమలు తదితరంశాలపై తమ డిమాండ్లు కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేసారు.తమ విషయంలో చులకన భావంతో వ్యవహరించవద్దని తెలిపారు.తమ డిమాండ్లకు ప్రత్యామ్నాయ అన్వేషణలు వద్దని ఎన్నికల వాగ్దానానికి కట్టుబడి అన్ని డిమాండ్లు అమలు చేయాలని కోరారు.

సచివాలయాల ఉద్యోగుల బదిలీలు వంటి అంశాలపై మంత్రుల కమిటీ దృష్టికి తీసుకుని వెళ్లారు. ఉద్యోగ సంఘాల నేతలు వెంకట్రామిరెడ్డి బండి శ్రీనివాసరావు,బొప్పరాజు వెంకటేశ్వర్లుతో పాటు ఇతర సంఘాల నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఉద్యోగ సంఘాలతో బేటీ అనంతరం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఉద్యోగ సంఘాలతో పెండింగ్ సమస్యలపై చర్చించామన్నారు. ఉద్యోగులంతాప్రభుత్వంలో భాగ ≫2

## సమ్మిట్‌తో పెరిగిన జగన్ ఇమేజ్: రోజా



**విజయవాడ,మార్చి7,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్ బ్రాండ్ ఇమేజ్ ఎంటో విశాఖ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌తో అర్థమైందని రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ఆర్కే రోజా అన్నారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ జీఐఎస్ సక్సెస్‌తో ప్రతిపక్షాలకు మైండ్ బ్లాంక్ అయిందన్నారు. రాష్ట్రానికి రూ.13,41లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. 6లక్షల మందికి ఉద్యోగాలు రానున్నాయన్నారు.పారిశ్రామిక దిగ్గజాలు రావడాన్ని చూసి ఓర్వలేక పోతున్నారన్నారు. టిడిపి4 గ్లోబెల్స్ ప్రచారానికి ఈ సమ్మిట్‌తో సమాధానమిచ్చా మన్నారు. పర్యాటక శాఖలో పెద్ద ఎత్తున పెట్టుబడులు కోసం ఎంఒయూలు చేసామన్నారు. గ్రౌండింగ్ చేయడానికి రెండు కమిటీలు ఏర్పాటు చేసామన్నారు. పారిశ్రామిక దిగ్గజాలు రావడం ఈ ప్రభుత్వం బ్రాండ్ ఇమేజ్‌కి నిదర్శనం అన్నారు. అంబానీ, అదాని, దాల్మియా, జిందాల్ వంటి నేతలు సిఎం జగన్ పాలన గురించి చెప్పారు. సిఎం జగన్ పట్ల ఎంత విశ్వాసం ఉందో ఈ సమ్మిట్‌తో ≫2

## లోకేష్‌ను కలిసిన వంగవీటి రాధ

**కలికిరి, మార్చి 7 ప్రభాతవార్త :** పీలేరు నియోజకవర్గంలోని కలికిరిలో పాదయాత్ర నిర్వహిస్తున్న నారాలోకేష్‌ను విజయవాడకు చెందిన టిడిపి నాయకుడు వంగవీటిరాధ కలిశారు. కలికిరిలో నారాలోకేష్‌తో ప్రత్యేకంగా సమావేశమై కలికిరి నుండి చింతపర్తి వరకు మంగళవారం జరిగిన యువగళం పాదయాత్రలో నారాలోకేష్ వెంట పాల్గొన్నారు. వంటవీటి రాధ విజయవాడలో వైఎస్సార్సీ పార్టీలో చేరుతారని ఊహాగానాలు చర్చలు జరుగుతున్న తరుణంలో వంగవీటి రాధ కలికిరి మండలానికి వచ్చి యువగళం పాదయాత్రలో నారాలోకేష్‌ను కలవడంతో వంగవీటి రాధ వైఎస్సార్సీకి వెళతారన్న ప్రచారానికి ముగింపు పలికినట్లు అయ్యిందని పలువురు రాజకీయ నాయకులు, టిడిపి సీనియర్ నాయకులు పేర్కొంటున్నారు. అంతేకాకుండా నారా లోకేష్‌తో గంటపాటు చర్చలు జరిపి పాదయాత్రలో తరచూ పాల్గొంటానని వంగవీటి రాధ తెలిపారు.






ముఖ్యమంత్రిగా ప్రాణం చేసినరియోను అభినందిస్తున్న ప్రధాని మోడీ

# నాగాలాండ్ సిఎంగా రియో ప్రమాణం

## హాజరైన ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షా, జెపి నడ్డా

**కోహిమా, మార్చి 7:**నాగాలాండ్ ముఖ్యమంత్రిగా ఎన్‌డిపిపి నేత నీఫియు రియో మంగళవారంనాడు ప్రమాణ స్వీకారం చేశారు. సిఎంగా ఆయన ప్రమాణం చేయడం ఇది ఐదోసారి. ఉపముఖ్యమంత్రులుగా టిఆర్ జెలియాంగ్ (ఎన్‌డిపిపి), యాన్‌తుంగో పాటన్(బిజెపి) ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్ర బిజెపి చీఫ్ టెమ్‌జెన్ ఇమ్నా అలోంగ్, నాగాలాండ్‌లో తొలిసారిగా ఎన్నికైన ఇద్దరు మహిళల్లో ఒకరైన సల్హౌతుయోనువో క్రూసేకు మంత్రివర్గంలో స్థానం కల్పించారు. కోహిమాలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా,బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, అసోం సిఎం హిమంతబిశ్వశర్మ, నాగాలాండ్ గవర్నర్ గణేశన్ పాల్గొన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డిపిపి,బిజెపి కూటమికి 37 స్థానాలు వచ్చాయి. ఆ రాష్ట్ర అసెంబ్లీలో మొత్తం స్థానాల సంఖ్య 60.

# తీహార్ జైలులో తొలిరోజు సిసోడియా

## సీనియర్ సిటిజన్స్ సెల్‌లో ఏర్పాటు

## పొరుగునే కరడుగట్టిన నేరస్తుల సెల్

**న్యూఢిల్లీ, మార్చి 7:** లిక్కర్ కుంభకోణంలో అరెస్టుచేసిన ఢిల్లీ మాజీ డిప్యూటి సిఎం మనీష్ సిసోడియాను తీహార్‌జైలులోని సీనియర్‌సిటిజన్ విభాగంలో ఉంచారు. 51 ఏళ్ల ఆప్ సీనియర్ నాయకుడు ఉన్న సెల్ పొరుగుననే కరుడుగట్టిన నేరస్తుల సెల్‌కూడా ఉందని తెలిందింది. అయితే ఆయన్ను ఉంచిన సెల్‌ను 24 గంటలపాటు సిసిటివి నిఘాలో ఉంచారు. తీహార్ ఒకటో నెంబరు జైలులోని తొమ్మిదోనంబరు వార్డులో సిసిటివిలు దండిగా ఉన్న సెల్‌లో ఉంచారు. సమీపభవిష్యత్తులో ఆయన తన సెల్‌లో మరొకరిని కూడా జతచేస్తామని అన్నారు. అదేవార్డులో కొందరు కరడుగట్టిన నేరస్తులు కూడా ఉన్నారని ఆప్ నేతలు ఆరోపించారు. మంగళవారం మధ్యాహ్నమే మనీష్‌ను తీహార్‌జైలుకు తీసుకువచ్చారు. కొన్ని వైద్యపరీక్షలు నిర్వహించిన అనంతరం ఆయన్ను సెల్‌కు తరలించారు. ఆయనకు స్వర్శకిట్‌ను అందచేసారు. ఆ కిట్‌లో టూత్‌పేస్టు, సోప్, టూత్‌బ్రష్ ఇతర రోజువారి అవసరాల ఉత్పత్తులు మాత్రమే ఉంటాయి. జైలులో మొదటిరోజు దినచర్యప్రకారం రాత్రి ఏడున్నర గంటలకు సిసోడియాకు చపాతి, అన్నం, ఆలూ కర్రీని అందించినట్లు జైలు అధికారులు తెలిపారు. జైలు నిబంధనావళిప్రకారం సిసోడియా ప్రస్తుతం విచారణ ఖైదీగానే కొనసాగుతారని, ఆయన తన వ్యక్తిగత దుస్తులు ధరించవచ్చని, మొదటిరోజు ఆయనకు అదనపు దుస్తులు కూడా అందచేసామన్నారు. సిసోడియా కుటుంబం కూడా ఆయన వ్యక్తిగత దుస్తులను తీసుకువచ్చి అందచేస్తామన్నారని తెలిపారు. ఆయన కుటుంబసభ్యులు కూడా ఆయన్ను సంప్రదించవచ్చన్నారు. అయితే ఇడి అధికారులు తీహార్‌జైలులోనే ఢిల్లీ ఎక్సైజ్‌కేసుకు సంబంధించి ఆయన్ను మరోసారి విచారించారు. సిబిఐ అధికారులకు చెప్పిన మెడికో లీగల్‌కౌన్సిల్ ఇచ్చినవిధంగా మందులు కూడా తీసుకోవచ్చని అలాగే రెండుజతల కళ్లజోళ్లు, ఒక డైరీ,పెన్ను, గీతా పుస్తకాన్ని కూడా తీసుకెళ్లవచ్చని అధికారులు చెప్పారు. అలాగే సిసోడియాను విపాసన సెల్‌లో ఉంచాలని దీనివల్ల ధ్యానానికివీలుకలుగుతుందని కోర్టుసైతం అధికారులను ఆదేశించింది.

# ఇక ఎపి ముందంజ

≫ చాలన్నారు. విశ్వనగరంగా విశాఖ త్వరలోనే గుర్తింపులోకి వస్తుందన్నారు.ఈ సదస్సుపై సైతం కట్టుకథలు అల్లడానికి ప్రయత్నించిన విపక్షాలు,వాటి అనుకూల మాధ్యమాలు భంగపడ్డాయన్నారు.గత ప్రభుత్వం అయిదేళ్లలో చేయలేని పనులు తాము చేసామన్నారు.మంత్రులు బుగ్గన రాజేంద్రనాథ్, గుడివాడ అమర్‌నాథ్,పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల్ వలెవెన్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ డా.జి. సృజన, ఎపి హై గ్రేడ్ స్టీల్స్ లిమిటెడ్ ఎండీ ఎస్, షన్మోహన్ పాల్గొన్నారు.

**మార్చి, ఏప్రిల్ నెలల్లో ప్రభుత్వ కార్యక్రమాలు,పథకాలు అమలు తేదీలు**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అధ్యక్షతన ఆయన కార్యాలయంలో సిఎంవో, అర్థికశాఖ అధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అసెంబ్లీ సమావేశాలు, మార్చి, ఏప్రిల్ నెలలో చేపట్టాల్సి కార్యక్రమాలు, అమలు చేయాల్సిన పథకాల తేదీలు ఖరారు చేసారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగ నిలిచిన పలు కార్యక్రమాల తేది నిర్ణయించినందున తదనుగుణంగా సన్నాహకాలు ప్రారంభించాలని సిఎం జగన్ ఆదేశించారు. ఎన్నికల కోడ్‌తో సంబంధం లేని కారణంగా మార్చి 10 నుంచి మధ్యాహ్న భోజనంలో రాగి జావను అందించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు.మార్చి14 నుంచి అసెంబ్లీ సమావేశాల నిర్వహణకు గవర్నర్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్‌ను అనుసరించి నిర్ణయం తీసుకున్నారు. బిఎసిలో సమావేశాల షెడ్యూలు ఖరారు చేస్తారు.మార్చి18న సంపూర్ణ ఫీజురీఎంబర్స్‌మెంట్ పథకం, జగనన్న విద్యాదీవెన లబ్దిదారుల ఖాతాల్లోకి డిబిటి పద్దతిలో నగదు జమచేస్తారు.మార్చి22 న ఉగాది రోజున ఉత్తమ సేవలందించిన వాలంటీర్ల పేర్లను ప్రకటిస్తారు. వీరికి ఏప్రిల్ 10న అవార్డులు, రివార్డులు ఇస్తారు. మార్చి23న జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు.మార్చి25నుంచి వైఎస్సార్ ఆసరా, ఏప్రిల్5 వరకు కొనసాగనున్న కార్యక్రమం. మార్చి31 జగనన్న వసతి దీవెన, ఏప్రిల్ 6న ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను అమలు చేస్తారు. ఏప్రిల్ 10న వాలంటీర్లకు సన్మానం చేస్తారు. ఏప్రిల్ 18 ఇబిసి నేస్తం అమలు చేస్తారు.ఈ సమావేశంలో అసెంబ్లీలో అనుసరించాల్సిన విధానాలు,ఆర్దిక ప్రణాళికలో ప్రతిపాదనలు తదితరంశాలపై సమగ్రంగా చర్చించారు.

# సిఎంకు చిరుధాన్యాల చిత్రపటాన్ని బహూకరించిన మంత్రి అమర్నాథ్

**విశాఖపట్నం, మార్చి 7, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి చిరుధాన్యాలతో ఉపయోగించి తయారుచేసిన చిత్రపటాన్ని రాష్ట్ర పరిశ్రమ శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ బహుకరించారు. ఇన్వెస్ట్మెంట్ సమిట్ విజయవంతమైన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మంత్రి గుడివాడ అమర్నాధ్‌రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా విశాఖ నగరానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు మోకా విజయ్ కుమార్ సిరిధాన్యాలను ఉపయోగించి తయారుచేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటాన్ని మంత్రి బహుకరించారు. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా 2023ని యూఎన్ఓ ప్రకటించిందని దీన్ని పురస్కరించుకొని తీర్చిదిద్దిన ఈ చిత్రపటాన్ని ముఖ్యమంత్రి ఎంతో ఆసక్తిగా తిలకించి ప్రత్యేకతలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికాల వల్లవన్, పరిశ్రమల శాఖ కమిషనర్ జి సృజన ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

## మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సిఎం జగన్

**విజయవాడ, మార్చి7 ,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరంతరం అండగా ఉంటుందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ట్విటరు వేదికగా ఆయన అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.వివిధ సంక్షేమ. అభివృద్దిరంగాల్లో మహిళలే అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. వారికి ఆరోగ్య భద్రతను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు.స్త్రీలకు వ్యతిరేకంగా జరిగే నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వం దిశచట్టాన్ని చేపట్టిందన్నారు. ఈ పరిధిలోని యాప్‌ను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు వీలుగా పలు సాంకేతికంశాలను చేర్చినట్లు తెలిపారు.మహిళలకు రక్షణ కల్పించడంతో పాటుగా వారు సామాజిక, ఆర్థిక రంగాల్లో నిలద్రొక్కునేందుకు వీలుగా ప్రభుత్వం చర్యలు తీసుకుందాన్నారు. రాజకీయాల్లో 50శాతం ప్రాధాన్యతను కల్పిస్తున్నామన్నారు.స్దానిక సంస్థలు,నామినేటెడ్ పదవుల్లో 50శాతం అవకాశం కల్పించామన్నారు.మహిళ అభ్యున్నతికి అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.



సంగ్మా ప్రమాణోత్సవానికి హాజరైన ప్రధాని మోడీ

# మేఘాలయలో కొలువుతీరిన సంగ్మా సర్కార్

## హాజరైన ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షా

**షిల్లాంగ్, మార్చి 7:** మేఘాలయలోనూ కొత్త సర్కార్ మంగళవారం కొలువుతీరింది. ముఖ్యమంత్రిగా నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పిపి) చీఫ్ కాన్రాడ్ సంగ్మా ప్రమాణస్వీకారం చేశారు. షిల్లాంగ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా,బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా పాల్గొన్నారు. కాన్రాడ్ సంగ్మా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం వరుసగా ఇది రెండోసారి. సంగ్మా మంత్రివర్గంలో ఎన్‌పిపికి చెందిన ప్రెస్టోన్ టిన్‌సాంగ్, ఎస్.ధర్‌లు ఉపముఖ్యమంత్రులుగా ప్రమాణం చేశారు. బిజెపికి చెందిన అలెగ్జాండర్ లాలూహెక్, యుడిపికి చెందిన పాల్ లింగ్డో, కిర్మెన్‌షిల్లా, హెచ్ఎస్‌పిడిపికి చెందిన షక్లియార్ వార్జ్రీ మంత్రులుగా ప్రమాణం చేశారు. వీరితో ఆ రాష్ట్ర గవర్నర్ ఫాగు చౌహాన్ ప్రమాణం చేయించారు. 60 స్థానాలున్న మేఘాలయలో సంగ్మా పార్టీ ఎన్‌పిపి 26 స్థానాల్లో గెలవగా, 2 స్థానాలున్న బిజెపి, ఇద్దరు స్వతంత్రులు,11 స్థానాలున్న యుడిపి, 2 స్థానాలున్న పిడిఎఫ్,హెచ్ఎస్‌పిడిపికి చెందిన ఇద్దరు సభ్యులు ప్రభుత్వానికి మద్దతు ప్రకటించారు.

# జగన్ ఇమేజ్: రోజా

≫అర్థమైంది.మా టూరిజం శాఖలో ఎంఒయులు గ్రౌండ్ చేయడానికి రెండు కమిటీలు వేసామన్నారు. పర్యాటక శాఖలో పెద్ద ఎత్తున పెట్టుబడుల కోసం ఎంఒయూలు చేసామన్నారు. ఓబేరాయ్ లాంటి సంస్థలు పర్యాటకరంగంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చారన్నారు. ఏ నాడైనా ఇంత గొప్ప పారిశ్రామిక వెత్తలు చంద్రబాబు హయంలో సమ్మిట్‌లకు వచ్చారా? చంద్రబాబుకి చేతకానిది సిఎం జగన్ చేసి చూపించారు.సిఎం జగన్ క్రేజ్ ఎలా ఉంటుందో చంద్రబాబుకి అర్థమైందన్నారు.

# ఎయిర్‌పోర్టులోనే పెర్ల్‌గ్రూప్ అధినేత హార్‌చంద్‌సింగ్ గిల్ అరెస్టు

**న్యూఢిల్లీ, మార్చి 7:** కేంద్ర దర్యాప్తుసంస్థ జరుపుతున్న ఆకస్మికసోదాలు, దాడులు పారిశ్రామికవేత్తలను భయకంపితులనుచేస్తున్నాయి. పైగా కేంద్ర ప్రభుత్వం ఇటీవలే వివిధ దేశాలతో చేసుకున్న నేరస్తుల అప్పగింత కార్యక్రమంకింద విదేశాల్లో తలదాచుకున్న నిందితులను కూడా రప్పించేయత్నాలు ముమ్మరంచేయడంతో ఇపుడు ఎగవేతలు కొంత మేర కట్టడి అయినట్లే కనిపిస్తోంది. ఇందులోభాగంగానే ఫిజిలో తలదాచుకున్న పెర్ల్‌గ్రూపన అధినేత హార్‌చంద్‌సింగ్ గిల్‌ను సిబిఐ అధికారులు ఎయిర్ పోర్టులోనే అరెస్టుచేసారు. కోట్లాదిరూపాయల ఉమ్మడి చిట్‌ఫండ్ కుంభకోణం నేపథ్యంలో గిల్ అరెస్టు అనివార్యం అవుతోంది. గిల్‌ను ఫిజీనుంచి సోమవారంరోజునే రప్పించారు. ఆపరేషన్ త్రిశూల్‌కింద ఆర్చిపెలాగోనుంచి తీసుకురాగానే సిబిఐ ఎయిర్‌పోర్టునుంచే నేరుగా తన అధీనంలోకి తీసుకుంది. సిబిఐ మొత్తం విదేశాల్లో తలదాచుకుంటున్న 30 మంది ఆర్థికనేరగాల్లను భారత్‌కు రప్పించేందుకు ఫోకస్‌పెంచింది.

# బకాయిలు చెల్లింపు

≫ మన్నారు. ఉద్యోగుల సంక్షేమ కోసం ఎప్పటికప్పుడు చర్చిస్తున్నామన్నారు.సుమారు రూ.3వేల కోట్ల మేర బకాయిల చెల్లింపులు ఈ నెలాఖరులోగా చెల్లిస్తామన్నారు. ఉద్యోగులకు సంబంధించిన బకాయిలు చెల్లించాలని నిర్ణయించామన్నారు. మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ ఉద్యోగులకు చెందిన పెండింగ్ క్లైయిమ్స్ మార్చి 31 నాటికి క్లియర్ చేస్తామన్నారు.ఉద్యోగుల .జీపీఎఫ్ బకాయిలు మార్చి31 లోపల చెల్లిస్తామన్నారు. అందరి ఉద్యోగులకు సంబంధించిన చెల్లింపులు చేస్తామన్నారు. రిటైర్మెంట్ గ్రాట్యూటీ, మెడికల్ ఎరియర్స్ అన్ని మార్చి 31 నాటికి క్లియర్ చేస్తామని వివరించారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:07/03/23

DAY - SINGAM SERIES Dr No:177
1st Prize Rs.100000/- 177736
2nd Prize Rs.7000/- 30290
3rd Prize Rs.3500/-
13032 13618 36507 39668 47524
48584 52634 61568 65867 70200
4th Prize Rs.200/-
0042 0790 0969 2296 2914 2921 5722
5782 6451 9201
5th Prize Rs.100/-
0116 0372 1331 5633 7063 7551 7970
8296 8502 9184
6th Prize Rs.50/-
0169 1517 2908 4206 6079 7735 8962
0192 1608 2930 4356 6153 7764 9063
0360 1679 2974 4403 6273 7865 9151
0387 1719 2975 4522 6372 7988 9214
0643 1962 3116 4642 6550 8029 9349
0725 2175 3191 4683 6574 8030 9588
0864 2297 3195 4736 6645 8061 9769
0949 2389 3202 4749 6749 8127 9812
1023 2484 3309 4765 6831 8396 9880
1094 2562 3327 4984 7003 8507 9998
1109 2677 3528 4985 7025 8643
1250 2687 3813 5112 7198 8708
1265 2750 3940 5292 7288 8806
1424 2836 3963 5959 7326 8918
1480 2846 4133 6051 7720 8919

DAY - KUIL SERIES Dr No:177
1st Prize Rs.100000/- 649542
2nd Prize Rs.7000/- 38438
3rd Prize Rs.3500/-
09106 17066 18712 20993 26705
32720 38646 58613 62012 80694
4th Prize Rs.200/-
0005 3527 5150 6119 6175 6696 6716
6748 7569 9837
5th Prize Rs.100/-
0110 1638 3882 4016 4221 7046 7328
7770 7878 9625
6th Prize Rs.50/-
0012 2090 4245 5181 6219 7825 8904
0136 2133 4260 5189 6222 7975 9065
0168 2360 4263 5228 6291 7981 9154
0634 2543 4305 5251 6411 8001 9178
0711 2808 4391 5377 6415 8045 9190
0820 2974 4418 5416 6538 8066 9240
0824 3332 4421 5428 6688 8154 9243
1061 3361 4515 5523 6784 8320 9261
1192 3539 4609 5550 6965 8356 9355
1194 3634 4712 5716 6969 8529 9885
1206 3665 4713 5800 7142 8583
1725 3766 4740 5853 7149 8676
1747 3919 4813 5885 7205 8774
1830 3945 4839 6184 7287 8857
1877 4206 5138 6212 7526 8890

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:07/03/23

DAY - ROSA SERIES Dr No:177
1st Prize Rs.100000/- 412975
2nd Prize Rs.7000/- 11998
3rd Prize Rs.3500/-
01126 09574 15916 37683 49767
52131 66568 76009 90926 95503
4th Prize Rs.200/-
1541 2998 3497 3695 4629 4762 7160
7242 9023 9781
5th Prize Rs.100/-
1521 2339 3399 3600 6360 6479 7241
8254 9124 9702
6th Prize Rs.50/-
0138 1782 2967 3805 5404 6833 8588
0191 1800 3006 3861 5413 6965 8736
0234 1868 3036 3997 5560 7039 8973
0301 2006 3117 4211 5709 7167 8981
0354 2362 3125 4445 5726 7301 9266
0401 2383 3227 4489 5736 7415 9415
0419 2503 3230 4793 5737 7419 9433
0759 2508 3347 4860 5820 7936 9810
0812 2515 3427 5078 5920 8065 9828
1207 2627 3462 5109 6145 8222 9842
1244 2695 3504 5262 6167 8236
1267 2785 3615 5296 6226 8269
1444 2795 3666 5353 6228 8301
1454 2861 3760 5387 6343 8468
1780 2865 3804 5397 6561 8536

DAY - DEAR SERIES Dr No:177
1st Prize Rs.100000/- 783398
2nd Prize Rs.7000/- 65666
3rd Prize Rs.3500/-
13319 15671 35988 37994 38263
42924 54142 55998 68625 98559
4th Prize Rs.200/-
3665 3832 4163 4576 4965 5082 6288
6694 7099 9438
5th Prize Rs.100/-
0188 0597 2965 3305 3668 3862 4275
6268 7410 9355
6th Prize Rs.50/-
0236 1347 2937 4482 6573 8154 9221
0277 1594 2997 4736 6652 8304 9241
0299 1828 3272 4829 6661 8780 9289
0337 1990 3275 5030 6863 8840 9337
0453 1992 3620 5089 7064 8859 9406
0535 2129 3870 5101 7170 8881 9762
0670 2188 3887 5155 7236 8883 9784
1086 2280 3936 5185 7265 8904 9851
1170 2343 4115 5492 7538 9048 9875
1243 2581 4168 5547 7619 9090 9984
1246 2654 4284 5561 7705 9091
1273 2830 4288 5627 7732 9112
1280 2845 4413 6419 7735 9129
1283 2849 4425 6475 7983 9132
1318 2928 4470 6558 8134 9173

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:07/03/23

DAY - THANGAM SERIES Dr No:177
1st Prize Rs.100000/- 539159
2nd Prize Rs.7000/- 89736
3rd Prize Rs.3500/-
07277 18714 25376 34881 47806
79937 81278 85259 91102 94278
4th Prize Rs.200/-
0093 1359 3281 3426 3894 5899 6487
7008 7184 8974
5th Prize Rs.100/-
0114 0116 0738 0871 3344 4134 4581
6586 6629 8559
6th Prize Rs.50/-
0052 1361 2857 3739 5314 7030 8624
0172 1457 2916 3750 5402 7049 8658
0468 1649 2964 3878 5428 7143 8865
0500 1682 3020 4037 5439 7320 8875
0582 1860 3067 4162 5445 7325 9207
0671 1959 3089 4412 5598 7364 9332
0688 2215 3197 4467 5897 7466 9378
0818 2255 3208 4574 5933 7538 9570
0945 2416 3222 4645 6078 7727 9606
0986 2557 3259 4878 6131 7978 9732
1083 2642 3303 4948 6365 8016
1135 2700 3368 4976 6497 8326
1207 2775 3410 5036 6511 8331
1270 2807 3664 5101 6742 8521
1323 2856 3696 5277 6958 8564

DAY - VAIRAM SERIES Dr No:36
1st Prize Rs.50000/- 358247
2nd Prize Rs.7000/- 97613
3rd Prize Rs.3500/-
04793 18708 30604 44985 59109
73409 76784 78984 87954 90807
4th Prize Rs.200/-
0483 0986 1166 2356 3969 8208 8498
9477 9528 9843
5th Prize Rs.100/-
1159 1903 2448 2842 5120 6047 6959
7438 7669 8789
6th Prize Rs.50/-
0015 1720 3171 5209 6173 7505 9173
0116 1905 3248 5482 6223 7671 9205
0362 1958 3253 5530 6420 8166 9237
0502 1981 3330 5588 6482 8172 9362
0632 2061 3365 5596 6688 8218 9409
0767 2346 3598 5705 6696 8513 9468
0890 2410 3664 5708 6703 8543 9514
0944 2424 3783 5726 6711 8596 9620
1037 2669 3821 5733 6924 8693 9665
1142 2827 4188 5918 6946 8783 9746
1274 2957 4413 5935 7265 8828
1459 2982 4685 6033 7295 8894
1489 2990 4820 6049 7303 9051
1672 3000 5016 6075 7434 9133
1689 3152 5074 6114 7445 9172

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:07/03/23

DAY - NALLANERAM SERIES Dr No:177
1st Prize Rs.50000/- 354913
2nd Prize Rs.7000/- 17328
3rd Prize Rs.3500/-
04051 21357 29558 43331 46325
54517 64758 69910 74922 94960
4th Prize Rs.200/-
0531 0608 1224 1708 4813 5480 6105
6778 7638 8603
5th Prize Rs.100/-
0914 2372 3111 4232 4563 5034 5740
7618 7997 9196
6th Prize Rs.50/-
0044 1873 3355 4639 6293 7909 9388
0222 2052 3367 4658 6341 8081 9401
0332 2100 3607 4667 6425 8110 9568
0493 2297 3628 4999 6544 8125 9641
0748 2545 3638 5094 6776 8141 9663
1231 2571 3650 5369 6867 8251 9738
1253 2647 3743 5378 7016 8312 9750
1259 2769 3925 5496 7128 8343 9765
1276 2773 3936 5549 7361 8537 9945
1424 2860 3954 5624 7520 8662 9995
1505 2958 3986 5760 7606 8710
1512 3130 4255 5830 7688 8753
1553 3273 4283 5988 7708 8898
1695 3303 4323 6194 7721 9116
1870 3329 4409 6207 7861 9208

DAY - MANI SERIES Dr No:36
1st Prize Rs.50000/- 682803
2nd Prize Rs.7000/- 45220
3rd Prize Rs.3500/-
16901 19010 25628 54405 56642
61074 61248 76296 87665 90993
4th Prize Rs.200/-
2752 4649 4826 5363 6722 6928 7426
8179 8784 9921
5th Prize Rs.100/-
1469 2233 2682 3064 3230 5470 6802
7135 8249 8481
6th Prize Rs.50/-
0025 1398 2921 4364 6230 7441 9165
0052 1505 3013 4493 6232 7920 9315
0102 1610 3058 4496 6979 7976 9461
0139 1614 3168 4715 6998 8008 9499
0275 1725 3384 5024 7008 8079 9528
0531 1825 3390 5340 7100 8254 9620
0736 1927 3444 5357 7110 8255 9680
0791 2289 3710 5393 7174 8305 9699
0823 2409 3774 5504 7186 8330 9748
0916 2518 3801 5627 7187 8510 9924
1083 2568 3829 5652 7203 8580
1115 2614 3869 5694 7255 8825
1208 2728 4066 5931 7327 8874
1291 2822 4089 6053 7356 9114
1321 2881 4138 6113 7414 9127

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:07/03/23

DAY - KUMARAN SERIES Dr No:177
1st Prize Rs.50000/- 448330
2nd Prize Rs.7000/- 37790
3rd Prize Rs.3500/-
03800 17227 21282 24874 26865
32207 36769 57739 65351 78811
4th Prize Rs.200/-
0471 0592 1028 5139 6755 7137 8053
8355 9656 9825
5th Prize Rs.100/-
0319 0758 1549 2172 2640 2855 2926
6300 6800 9492
6th Prize Rs.50/-
0000 1265 3175 4727 5952 7488 8731
0016 1303 3196 4789 6069 7510 9028
0024 1554 3240 4961 6172 7600 9278
0028 1765 3412 5095 6221 7695 9310
0114 1798 3533 5159 6234 7717 9402
0244 1866 3669 5176 6652 7782 9418
0428 2034 3881 5228 6712 7926 9508
0512 2176 3949 5321 6772 8012 9578
0734 2327 4031 5426 6799 8051 9780
0764 2523 4170 5470 7078 8069 9854
0907 2586 4208 5621 7263 8185
0950 2656 4255 5643 7291 8331
0967 2831 4341 5757 7300 8369
1005 2950 4475 5855 7357 8471
1247 3000 4526 5898 7440 8473

DAY - VISHNU SERIES Dr No:177
1st Prize Rs.50000/- 752448
2nd Prize Rs.7000/- 37371
3rd Prize Rs.3500/-
09102 22322 26127 27100 32105
35351 36216 48564 81807 96714
4th Prize Rs.200/-
0110 0720 0770 1485 1591 5192 5205
7049 7862 8551
5th Prize Rs.100/-
0041 1445 1903 3708 3820 6426 6792
6923 7891 7951
6th Prize Rs.50/-
0129 1030 2842 4344 5909 7777 9040
0152 1469 2864 4491 5999 7810 9131
0178 1503 2928 4538 6044 7901 9169
0192 1714 3575 4696 6055 8052 9497
0258 1773 3654 4706 6209 8165 9627
0410 1922 3672 4838 6224 8203 9700
0431 2143 3746 4879 6229 8297 9715
0629 2377 3782 4894 6295 8560 9778
0702 2419 3995 5057 6562 8755 9882
0714 2440 4115 5104 6868 8760 9991
0802 2476 4138 5191 6985 8851
0879 2488 4154 5250 7127 8963
0978 2512 4216 5386 7295 8964
0981 2517 4232 5583 7437 9001
1007 2554 4262 5882 7442 9004

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:07/03/23

SWARNALAXMI SERIES Dr No:177
1st Prize Rs.50000/- 514940
2nd Prize Rs.7000/- 47117
3rd Prize Rs.3500/-
14626 25705 36530 47829 58423
69746 71286 82304 93444 93926
4th Prize Rs.200/-
0495 3148 3335 3570 4237 4965 7251
8043 8568 8788
5th Prize Rs.100/-
0835 1231 1332 1727 2627 3424 5824
5980 6255 7763
6th Prize Rs.50/-
0074 1285 2522 4147 5633 7744 9092
0266 1345 2546 4203 5766 7747 9117
0298 1372 2560 4205 6056 7793 9181
0318 1500 2597 4290 6763 7854 9460
0360 1537 2653 4337 6779 7907 9552
0402 1591 2760 4547 6940 7997 9565
0456 1693 2891 4578 7042 8002 9687
0555 1879 2911 4647 7290 8215 9768
0756 1882 2945 4731 7386 8498 9908
0775 1941 2994 4831 7548 8582 9986
0817 2003 3089 4863 7549 8642
1039 2404 3162 5384 7551 8678
1067 2466 3377 5492 7566 8681
1138 2475 3723 5494 7580 8750
1259 2479 4127 5540 7582 9083

DAY - LION SERIES Dr No:36
1st Prize Rs.50000/- 946349
2nd Prize Rs.7000/- 13730
3rd Prize Rs.3500/-
13204 24449 35252 46452 57174
57992 68540 79926 81891 92519
4th Prize Rs.200/-
0118 1345 1548 2093 2617 3839 4021
4903 5133 5403
5th Prize Rs.100/-
0067 0462 1826 2654 6431 7655 8039
8942 9238 9662
6th Prize Rs.50/-
0108 1237 3297 4983 5894 6965 8853
0128 1417 3308 5120 5926 6983 8897
0183 1456 3496 5167 6003 7316 9041
0334 1740 3830 5225 6121 7614 9045
0589 2142 3900 5354 6347 7615 9172
0644 2153 3908 5417 6355 7653 9464
0730 2230 4125 5608 6464 7784 9525
0772 2232 4139 5611 6541 7844 9579
0945 2387 4219 5622 6585 7911 9882
0969 2610 4276 5641 6590 7969 9984
0973 2621 4415 5667 6620 7978
1056 2666 4429 5717 6717 8108
1084 2752 4512 5847 6719 8237
1120 2822 4588 5855 6905 8349
1189 3146 4910 5876 6920 8612

# లిక్కర్ స్కాంలో పిళ్లై అరెస్టు

≫ చేశారు. మంగళవారం మధ్యాహ్నం పిళ్లైను ఇడి అధికారులు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచి వారం రోజుల కస్టడీకి కోరగా అందుకు న్యాయస్థానం అంగీకరించింది. ఇదే సమయంలో ఈ కేసులో ఇడి అధికారులు పిళ్లై అరెస్టుకు సంబంధించి కోర్టుకు సమర్పించిన రిమాండు రిపోర్టులో సిఎం కెసిఆర్ తనయ ఎంఎల్‌సి కవిత పేరును మరోసారి ప్రస్తావించారు. తాను కవితకు బినామిగా వున్నట్లు పిళ్లై అంగీకరించాడని ఇడి అధికారులు కోర్టుకు తెలిపారు.

ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఈడీ అధికారుల అరెస్టుల పర్వం కొనసాగుతూనే వుంది, ఈ కేసుకు సంబంధించి ఇటీవలే ఎపికి చెందిన వైఎస్సార్సీ ఎంపి మాగుంట శ్రీ నివాసులు రెడ్డి తనయుడు మాగుంట రాఘవ రెడ్డిని ఇడి అధికారులు అరెస్టు చేయడం తెలిసిందే. ఈ కేసులో ఓవైపు రాఘవ రెడ్డి విచారణ కొనసాగుతుండగానే సోమవారం రాత్రి ఇడి అధికారులు హైదరాబాద్‌కు చెందిన అరుణ్ రామచంద్ర పిళ్లైని సుదీర్ఘ విచారణ తరువాత అరెస్టు చేశారు. ఇప్పటి వరకు పలు దఫాలుగా 39 సార్లు పిళ్లైను ఇడి అధికారులు విచారించగా సోమవారం సాయంత్రం 40వ సారి విచారణకు పిలిచి అర్థరాత్రి సమయంలో మనీలాండరింగ్ కేసులో అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం వెంటవెంటనే చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం ఇడి అధికారులు భారీ భద్రత మధ్య పిళ్లైని ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచారు. అనంతరం పిళ్లై అరెస్టుకు సంబంధించిన రిమాండు రిపోర్టును కోర్టుకు సమర్పించి ఈ కేసులో అతన్ని మరింతగా విచారించాల్సి వున్నందున వారం రోజుల కస్టడీకి ఇవ్వాలని కోరగా అందుకు న్యాయస్థానం అంగీకరించింది. కాగా పిళ్లై అరెస్టుకు సంబంధించి ఈడీ అధికారులు కోర్టుకు సమర్పించిన 17 పేజీల రిమాండు రిపోర్టులో అనేక సంచలన విషయాలను వెల్లడించారు. బిఆర్ఎస్ ఎంఎల్‌ఎ కవితకు పిళ్లై బినామీగా వున్నాడని, ఈ విషయాన్ని అ తను అంగీకరించాడని అందులో ఈడీ అధికారులు వివరించారు. ఇండో స్పిరిట్ కంపె నీలో పిళ్లై భాగస్వామిగా వున్నాడని, ఢిల్లీ రాష్ట్ర లిక్కర్ పాలసీకి సంబంధించి జ రిగిన అన్ని సమావేశాల్లో అతను పాల్గొన్నాడని ఇడి అధికారులు కోర్టుకు వివరించారు. ఈ కంపెనీలో పిళ్లై 3.5 కోట్ల రూపాయలు పెట్టుబడిగా పెట్టినట్లు కాగితాలపై వుందని ఇడి అధికారులు కోర్టుకు వివరించారు. ఇలా చేయడం కవిత ఆదేశాల మేరకే జరిగిందని ఈడీ అధికారులు తెలిపారు. ఇందుకుగానూ ఈ స్కాంలో పిళ్లైకి కో టి రూపాయల నజరానాగా అందిందని ఈడీ అధికారులు తెలిపారు. నేరపూరిత ధన ప్రవాహం గురించి పిళ్లైని మరింతగా విచారించాల్సి వుందని ఇడి అధికారులు కోర్టుకు తెలిపారు. ఈ కేసులో హవాలా ద్వారా డబ్బుల పంపిణీ జరిగినట్లు తేలినందున ఈ కోణంలోనూ పిళ్లైని విచారించాల్సి వుందని ఇడి అధికారులు తమ రిమాండు రిపోర్టులో తెలిపారు. లిక్కర్ స్కాంలో తాను కవిత ప్రతినిధిగా వున్నట్లు పిళ్లై గతంలో అనేకసార్లు వెల్లడించాడని ఇడి అధికారులు కోర్టుకు తెలిపారు. తాను కవిత ఆదేశాల మేరకే లిక్కర్ స్కాంలో పనిచేశానని పిళ్లై చెప్పినట్లు ఇడి అధికారులు కోర్టుకు తెలిపారు. ఈ కేసులో మరో నిందితుడు సమీర్ మహేంద్రుతో కలిసి పిళ్లై సమావేశాలకు హాజరయ్యాడని, గోరంట్ల బుచ్చిబాబుతో పిళ్లై వాట్సాప్ చాట్‌లు నిర్వహించాడని ఇడి అధికారులు రిమాండు రిపోర్టులో తెలిపారు. లిక్కర్ స్కాంలో కీలకమైన సౌత్ గ్రూప్ చెల్లించిన వంద కోట్ల రూపాయల కిక్ బ్యాక్ నిధుల పంపిణీలో పిళ్లై ప్రధాన పాత్ర వహించాడని ఇడి అధికారులు తెలిపారు. ఈ నిధులు ఆప్ నేతలకు అందిందని తమ విచారణలో తేలిందని ఇడి అధికారులు కోర్టుకు వివరించారు. ఈ కేసులో బుచ్చిబాబు, పిళ్లైని ఏకకాలంలో విచారించాల్సిన అవసరం వుం దని రిమాండు రిపోర్టులో ఈడీ అధికారులు తెలిపారు. పిళ్లైని ఇంతకు ముందు 39 రోజుల పాటు విచారణ జరిపినా అనేక విషయాలకు సంబంధించి అతను దాటవేత సమాధానాలు చెప్పాడని, తప్పించుకునే యత్నం చేశాడని ఇడి అధికారులు తెలిపారు. ఇడి అధికారుల రిమాండు రిపోర్టు సమర్పణ సమయంలో పిళ్లై తరపు న్యాయవాది కూడా కోర్టులో హాజరై తన వాదనలను వినిపించారు. పిళ్లై అరెస్టు పూర్తిగా అక్రమమని, ఇడి అధికారులు చెబుతున్నదంతా అబద్ధమని న్యాయవాది తెలిపారు. ఇడి అధికారుల విచారణకు తన క్లయింట్ పూర్తిగా సహకరించాడని, వీటిని రికార్డు కూడా చేశారని, ఇప్పుడు సహకరించలేదనడం నిజంకాదని పిళ్లై తరపు న్యాయ వాది తెలిపారు. తన క్లయింట్ థైరాయిడ్‌తో పాటు ఇతర అనారోగ్య సమస్య లతో బాధపడుతున్నాడని, వైద్యం అందించాలని న్యాయవాది కోరారు. ఈ విషయంలో రౌస్ అవెన్యూ కోర్టు జోక్యం చేసుకుంటూ పిళ్లై అరెస్టులో ఎందుకు ఆలస్యం అయిందని ఇడిని ప్రశ్నించింది. ఈ ఆలస్యం కావాలని జరిగిందా..? మరేదైనా కారణం వుందా..? అని కోర్టు ప్రశ్నించింది. దీనికి ఇడి అధికారులు సమాధానం ఇస్తూ ఈ కేసులో పిళ్లై లావాదేవీలకు సంబంధించిన సాక్షాలు తమకు అందడంలో ఆలస్యం అయ్యిందని, ఈ కారణంతోనే పిళ్లై అరెస్టు జరిగిందని ఈడీ అధికారులు తెలిపారు. పిళ్లై నేరం చేసినట్లు ఆధారాలు వున్నట్లు తేలితే వెంటనే అరెస్టు చేయకుండా విచారణకు రోజుల తరబడి పిలవడం ఎందుకని కోర్టు ప్రశ్నించింది. పిళ్లైకి వైద్య సేవలు అందించాలని, న్యాయవా దులతో పాటు కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడేందుకు అనుమతించాలని ఈడీ అధికారులను కోర్టు ఆదేశించింది. దీంతో పాటు భార్య, బావమరిదిని కలిసేందుకు కూడా కోర్టు అనుమతించింది. ఇదే సమయ ంలో పిళ్లై విచారణను పూర్తిగా వీడియో రికార్డు చేయాలని కోర్టు ఆదేశించింది. పిళ్లై అరెస్టుతో లిక్కర్ స్కాంలో ఈడీ అధికారులు అరెస్టు చేసిన వారి సంఖ్య 11కు చేరింది. కాగా లిక్కర్ స్కాంలో హైదరాబాద్ వాసి అరుణ్ రామచంద్ర పిళ్లై అరెస్టు తరువాత చోటుచేసు కున్న పరిణామాల నేపథ్యంలో ఈ కేసులో తెలంగాణకు చెందిన మ రింత మంది అరెస్టయ్యే వీలుందని తెలుస్తోంది. ఇప్పటి వరకు ఈ కేసులో అరెస్టయిన వారిలో తెలంగాణకు చెందిన వారే ఎక్కువగా వుండడం గమనార్హం. అభిషేక్ బోయినపల్లి, గోరంట్ల బుచ్చిబాబు, శరత్‌చంద్రా రెడ్డిలు అరెస్టవగా వీరితో కలిసి గోల్‌మాల్ నిర్వహించిన ఢిల్లీ వాసులు సమీర్ మహేంద్రు, విజయ్ నాయర్‌లు కూడా అరెస్టవడం తెలిసిందే. కాగా ఇంతకు ముందు పిళ్లైకి సంబంధించి నగర శివార్లలోని వట్టినాగులపల్లిలో గల 2.2 కోట్ల రూపాయల విలువైన భూమిని ఈడీ జప్తు చేసింది. ఆయన కార్యాలయంలో, ఇంట్లో అనేకసార్లు సోదాలు నిర్వహించి పెద్ద ఎత్తున పత్రాలను జప్తు చేసింది. పిళ్లై అరెస్టు సందర్భంగా ఈడీ అధికారులు బిఆర్ఎస్ ఎం ఎల్‌సి కవిత పేరును ప్రస్తావించడం గమనార్హం.

## వారం - వర్జ్యం

**8-3-2023 బుధవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తె పూర్వాభాద్ర

పాడ్యమి రా.07-03; ఉత్తర తె.03-54

వర్జ్యం ఉ.09-50 ల 11-33

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. స్త్రీలకు ఖర్చులధికం.

**వృషభం:** సాహిత్య సభల్లో పాల్గొంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**మిథునం:** ఉద్యోగులకు శుభ యోగం. అన్ని వ్యవహారాల్లో విజయం.

**కర్కాటకం:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. ధర్మ రక్షణకై కృషి చేస్తారు.

**సింహం:** గృహ, భూ వసతులు ఏర్పాటు చేసుకుంటారు.

**కన్య:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. కళాకారులకు సన్మాన యోగం.

**తుల:** వృథా ఖర్చులుంటాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**వృశ్చికం:** మానసిక ఆందోళనకు లోనవుతారు. మిత్రులను కలుసుకుంటారు.

**ధనస్సు:** వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి బాగుంటుంది. ఆరోగ్యం బాగుంటుంది.

**మకరం:** శుభ కార్యాలకు హాజరవుతారు. ఉద్యోగులకు పదోన్నతి.

**కుంభం:** వ్యాపారులకు సామాన్యం. విద్యార్థులకు స్వల్ప సమస్యలుంటాయి.

**మీనం:** కొత్త రుణాలు చేసి పాత రుణాలు తీరుస్తారు. శుభ వార్తలు వింటారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# టిటిడి ఇచ్చిన స్థలం అనుకూలం కాదు!



## ఆర్టీసి యాజమాన్యం నిరాకరణ

## కొండపై ఎలక్ట్రిక్ బస్‌స్టేషన్ నిర్మాణం ఇంకా జాప్యం?

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల-తిరుపతి మధ్య ఘాట్‌లో ప్రస్తుతం 40వరకు ఎలక్ట్రిక్ (విద్యుత్‌తో) బస్సులు తిరుగుతున్నాయి. రానున్న రోజుల్లో ఈ బస్సుల సంఖ్య పెరిగి, వీటిని ఆపేందుకు, విద్యుత్‌ఛార్జింగ్‌కు వీలుగా తిరుమల కొండపైనే విద్యుత్ బస్‌స్టేషన్ నిర్మించాల్సిన అవసరాన్ని కూడా గుర్తించారు. ఇందుకు అనుగుణంగా ఆర్టీసి యాజమాన్యం నుంచి టిటిడికి అందిన ప్రతిపాదనలతో తిరుమల బాలాజీనగర్ ప్రాంతంలో 2.86 ఎకరాల స్థలం కేటాయిస్తూ 2022 ఏప్రిల్ 30వతేదీ టిటిడి పాలకమండలి తీర్మానం చేసింది. దాదాపు పదినెలలకాలం స్తబ్ధుగా ఉంటూ వచ్చిన ఆర్టీసి రెండు నెలలక్రిందట ఆ స్థలాన్ని పరిశీలించి, అనుకూలంగా లేదని తేల్చడంతో కొత్త సమస్య ఎదురైంది.

శేషాచలంకొండల్లోని సప్తగిరులపై పర్యావరణ పరిరక్షణతో బాటు కాలుష్యనియంత్రణకు అమలు చేస్తున్న కార్యాచరణలో విద్యుత్‌తో నడిచే బస్సులను ఆర్టీసి యాజమాన్యం అందుబాటులోకి తీసుకువచ్చి నడుపుతోంది. మొదటిదశలో 50 బస్సులు తిరుమలకు తీసుకువచ్చేందుకు గత ఏడాది ప్రభుత్వం ప్రతిపాదనలు రూపొందించినా, ఆచరణలో 10బస్సులతో మొదలుపెట్టింది. గత ఏడాది సెప్టెంబర్‌లో జరిగిన దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో మొదటగా పది బస్సులు భక్తుల రవాణాకు సమకూరాయి. ప్రస్తుతం 40 బస్సులు తిరుమల-తిరుపతి మధ్య ఘాట్‌లో సురక్షితంగా సాఫీగా తిరుగుతున్నాయి.

ఈ బస్సుల సామర్థ్యం 32మంది ప్రయాణీకులు మాత్రమే కూర్చునే వీలుంది. మరో వారం రోజుల్లో మొత్తం మొదటిదశలో తిరుమల- తిరుపతి మధ్య నడిచే ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్య 50కి చేరుకోనున్నాయి. ఎలక్ట్రిక్ బస్సుల కోసం ప్రత్యేకంగా తిరుమలకొండపై ఇప్పటికీ విద్యుత్ ఛార్జింగ్ పాయింట్లు అందుబాటులోకి రాలేదు. తిరుమలను కాలుష్యరహిత పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దడంలో తిరుమల తిరుపతి దేవస్థానం 2020వ సంవత్సరంలోనే కొన్ని కఠిన చర్యలు అమలుచేయ డానికి సిద్దమైంది. అందులో తొలుత ప్లాస్టిక్ సంచులు, తాగునీటి సీసాలు, ప్లాస్టిక్ వస్తువులు వినియోగించడాన్ని పూర్తిగా నిషేధించింది. ఈ నిషేధం అమలులో టిటిడి అధికారులు విజయం సాధించారు. ఇదే సమయంలో తిరుమలకు నడిచే ఆర్టీసి బస్సులు కూడా పూర్తిగా ఎలక్ట్రిక్ (విద్యుత్‌తో) నడిచేవి ప్రవేశపెట్టాలని ఆర్టీసి యాజమాన్యానికి టిటిడి పాలకమండలి ప్రతిపాదనలు పంపింది. అందుకు అవసరమైన సహకారం అందిస్తామని వెల్లడించింది.

**స్థలం చిక్కుతో ఆర్టీసికి కొత్తసమస్య!**

ఏడాది కాలంనుంచి తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. రోజుకు సరాసరి లక్షమందివరకు వస్తుండగా రోజువారీగా 80వేల మంది భక్తులకు దర్శనం చేయిస్తున్నారు. వీరిలో 50వేలమంది భక్తులు ఆర్టీసి బస్సుల్లోనే ప్రయాణిస్తున్నారు. ప్రస్తుతం తిరుమల-తిరుపతి మధ్య 352వరకు డీజిల్‌తో నడిచే బస్సులు , 40వరకు విద్యుత్ బస్సులు తిరుగుతున్నాయి. భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరగడంతో బాటు విద్యుత్ బస్సులకు ఆదరణ కూడా పెరిగింది. డీజిల్ బస్సు ఛార్జీ తిరుమలకు 90 రూపాయలుగా వసూలుచేస్తున్నారు.

తిరుగుప్రయాణంలోనూ ఇదే ఛార్జీ ఉంది. తిరుగు ప్రయాణం తీసుకున్న భక్తులకు 20 రూపాయలు తగ్గించి 160 రూపాయలు టిక్కెట్ ఛార్జీ చేస్తున్నారు. ఇక విద్యుత్‌బస్సులో 110 రూపాయలు లెక్కన ఛార్జిగా నిర్ణయించారు. తిరుగు ప్రయాణం తీసుకున్న భక్తులకు 20 రూపాయలు తగ్గించి 200 రూపాయలు ఛార్జీ వసూలు చేస్తున్నారు. తిరుమలలో రాంభగీచా బస్టాండుకు 35వరకు బస్సులు, ప్రధాన బాలాజీ బస్టాండ్‌కు 5బస్సులు నడుస్తున్నాయి. ఇవి ఎంతో అనుకూలంగా, సాఫీగా ఉండటంతో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, తెలంగాణా, కర్నాటక, మహారాష్ట్ర ప్రాంతాల భక్తులు అత్యధికంగా విద్యుత్ బస్సుల్లోనే ప్రయాణించడానికి సుముఖత చూపుతున్నారు. ప్రస్తుతానికి తిరుపతి అలిపిరి డిపోలో మాత్రమే విద్యుత్ బస్సులు ఉన్నాయి. తిరుమల డిపోకు విద్యుత్ బస్సులు కేటాయిస్తే ఛార్జింగ్ సమస్య, బస్‌స్టేషన్ సమస్య తలెత్తేఅవకాశం ఉంది. ఇందుకు ఎలక్ట్రిక్ బస్‌స్టేషన్ నిర్మాణం విషయంలో రెండునెలల క్రిందట ఆర్టీసి ఎండి ద్వారకతిరుమల రావు, అధికారులు తిరుమలలో స్థలం పరిశీలించి నిర్మాణానికి అనుకూలంగా లేదని నిర్ధారించారు. ఆ స్థలంలో కనీసం తవ్వకాలు చేసినా ప్రమాదమేనని గుర్తించారు. దీంతో గతఏడాది కేటాయించిన 2.86 ఎకరాల స్థలాన్ని టిటిడికి అప్పగిస్తూ మరోచోట కేటాయించేందుకు చూడాలని ప్రతిపాదనలు ఇచ్చారు. ఇప్పుడు విద్యుత్ బస్‌స్టేషన్ కొండపై నిర్మాణం సమస్య మొదటికొచ్చింది. కొండపై ఆలయానికి వచ్చివెళ్లే భక్తులను దృష్టిలో ఉంచుకుని, సౌకర్యవంతంగానే స్థలం కేటాయిస్తే విద్యుత్ బస్‌స్టేషన్ నిర్మించేందుకు అవకాశం కలుగుతుంద నేది ఆర్టీసి వర్గాల విజ్ఞప్తి.



## వేడుకగా ముగిసిన మలయప్ప తెప్పోత్సవాలు

**తిరుమల,మార్చి 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల కొండల్లోని వేలకోట్ల తీర్థాలతో సమ్మిళితమైన పవిత్ర స్వామిపుష్కరిణిలో ఐదురోజుల పాటు నిర్వహించిన సాలకట్ల తెప్పోత్సవాలు మంగళవారంరాత్రి ముగిశాయి. చివరగా ఏడుకొండల దేవుడు ఉభయ నాంచారులతో కలసి తెప్పపై ఏడుచుట్లు తిరిగారు. శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి అలంకారంలో ఆలయం వద్ద నుంచి మాఢవీధుల్లో మంగళ వాయిద్యాల నడుమ, ఛత్రచామరలతో పుష్కరిణి వద్దకు చేరుకున్నారు. రాత్రి 7గంటలకు తెప్పపై ఆశీనులైన ఉత్సవమూర్తి ఆలయ అర్చకుల వేదమంత్రోచ్చరణల నడుమ కర్పూర హారతులు అందుకున్నారు. భక్తుల గోవిందనామస్మరణలతో వేడుకగాముగిశాయి. ఈతెప్పోత్సవంలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, టిటిడి ఇఒ ధర్మారెడ్డి, టిటిడి ఛైర్మన్ సతీమణి స్వర్ణలతరెడ్డి,ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు, ఎస్‌ఇ 2 జగదీశ్వర్ రెడ్డి,అర్చకులు, గృహస్థభక్తులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న తాడికొండ ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి

## గోరుముద్ద కార్యక్రమాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీదేవి

### నాణ్యత ఉండడం లేదనే ఫిర్యాదులు వస్తున్నాయని నిర్వాహకులపై ఆగ్రహం

**తుళ్లూరు, మార్చి7, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న గోరుముద్ద కార్యక్రమాన్ని మంగళవారం తాడికొండ ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి తనిఖీ చేశారు. తాడికొండ మండల పరిధి లోని పొన్నెకల్లు పాఠశాలలో ఆమె స్వయంగా పిల్లలకు భోజనంవడ్డించి.. వారితోకూర్చుని భోజనం చేశారు. పలువురు విద్యార్థులు భోజనం నాణ్యత లేదని ఫిర్యాదు చేయడంతో ఎమ్మెల్యే శ్రీదేవి నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ పిల్లలకి ఇళ్లలోకూడా నాణ్యత లేకుండా వండుతారా అంటూ మండిపడ్డారు. పేద పిల్లల భోజనం నాణ్యత విషయంలో రాజీ పడితే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా గోరుముద్ద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. పాఠశాలకు త్రీఫేస్ కరెంటు కావాలని ఎమ్మెల్యేకు తెలపగా వెంటనే విద్యుత్ సమస్యను పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అదే విధంగా గ్రామంలోని ఎస్సీ కాలనీ విద్యార్థులు పాఠశాలకు సక్రమంగా రావడంలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సదరు విద్యార్థుల తల్లిదండ్రులకు ఎమ్మెల్యే కౌన్సిలింగ్ చేశారు. విద్యార్థులు పాఠశాలకు తీసుకొచ్చే భాధ్యత ఉపాధ్యాయులపై కూడా ఉంటుందన్నారు. జగనన్న ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలు కూడా కార్పోరేట్ పాఠశాలలను తలదన్నేలా ఉన్నాయని గుర్తు చేశారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని.. సొంత ఊరులో చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.



## టిటిడి మహిళా ఉద్యోగినుల రక్తదానం

**తిరుమల,మార్చి 7ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగినులు రక్తదానం చేశారు. తిరుపతిలోని కేంద్రీయ ఆస్పత్రిలో మంగళవారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని రక్తదానం చేయడం అభినందనీయమని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం తెలిపారు. అత్యవసర సమయంలో బాధితులకు ప్రాణాలు కాపాడటంలో ఈ రక్తం వినియోగించుకునేలా చూస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిటిడి సిఎంఒ డాక్టర్ మురళీధర్, సంక్షేమ విభాగం డిప్యూటీ ఇఒ స్నేహలత, ఆర్‌ఎంఒ డాక్టర్ నర్మద, మహిళ ఉద్యోగులు పాల్గొన్నారు.

## దౌర్జన్యం, రౌడీయిజంతోనే వైఎస్సార్సీ గెలుపు



ఎన్‌టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అచ్చెన్నాయుడు

### అన్ని చోట్లా అభ్యర్థులను నిలబెట్టాం

### ఎమ్మెల్సీ స్థానాలు మూడు గెలిస్తే చాలు

### సార్వత్రిక ఎన్నికల్లో అధికారం మనదే

### నెల్లూరులో కింజరపు అచ్చెన్నాయుడు

ధ్వజమెత్తారు. పేర్కొన్నారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో నెల్లూరు పార్లమెంటు టిడిపి అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ అధ్యక్షతన తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కింజెరపు మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ నుంచి రెండు, మూడుసార్లు తప్ప మరెప్పుడూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేదని, తొలిసారిగా అన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులను నిలబెట్టామని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజెరపు.అచ్చెన్నాయు3 ఎమ్మెల్సీ స్థానాల్లో మనం గెలిస్తే, 2024 ఎన్నికల్లో సునాయాసంగా మనం అధికారంలోకి వస్తామని వివరించారు. టిడిపి నేతలు, కార్యకర్తలు ఎమ్మెల్సీ ఎన్నికలపై దృష్టి సారించాలన్నారు. ఒక్క అవకాశం అని గద్దెనెక్కిన జగన్ ఒక్క స్థానిక సంస్థ ఎన్నికను కూడా ప్రజల మద్ధతు గెలవలేదని ఆయన ఆరోపించారు. దౌర్జన్యాలు, రౌడీయిజాలతో అక్రమంగా గెలిచాడని ఆరోపించారు. ప్రస్తుతం ఎన్నికల్లో అక్రమంగా గెలవడానికి దొంగ ఓట్లను చేర్చారని ఆయన ఆరోపించారు. చదువుకుని ఒంటరి మహిళగా జీవించే ఇంటి నంబరుపై 15 దొంగ ఓట్లు ఉన్నాయన్నారు. దొంగ ఓట్లు వేయకుండా నాయకులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికలకు 4రోజులు గడువు ఉందని, ఈ నాలుగురోజుల్లో ప్రతి ఓటర్‌ను కలవాలన్నారు. ఉద్యోగస్తులు జగన్‌పై తీవ్ర ఆగ్రహంలో ఉన్నారన్నారు. ఉపాధ్యాయులకు సరైన సమయంలో జీతాలు ఇవ్వక తీవ్ర అవస్థలకు గురైయ్యారన్నారు. నిరుద్యోగులకు 4లక్షల ఉద్యోగాలు కల్పిస్తానని చెప్పి, కనీసం ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని మండిపడ్డారు.

జగన్ అక్రమంగా లక్షల కోట్లు సంపాదిస్తే, స్థానిక ఎమ్మెల్యేలు ఆయనకి ధీటుగా దోచుకున్నారని విమర్శించాడు. పక్క రాష్ట్రాల్లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్న యువత, చంద్రబాబు చేసిన అభివృద్ధిని చూసి ఓటు వెయ్యాలని విజ్ఞప్తి చేశారు. జగన్‌పై అన్ని వర్గాల్లో వ్యతిరేకత వచ్చిందని, శ్రీకాంత్‌ని గెలిపించి ఆ వ్యతిరేకతకు కార్యరూపం చూపాలన్నారు. పట్టభద్రుల అందరినీ టిడిపి నేతలు మూడుసార్లు కలవాలని, ఎంత కష్టపడి పనిచేస్తేనే కంచర్లను గెలిపించుకోగలమన్నారు. ఎన్నికల్లో సరిగా పనిచేయకపోతే పార్టీ చర్యలు తీసుకుంటుందన్నారు. టిడిపి గెలవబోతోందనే ఆలోచనతో ప్రజల దృష్టి మరల్చడానికి చంద్రబాబుపై అవినీతి మరకలు వేస్తున్నారని ఆరోపించారు.



## ప్రజల ముందుకు టిటిడి శోభకృత్ పంచాంగం

### 15నుంచి ఇతర ప్రాంతాల్లో భక్తులకు అందుబాటులో

**తిరుమల,మార్చి 7ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో పరిస్థితులు,రోజులు, తిథి,వార,నక్షత్ర వివరాలతో రూపొందించిన తిరుమల తిరుపతి దేవస్థానం శోభకృత్ నామ సంవత్సరం పంచాంగాన్ని మంగళవారం టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి విడుదల చేశారు. ప్రతి ఏడాదిలాగే రాబోయే నూతన తెలుగుసంవత్సరానికి సంబంధించి పంచాంగం ముద్రించడం జరిగిందన్నారు. ఈ పంచాంగం వెల 75రూపాయలుగా నిర్ణయించారు. నేటినుంచి తిరుమలలో భక్తులకు అందుబాటులోకి రానుండగా మిగిలిన ప్రాంతాల్లో 13 లేదా 15వతేదీ నుంచి అందుబాటులోకి రానుంది. అందరికీ అర్థమయ్యే రీతిలో ఈపంచాంగం ముద్రించడం జరిగిందన్నారు.

## జాతి నిర్మాణంలో మహిళామణులదే కీలక భూమిక

### గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అహ్మద్



**విజయవాడ.మార్చి7,ప్రభాతవార్తప్రతినిధి:** జాతినిర్మాణంలో మహిళలదే కీలక భూమికని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అహ్మద్‌వ్యాఖ్యానించారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆయన మంగళవారం రాష్ట్రంలో మహిళలందరికి శుభాకాంక్షలు తెలిపారు.ఆ మేరకు రాజభవన్ నుంచి ఆయన ఒక ప్రకటనను విడుదల చేసారు. మహిళలు దేశ నిర్మాణం, జాతీయ సమగ్రత,శాంతి సామరస్యాలను పెంపొందించడంలో ఎల్లప్పుడు కీలక భూమికను పోషిస్తూ వస్తున్నారని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అహ్మద్ ప్రశంసించారు. ఎప్పుడు సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. కరోనాపై పోరులోసైతం ముందువరుసలో ఉన్నారని ప్రస్తుతించారు.భారత సామాజిక స్థితిగతులు మేరకు సంప్రదాయాలను కాపాడుకుంటూ వస్తున్న వారు ఎంతో సహనంతో తమ కుటుంబాల బాధ్యతలను నిర్వహిస్తున్నారన్నారు.

## రాష్ట్ర నిర్ణయాత్మక శక్తిగా మహిళ

### మంత్రి విడదల రజనీ

### విజయవాడలో 'మహిళా సాధికారత, సమానత్వం' అంశంపై సదస్సు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి విడదల రజనీ, వాసిరెడ్డి పద్మ,రెహానా తదితరులు

**విజయవాడ,మార్చి 7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మహిళా సాధికారత, సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చారని వైద్యఆరోగ్యశాఖా మంత్రి విడదల రజనీ అన్నారు.మంగళవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 'మహిళా సాధికారత, సమానత్వం' అంశంపై సదస్సు జరిగింది. జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన విడదల రజని మహిళలకు సమాన అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వం తమదేనన్నారు.ప్రతి అడుగులోను సిఎం జగన్ మహిళలకు అండగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రతి ఇంటిలో మహిళకు ప్రాధాన్యత పెరగడానికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఒక కారణమన్నారు. నవరత్నాలు ద్వారా అమలు చేస్తున్న ప్రతి పథకం మహిళల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిందే అన్నారు. మహిళలక అన్ని స్థాయిల్లో మేలుచేస్తున్నాం కాబటేక్ట తమ రాష్ట్రంలో మహిళలు సంతోషంగా ఉన్నారన్నారు.ఏపీ మహిళా కమీషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని మహిళాంధ్రప్రదేశ్‌గా మార్చారన్నారు.మహిళల కోసం సమస్త యంత్రాంగం, వ్యవస్థ పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో మహిళను నిర్ణయాత్మక శక్తిగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌దన్నారు. నాగార్జున విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కాలజీ ప్రిన్సిపల్, బహుజన కవయిత్రి చల్లపల్లి స్వరూపరాణి మాట్లాడుతూ మహిళా సాధికారత సాధనకు సీఎం జగన్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ప్రభుత్వ చర్యల కారణగా ఆంధ్రప్రదేశ్‌లో హింసా ప్రవృత్తి తగ్గుముఖం పట్టందన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ
నెం.945/జీపి ఫండ్స్/టిఒ/2022-23 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు తేది: 06.03.2023
ఏలూరు పరిధిలో (GP Funds=1) నిధుల నుండి మంజూరు కాబడిన 1 పనికి అంచనా విలువ: రూ.9.00 లక్షలతో ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ల స్వీకరణ తేదీ: 10.03.2023 నుండి 17.03.2023 మ.3 గం.వరకు. వివరాలను www.tender.apeprocurement. gov.in లో పొందవచ్చును. ఫోన్:9100121211.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీర్, గ్రా.నీ.స మరియు పారిశుద్ధ్య శాఖ, ఏలూరు.
DIPR.No.8027/CL/Advt/1/1/2022-23 తేదీ: 07.03.2023

## పట్టభద్రుల ఎమ్మెల్సీఎన్నికల్లో దొంగ ఓటర్ల భరతం పడతాం

### ఓట్లు కొనేందుకు వైఎస్సార్సీ కుట్ర

**తిరుపతి,మార్చి 7ప్రభాతవార్తప్రతినిధి:** అధికార వైసిపి నేతలు ఎన్ని అక్రమాలకు పాల్పడినా, మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల్లో ఓటర్లు టిడిపి అభ్యర్థులకే పట్టంకట్టడం ఖాయమని టిడిపి రాష్ట్ర అధికారప్రతినిధి డాక్టర్ ఎన్‌బి సుధాకర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 13న రాష్ట్రంలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు దొంగ ఓట్లు వేయడానికి వస్తే భరతం పడతామని, ఆధారాలతో అడ్డుకుంటామన్నారు. వైఎస్సార్సీ నేతలు ఎన్ని కుట్రలు పన్నినా పట్టభద్రులు టిడిపికి అండగా నిలుస్తారని అన్నారు. నాలుగేళ్ళ జగన్ పాలనవల్ల నష్టపోయిన ఉద్యోగులు,టీచర్లు ,నిరుద్యోగులు టిడిపికి అండగా ఉన్నారన్నారు. ఎర్రచందనం స్మగ్లర్లు, ఇసుకమాఫియా రంగంలోకి దిగి ఓట్లను కొనడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

## టిడిపికి మైనారిటీలే పట్టుకొమ్మలు



మైనారిటీ సోదరులతో సమావేశమైన నారాలోకేష్

### ఎస్సీ,ఎస్టీ, బీసీలు పార్టీకి నాలుగు స్తంభాలు

### పీలేరు మైనారిటీ సోదరుల సమావేశంలో నారాలోకేష్

యువగళం పాదయాత్రలో భాగంగా 37వ రోజు పీలేరు నియోజకవర్గంలోని కలికిరి మండలం ఇందిరమ్మ కాలనీ సమీపంలో ఉన్న విడిది కేంద్రంలో ఆయన మైనారిటీలతో సమావేశమై తెదేపా ఆవిర్భావం నుంచి పార్టీకి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు చేదోడు అందించడంతోనే పార్టీ ముందుకు వెళుతుందని ఆయన గుర్తు చేశారు. వారి సేవలను గుర్తించి టిడిపి ప్రభుత్వ పరిపాలనలో సిఎంగా పనిచేసిన నందమూరి తారకరామారావు, నారా చంద్రబాబునాయడులు సైతం ఎస్సీల కోసం ఎస్సీ కార్పోరేషన్ల ద్వారా వివిధ రకాల రుణాలు మంజూరు చేసి భూమి లేని నిరుపేదలకు భూములు కూడా పంపినీ చేయడం జరిగిందని అలాగే బిసిల కోసం కార్పోరేషన్ ద్వారా రైతులకు పనిముట్లు బిసి సోదరులకు అనేక రకాల సబ్సిడీలతో పాటు సబ్సిడీ రుణాలను పంపినీ చేశామని ఆయన గుర్తుచేశారు. అదేవిధంగా ఎస్టీ సోదరులకు సైతం గూడు లేని నిరుపేదలను గుర్తించి గూడు కల్పించడమే కాకుండా వారికి పార్టీలో సముచిత స్థానం కల్పించి కార్పోరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేశామని ఆయన గుర్తుచేశారు. మైనారిటీ సోదరులకు అనేక పథకాలులో భాగంగా షాదీఖానాలకు డబ్బులు ఇవ్వడమే కాకుండా మౌలాలకు జీతాలు, కరబసానుల అభివద్ధిలతో పాటు మైనారిటీ కార్పోరేషన్‌లద్వారా ఎంతోమందికి ఉపాధి కల్పించామని ఆయన తెలిపారు. ముస్లీం మైనారిటీలకు అభివద్ధికి పెద్ద పీఠ వేసే బాధ్యత నాదే- రాబోయే కాలంలో పార్టీ అధికారంలోకి రాగానే ముస్లీం మైనారిటీల మిలాఖత్ తో పాటు వారికి కావలసిన సౌకర్యాలను కల్పిస్తానని అందుకు నేనే బాద్యత తీసుకుంటానని లోకేష్ అన్నారు. ఈసమావేశంలో ముస్లీం మతపెద్దలు మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి వస్తే ముస్లీం మైనారిటీలకు వారి సంక్షేమానికి ఎలాంటి సహాయ సహకారాలు అందించబోతున్నారని ప్రశ్నించగా దానికి లోకేష్ జవాబిస్తూ గతంలో మౌజాన్, ఇమామ్‌లకు వేతనాలు ఇచ్చామని, హజ్ యాత్రీకులకు సబ్సిడీ కల్పించి సహాయ సహకారాలు అందించామని కొత్తగా అధికారంలోకి వచ్చిన వైఎస్సార్సీలు మైనారిటీలకు ఏం చేశారో వారు సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు.

టిడిపి పాలిచ్చే ఆవుతో పోలుస్తూ వైఎస్సార్సీని దున్నపోతుతో పోల్చినట్లు పలువురు తెలుపుతున్నారన్నారు. పార్టీ అధికారంలోకి వస్తే ప్రత్యేక కార్పోరేషన్ల ద్వారా ఇస్లామిక్ బ్యాంకు ద్వారా రుణ సదుపాయం, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి మైనారిటీల అభివద్ధికి అండగా ఉంటామని ఆయన హామీఇచ్చారు. అదేవిధంగా రాష్ట్రంలో మారుతున్న రాజ కీయ సమీకరణాలలో భాగంగా నారాలోకేష్ పాదయాత్రలో విజయవాడ టిడిపి నేత వంగవీటి రాధ పాల్గొనడంతో పలువురు చర్చించుకోవడం హర్షించదగ్గ విషయమని ఆయన పాదయాత్రలో పాల్గొనడంతో పార్టీలో మరింత ఉత్సాహంగా పలువురు నేతలు పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నట్లు ఆయన తెలిపారు. పీలేరు నియోజకవర్గంలో పీలేరు మండలంలో బీసీలతో సమావేశం, కలికిరిలో మైనారిటీలతో సమావేశం, వాల్మీకిపురంలో ఎస్టీలు,రైతుతలో సమావేశం కావడం పార్టీకి శుభసూచకం అని ఆయన తెలిపారు. ఈకార్యక్రమా లలో పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, పార్టీ నాయకులు వంగవీటి రాధ, పుంగనూరు పార్టీ అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి తో పాటు నియోజకవర్గంలోని పలువురు రైతులు మైనారిటీ సోదరులతో పాటు జిల్లా యువనేత హనీఫ్, నిజాముద్దీన్‌లతో పాటు పలువురు మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

వార్త

మనిషికి, మనిషికి మధ్య ఉన్న అసమానత్వమే బాధలన్నింటికి కారణం.

-అంబేద్కర్

# మాటల్లోనే మహిళా సంక్షేమం!


భారతదేశం సంస్కృతీసంప్రదాయాలకు పుట్టినిల్లుగా పదేపదే గొప్పగా చెప్పుకుంటాం. సమాజంలో పూజ్యనీయులైన మహిళా రక్షణవిషయంలో చెప్తున్న మాటలకు ఇస్తున్న హామీలకు ఆచరణలో పొంతన లేకుండాపోతున్నది. రానురాను మహిళల భద్రత విషయంలో విఫలమవుతున్నారేమోననిపిస్తున్నది. జరిగిన, జరుగుతున్న సంఘటనలు దీనికి బలం చేకూరుస్తున్నాయి. చట్టం తన పని తాను చేసుకుపోతుందని పాలకులు ఎంతగా చెప్తున్నారో అలాంటి చట్టం తమను ఏమీచేయలేదనే ధీమాతో మహిళలపై నేరాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. వాస్తవంగా చదువు సంధ్యలు పెరిగే కొద్దీ విజ్ఞానం ఆర్జించేకొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పులు రావాలి. సభ్యతాసంస్కారం మరింత పెరగాలి. మంచి ఏదో చెడు ఏదో తెలుసుకునే విచక్షణాజ్ఞానం పెంపొందాలి. దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామేమోననిపిస్తున్నది. చట్టసభల్లో మహిళాబిల్లును ఏనాడో అటకెక్కించారు. ఒకపక్క దేశవ్యాప్తంగా మహిళా ఓటర్ల సంఖ్య పెరుగుతుంటే మరొకపక్క రానురాను చట్టసభల్లో వారి ప్రాతినిధ్యం తగ్గిపోతున్నది. లోక్‌సభ, శాసనసభల్లో ముప్పైమూడు శాతం సీట్లను మహిళలకు కేటాయించడానికి ఉద్దేశించిన బిల్లును హెచ్.డి దేవగౌడ సారధ్యంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం 1996లో లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఆ తర్వాత వాజ్‌పేయి, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల కాలంలో కూడా ఈబిల్లు ఆమోదానికి నోచుకోలేదు. చివరకు అనేక ఒత్తిళ్ల మేరకు 2010లో రాజ్యసభలో ఆమోదం పొందినా లోక్‌సభలో మాత్రం పెండింగ్‌లో ఉండిపోయింది. 2014లో లోక్‌సభ రద్దు కావడంతో ఇక ఆబిల్లు ఎప్పటికి చట్టరూపం దాలుస్తుందో చెప్పలేని పరిస్థితి నెలకొన్నది. ప్రస్తుత లోక్‌సభలో మహిళా సభ్యుల వాటా కేవలం 14.94శాతం మాత్రమే. ఇక రాజ్యసభలో 14.05 శాతానికే పరిమితమయింది. మొన్న జరిగిన గుజరాత్ ఎన్నికల్లో గెలుపొందిన ప్రజాప్రతినిధుల్లో మహిళల వాటా 8.2 శాతం, హిమాచల్ ప్రదేశ్‌లో ఒకే ఒక మహిలా ఎమ్మెల్యే ఎన్నికయ్యారు. తెలుగు రాష్ట్రాలతోసహా పంతొమ్మిది రాష్ట్రాల శాసనసభల్లో మహిళా ప్రతినిధుల వాటాశాతం పదిశాతంలోపే. కానీ దేశంలో అనేక రాష్ట్రాల్లో ఓటువేసే మహిళల సంఖ్య నానాటికీ పెరిగిపోతున్నది. అందుకు అనుగుణంగా చట్టసభల్లో వారి వాటా పెరగకపోవడం దురదృష్టకరం. 1962లో లోక్‌సభ ఎన్నికల్లో ఓటువేసిన మహిళలు 46.7శాతంకాగా, 2019 ఎన్నికల నాటికి 67.18 శాతానికి పెరిగారు. అదే సమయంలో పురుషుల ఓటర్ల సంఖ్య కేవలం ఐదు శాతం మాత్రమే పెరిగింది. మహిళలు అభ్యున్నతే తమ ధ్యేయమని, సంక్షేమమే తమ లక్ష్యమని చెప్పుకునే పాలకులు ఈ బిల్లు విషయానికి వచ్చేసరికి ఏదో ఒక కారణంతో వెనుకంజ వేస్తున్నారు. రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే ఈ బిల్లు ఆమోదింప చేయడం పెద్ద సమస్యకాకపోవచ్చు. ఇక మహిళలపై జరుగుతున్న వేధింపులు, అత్యాచారాలు తదితర నేరాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. ఆత్మహత్యలు కూడా తక్కువేమీ జరగడం లేదు. కొవిడ్ తర్వాత సమస్యలు మరింత పెరిగినట్లు అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. అనేక ఆత్మహత్యలు రికార్డుల్లోకి ఎక్కడం లేదు. గృహహింసకు సంబంధించి సమస్యలపై మహిళలు స్వయంగా పోలీసుస్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసే పరిస్థితులు నేటికీ ఏర్పడలేదనే చెప్పొచ్చు. ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా సగానికి పైగా దేశాల్లో మహిళల ఆత్మహత్యలకు సంబంధించిన సమాచారనిర్వహణ సమగ్రంగా లేదని ప్రపంచ ఆరోగ్యసంస్థ ఇటీవలే వెల్లడించింది. ఇక కుల, మత, వర్గాలకు అతీతంగా సమాజాన్ని తీర్చిదిద్దే ప్రయత్నం ఒకపక్క జరుగుతుంటే మరొకపక్క మూర్తీభవించిన మూఢనమ్మకాలు,కులవ్యవస్థపై ఉన్న భ్రమలతో నేటికీ మహిళా హత్యలు జరుగుతున్నాయి. కన్నతల్లిదండ్రులే ఈ హత్యలకు పాల్పడుతున్నారు. తమ అభీష్టానికి వ్యతిరేకంగా ప్రేమించి పెళ్లిచేసుకోవడం నచ్చక కన్నకూతుళ్లనే తల్లిదండ్రులే చంపుతున్న సంఘటనలు తరుచుగా జరుగుతున్నాయి. ఇక తమ ప్రేమవివాహానికి పెద్దలు అంగీకరించకపోవడంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్న యువతులు ఎందరో ఉన్నారు. మరొకపక్క ప్రేమ వివాహం పేరుతో జరుగుతున్న మోసాలు అన్నీఇన్నీకావు. ఇక వేధింపుల గూర్చి చెప్పక్కర్లేదు. ఈ విషసంస్కృతి పెరిగిపోతుందనేందుకు పోలీసు రికార్డులే అద్దంపడుతున్నాయి.చాలావరకు ఇవి పోలీసురికార్డులకు ఎక్కే అవకాశంలేదు. ఏయువతీ తాను వేధింపులకు గురవుతున్నానని పోలీసు స్టేషన్ మెట్లెక్కి ఫిర్యాదు చేయడానికి సాహసం చేయడం లేదు. పోలీసు వేసే సవాలక్ష ప్రశ్నలకు జవాబు చెప్పడం సాక్ష్యాలతో రుజువుచేయడం సాధ్యమయ్యేపని కాదు. ఒకవేళ అన్ని సమకూర్చినా వారు తీసుకునే చర్యలతో ఈ వేధింపులు తగ్గిపోతాయని ఏ ఆడపిల్ల నమ్మే పరిస్థితిలో లేదు. గత్యంతరం లేని పరిస్థితుల్లో పోలీసులను ఆశ్రయిస్తున్నారు. అందుకే అవి చాలావరకు వెలుగుచూడడం లేదు. అత్యాచారాలు, బలత్కారాలు, వెంటపడివేధించే కీచకులు పెచ్చరిల్లిపోతున్నారు. అలాని పాలకులు ఏం చేయడం లేదని చెప్పడం లేదు. నిర్భయ చట్టంతో వీటిని కొంతవరకు నియంత్రించవచ్చునని ఆశించారు. కానీ నిరాశే మిగిలింది. ఆ తర్వాత కూడా ఈ నేరాలు గణనీయంగా పెరుగుతున్నాయి. చట్టాలు చేసి చేతులు దులుపుకోకుండా ఆచరణకు త్రికరణశుద్ధిగా ప్రయత్నించాలి. బాధ్యులైన వారికి కఠిన శిక్షలు పడేలా చేయాలి. అప్పుడే పాలకులు మహిళారక్షణ విషయంలో చెప్తున్న మాటలకు, హామీలకు ఒక అర్థం ఉంటుంది.

బలహీనతను ఎదుర్కొనడానికి మార్గం దానిని గురించి విచారించడంకాక, బలాన్ని గురించి ఆలోచించడమే.



స్వామి వివేకానంద

బాధ్యతలను గుర్తించి వాటిని సంపూర్ణంగా నిర్వర్తించిన వారికే హక్కుల గురించి పోరాడే అధికారం ఉంటుంది.



మహాత్మాగాంధీ

## ప్రజావాక్కు



### ఎందుకీ ఉత్తరకుమార ప్రగల్భాలు?

రాష్ట్రంలో రోజురోజుకీ మహిళలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు ఎక్కువ అవుతున్నాయి.అయినా నేరస్తులకు శిక్షలు పడిన దాఖలాలు మృగ్యం.అయినా ముఖ్యమంత్రిగారు అసలు చట్టమే కాని దిశ పకడ్బందీగా అమలు చేస్తామని మూడు సంవత్సరాల ఉంచి ఊదరగొడుతున్నారు. హడావిడిగా 2019 వ సంవత్సరంలో ప్రచారం కోసం తీసుకువచ్చిన బిల్లులో అనేక లోపాలు ఉండడంతో కేంద్రం ఆమోదించలేదు. ఆ తర్వాత ఆ బిల్లుని పట్టించుకోకుండా వదిలేసి, లేని చట్టాన్ని అమలు చేస్తామని చెప్పడం హాస్యాస్పదం. బాధ్యతారాహిత్యం కూడా. ఎంతో మంది సలహాదారులు ఉన్నారు. ఇలాంటి ప్రకటనలతో విశ్వసనీయత పోతుందని చెప్పలేరా? లేక వారికి కూడా బుద్ధి మాంద్యమా?

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### మరమ్మతులు చేపట్టాలి

శ్రీకాకుళంజిల్లా మత్స్యలేశంలో బ్రిటిష్ హయాంలో నిర్మించిన ఆర్అండ్‌బి బంగ్లా శిథిలావస్థకు చేరింది. గతంలో ఇక్కడ బీచ్‌ను సందర్శించేందుకు వచ్చే పర్యాటకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఈబంగ్లాలో కొద్దిసేపు విశ్రాంతి తీసుకొనేవారు. తర్వాతకాలంలో పర్యాటకాభివృద్ధిలో భాగంగా బీచ్‌లో ప్రభుత్వం గెస్ట్‌హౌస్ నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో ఈరహదారి బంగ్లాను వదిలేయడంతో శిథిలావస్థకు చేరుకుంది.సముద్రతీరంలో ఉన్న ఈపంచాయతీ పరిధిలో గ్రామాలకు వంశధార నది ఉంచి వరద ముప్పుతోపాటు సముద్రంలో తుఫాన్లు ఏర్పడినప్పుడు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మూడేళ్ల కిందట వరదలకు ఈ బీచ్ చాలా వరకు కోతకు గురైన విషయం విదితమే. అధికారులు స్పందించి ఈ భవనాన్ని తుఫాన్ షెల్టర్‌గా నిర్మించి వినియోగంలోకి తీసుకువస్తే ప్రయోజనంగా ఉంటుంది.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### తనిఖీలు చేయాలి

పాలను ఎక్కువ కాలం నిలువ ఉంచేందుకు శవాలకు ఉపయోగించే ఫార్మాల్డిహైడ్‌ను అందులో వాడుతున్నట్టు ఇటీవలే ఆహార భద్రతఅధికారులు గుర్తించడం యధేచ్ఛగా జరుగుతున్న పాల దందాకు నిదర్శనం. ఇలా జరగడం ప్రజల ఆరోగ్యం, ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తుంది. రాష్ట్రంలోని ప్రతిపాల సేకరణ, శుద్ధి కేంద్రాల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలి. వాటి అనుమతులు రద్దు చేసి భారీగా జరిమానా విధించాలి.

-టి. గణేష్, యాదాద్రిజిల్లా

### కొడిగట్టిన దీపంలా ప్రభుత్వ విద్య

ప్రాథమిక విద్యారంగాన్ని సముద్ధరించాలన్న సంకల్పం రెండు తెలుగు రాష్ట్రప్రభుత్వాల నుంచి గట్టిగా వినవస్తున్నా, ప్రభుత్వ పాఠశాలలో దశాబ్దాలతరబడి తిష్ట వేసిన మౌలిక సమస్యలు ఈ యేడాది వెంటాడుతున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా 28 లక్షలమంది, ఆంధ్రప్రదేశ్‌లో 37లక్షల మంది విద్యనభ్యసిస్తున్నారు. ఎప్పటిలాగే ఈ చదువులు వానాకాలం చదువులుగా సాగుతున్నాయనడంలో సందేహంలేదు. రాశిలో తప్ప వాసిలో ఎంతో వెనుకబడిన దృశ్యమే మన విద్యావ్యవస్థ దుస్థితికి అద్దం పడుతున్నది. ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయ శిక్షణను మెరుగుపర్చడం, పిల్లల్ని కేంద్రీకృత బోధనవైపు మళ్లించడంలో సంస్థాగత లోపాలు అనేకం. ప్రైవేట్ పాఠశాలల్లో నాల్గవ వంతు సీట్లను పేద పిల్లల కోసం కేటాయించాలనే నిబంధన అమలు కావడంలేదు. ప్రైవేట్‌స్కూళ్లలో చదివే పేద పిల్లలకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌తోపాటు మధ్యాహ్న భోజన పథకం కూడా లోపభూయిష్టంగా అమలవుతోంది.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### సందర్శకులకు కనువిందు

దేశవ్యాప్తంగా గల మూడురాష్ట్రపతి నిలయాలలో సికింద్రాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం ఒకటి. ఘనమైన చరిత్ర కలిగిన ఈ చారిత్రక కట్టడం ఇక నుంచి సందర్శకులకు కనువిందు చేయనుంది.సాధారణంగా ఈనిలయాన్ని సందర్శించడానికి 15 రోజులు మాత్రమే అవుతుంది. ఈ నియమాన్ని మారుస్తూ ప్రభుత్వసెలవు దినాలు,సోమవారం రోజు మినహా అన్ని రోజులలో ఏడాదంతా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సందర్శకులు చూసే విధంగా రాష్ట్రపతి భవన్ అనుమతించింది. ఇక్కడి విశాలమైన పచ్చిక బయళ్లు, ఉద్యానవనాలు,పండ్లతోటలు సందర్శకులకు ఆహ్లాదాన్ని కలిగించనున్నాయి. మార్చి 14 నుంచి ఆన్‌లైన్ ద్వారా రూ.50 చెల్లించి టికెట్లు బుక్ చేసుకోవచ్చు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### న్యాయం జరిగేనా?

దేశంలో హింసావాదం పెచ్చుమీరిపోతోంది. దానితో సమాజంలో భయం, వణుకు పుట్టుకొస్తున్నాయి. బతుకులకు భద్రత కరవైపోయింది.ఎప్పుడు ఎటువంటి పరిస్థితులు ఎదుర్కోవలసి వస్తుందో తెలియకుండాపోతోంది.కొందరు పైశాచికంగా వ్యవహరిస్తుండడం, నేరం చేయడానికి కాని, శిక్షలు అనుభవించడానికి నెరవకపోవడం ఆందోళన కలిగిస్తుంది. క్రూరమైన నేరాలు చేసే నేరగాళ్లకు నిజంగా శిక్షలు పడతాయా?

-బి.సత్యనారాయణ, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మహిళా సాధికారత కాగితాల్లోనేనా?

స్త్రీ పురుష అసమానతలు గతంతో పోలిస్తే పెరుగుతున్నాయని కూడా డబ్ల్యూఈఎఫ్ ఆందోళన వ్యక్తంచేసింది. దీనికి పరిష్కారం మహిళా సాధికారత ఒక్కటే. ఆకాశంలో సగం, నేల నీదే నింగి నీదే అని నినాదాలు ఇస్తే సరిపోదు. సామాజిక చైతన్యంలో మహిళ సేవను గుర్తు చేసుకుంటూ సమకాలీన సమాజ నిర్మాణంలో మహిళ పాత్రను గుర్తెరిగి, మహిళ మేధను, నిష్ణాతను, నైపుణ్యాన్ని భవిష్యత్తు తరాలకు తెలియచేసిన నాడు మహిళాభ్యుదయం సాధ్యం అవుతుంది. స్త్రీ తనను ప్రత్యేకంగా గుర్తించాలని కోరుకోవడం లేదు. తనకు కావలసింది ప్రత్యేక రిజర్వేషన్ కూడా కాదు. తనకు అందే సమానావకాశాలు తనకు దక్కే విధంగా చూడమంటుంది. అదే నిజమైన మహిళా సాధికారత అవుతుంది.



రుద్రరాజు

అవనిలోసగం, ఆకాశంలో సగం నువ్వూ నేను చెరి సగం.ఇలా ఎన్నో తాయిలాల మాటలతో అనాదిగా స్త్రీలనుకొలుస్తున్నాం. అన్నింటిలో సగం మాట పక్కన పెడితే స్త్రీల అస్తిత్వానికే సవాలుగా మారిన పరిస్థితులు ఎన్నో కళ్ల ముందు కనిపిస్తున్నాయి. ఆది నుంచి స్త్రీ అంటే గౌరవంగా చెప్పడంలో మనం ఏమాత్రం తక్కువ కాదు.'యత్రనార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా:' అని మనుస్మృతిలో చెప్పుకున్నాం. ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు సంతోషిస్తారని, స్త్రీ లేని పురుషుడు అసంపూర్ణుడు' అని మరోచోట స్త్రీని గురించి ఎన్నో గౌరవ ప్రస్తావనలు చేశాం. స్వతంత్ర భారతదేశాన్ని కూడా 'భారత మాత'గా కొనియాడుతూ, గౌరవిస్తూ, పూజిస్తూ ఉన్నాం.అయితే అతివలు అన్నిరంగాల్లో రాణించాలనే మాటలు కేవలం ఉపన్యాసాలకే పరిమితమవుతున్నాయి. వాస్తవంగా అతివలకు అవమానాల్లో నిరంతరం అత్యాచారాల్లో భయం అనేది నేటి పరిస్థితి.మహిళలపై యేటేటా వేధింపులు పెరుగుతూనే ఉన్నాయి. అమ్మగా, చెల్లిగా, భార్యగా, వదినగా నిత్యం ఇంట్లో స్త్రీలను కొలుస్తూనే బయట మాత్రం చులకనగా చూస్తున్న దృశ్యాలు నిత్యకృత్యం అయిపోయాయి.నిత్యం బలవన్మరణాలు, ప్రేమపేరుతో మోసాలు, వరకట్న వేధింపులు, రెండో పెళ్లిళ్ల, హత్యలు, అత్యాచారాలు, అపహరణలు యాసిడ్‌దాడులు తదితరాలు రోజూ ఏదొక మూల జరుగుతూనే ఉన్నాయి. అటు ఆకతాయిలు, ఇటు ఇంట్లో భర్తలు, పనిచేసే చోట సాటిమగ ఉద్యోగులు ఇలా అంతటా స్త్రీకి అభద్రత భావమే. సృష్టికి మూలం ఆమె అని చెప్పుకుంటూనే ఆమెను తల్లి గర్భం నుంచి బయటకు రాకుండానే చిదిమేస్తున్నాం. నవ నాగరికులం అని చెప్పుకుంటూ శాస్త్రీయ పరిజ్ఞానాన్ని భ్రూణహత్యలు చేయడానికి ఉపయోగిస్తున్నాం. కూతురిగా, సోదరిగా, భార్యగా, తల్లిగా, ఇలా తమ జీవితంలో ఎన్నో పాత్రలను పోషిస్తున్నారు మహిళలు. వృత్తిపరంగానూ రాణిస్తూ అన్ని అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారు. అయితే ఆర్థిక విషయాల్లో మాత్రం వారికి అవకాశం లేకుండా సాధికారత అనేది అందని ద్రాక్షలా చేస్తున్నాం. అయితే మన రాజ్యాంగం స్త్రీ పురుషులను సమానంగా గుర్తించింది. ఆర్టికల్ 15(3) ప్రకారం మహిళల అభివృద్ధి, ఉన్నతికి రాజ్యం ప్రత్యేక చట్టాలు చేయవచ్చు.ఆర్టికల్ 39(బి) ప్రకారం పురుషులతో సమానంగా మహిళలకూ వేతనం చెల్లించాలి. ఆర్టికల్ 39(ఎ) ప్రకారం స్త్రీ, పురుషులకు సమాన జీవనఉపాధి కల్పించాలి. 15ఏ (ఈ) ప్రకారం స్త్రీ గౌరవ పరిరక్షణకు ప్రతిపౌరుడు కృషి చేయాలి. కానీ ఎవరు పాటిస్తున్నారు. చివరికి చట్టసభల్లోనూ వారి సంఖ్య తక్కువే. స్త్రీ పురుషుల మధ్య అసమానతల విషయంలో భారత్ పరిస్థితి మరీ దారుణం. భారత్ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామిక దేశం అని గర్వంగా చెప్పుకుంటాం. కానీ లోక్‌సభలో 11 శాతం,రాజ్యసభలో 10.8 శాతం మాత్రమే మహిళలున్నారు. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లకు ఉద్దేశించిన బిల్లు ఆమోదానికి నోచుకోలేక మూలన పడేశాం. భారతదేశ చట్టాల్లో మహిళల రక్షణ కోసం, సంక్షేమం కోసం చేసినవిఎన్నో ఉన్నాయి. ఇన్ని పకడ్బందీ చట్టాలు చేసినట్లు పైకి కనిపిస్తున్నా వీటి ద్వారా శిక్షకు గురైనవారి సంఖ్య ఇలాంటి నేరాలకుపాల్పడే వారి సంఖ్యతో పోలిస్తే చాలా తక్కువనే చెప్పాలి. దానికి కారణం ఆయా చట్టాల్లోనే లొసుగులు అనే చెప్పవచ్చు. దీనికి కారణం చట్టసభల్లో మహిళలకు సరైన ప్రాతినిధ్యం లేకపోతే వారి రక్షణ కోసం రూపొందించే చట్టాల్లో లోపాలు అలాగే ఉంటాయన్నది వారి అభిప్రాయం. అయితే చట్టాలే అన్నింటికీ పరిష్కారం కాదన్నది సత్యం. ఆలోచనల్లోనే మార్పురావాలి. అమ్మాయిలు అన్ని రంగాల్లో రాణిస్తున్నా వారి పురోగతిని అణచివేసే పరిస్థితులు ప్రతీచోట కనిపిస్తున్నాయి. ప్రతీ ఇంట కనిపిస్తున్నాయి. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల విషయంలో స్త్రీ పురుష సంతానంలో వివక్షత చూపే వాళ్ల అనేకులు.




తమ ఇద్దరి పిల్లల్లో మంచి విద్య అందించాలంటే మగ సంతానానికే ప్రథమ ప్రాధాన్యత ఇచ్చేవాళ్లు లేకపోలేదు. ఆహారం అందించే విషయంలో కూడా స్పష్టమైన వివక్షతచూపే వాళ్లున్నారు. వివాహ ఎంపిక విషయంలో కూడా ఆడ పిల్లలకు స్వేచ్ఛ లేదు. 18 సంవత్సరాల నిండకుండానే నేటికీ వివాహాలు చేసేస్తున్నారు. వారి భవిష్యత్ వ్యూహాన్ని వాళ్ల నిర్ణయించుకునే స్వేచ్ఛలేని వాళ్ల ఎందరో. ఫలితంగా ప్రతిభ ఉండి కూడా ఎన్నో ఉన్నత అవకాశాలను వదులుకున్న మహిళలు ఎందరోఉన్నారు. ఎందుకంటే స్త్రీలు బాల్యంలో తండ్రిపై, యవ్వనంలో భర్తపై వృద్ధాప్యంలో కుమారులపై ఆధారపడి జీవిస్తున్నారు. దీని నుండి స్త్రీలు బయటపడిన రోజే స్త్రీజాతి విముక్తిని సాధిస్తుంది. స్త్రీలు అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించిన నాడే దేశం అభివృద్ధిని సాధిస్తుంది. లేనియెడల ఆ దేశం వెనుకబడిపోతుంది. ఎందుకంటే ఇంటికి దీపం ఇల్లాలు. ఎలాగో దేశానికి వెలుగు స్త్రీజాతి అన్ని గ్రహించవలసిన అవసరం ఎంతో ఉంది.అవకాశాలు కల్పించడంలో ఎన్నో వివక్షతలు చూపుతున్నా కూడా మహిళలు చాలా రంగాల్లో దూసుకెళ్తున్నారు. పురుషులు తప్ప మహిళలు నిర్వహించలేరు అనే వృత్తులను కూడా సవాలుగా స్వీకరించి అద్భుతంగా నిర్వహిస్తున్నారు. ఓవైపు గృహిణిగా, మరోవైపు ఉద్యోగినిగా కుటుంబ, కెరీర్‌కు సంబంధించిన అన్ని రకాల బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తున్నారు.ఇన్ని చేసినా ఆర్థిక వ్యవహారాల్లో మాత్రం పురుషులతో సమానంగా మహిళలు పోటీపడే అవకాశాలు కలిగించడం లేదు.ఆకాశంలో సగం అంటూనే అవకాశాలలో సగం అవకాశాలు అందించడం లేదు.అవకాశాలు కల్పిస్తే వారిసామర్థ్యం తప్పక నిరూపించుకుంటారు. ఈ అవకాశాల కోసంచట్టసభల్లో మహిళలకు సరైన ప్రాతినిధ్యం కల్పించాలి. అప్పుడే పకడ్బందీ చట్టాలు ఏర్పాటుకు అవకాశం కలుగుతుంది. మనదేశంలోనే కాదు.చాలా దేశాల్లోను అదేపరిస్థితి. మహిళలకు రాజకీయ పార్టీలు టికెట్లు ఇచ్చిగెలిపిస్తున్నా,వాళ్ల గెలిచాక, పదవులు చేపట్టాక పెత్తనం భర్తదో, కుమారుడిదో, మరిదిదో కావటం విచారకరం.దీనికి మహిళల ఆత్మన్యూనత, పురుషులపై ఆధారపడటం కూడా కొంతకారణంగా చెప్పవచ్చు. స్త్రీలుబాగా చదువుకున్నా,తమ పేరిట ఆస్తిపాస్తులున్నా, పురుషుల ఆధీనంలో పనిచేయడం, సొంత వ్యక్తిత్వాన్ని అణచివేసుకోవడం అనేక రంగాల్లో చూస్తున్నాం. ఉద్యోగినులుగా ఆర్థిక స్వాతంత్ర్యం గల స్త్రీలు తమ ఉద్యోగ విధులలో భర్తప్రమేయాన్ని నిరోధించలేక పోవడం గమనార్హం. అంతర్జాతీయంగా వివిధదేశాలలో చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం సగటు 22 శాతం. మనదేశంలో సగటు ప్రాతినిధ్యం కేవలం 12 శాతంమాత్రమే. రువాండా లాంటి చిన్నదేశంలో చట్టసభల్లో63.8శాతం సీట్లను మహిళలకు రిజర్వుచేశారు. ఈ కోణంలో ఈ చిన్నదేశం రువాండా ప్రపంచంలో అనేక పెద్దదేశాల కంటే ఎంతో బెటర్‌గా కనిపిస్తోంది.అదే సమయంలో చట్టసభల్లో మహిళల సగటు ప్రాతినిధ్యంలో భారతదేశం 103వస్థానంలో ఉండడం ఒకింత విచారించాల్సిన విషయం. ఈవిషయంలో ఆసియాఖండంలో మనస్థానం 13.సార్క్ దేశాల్లో 5వస్థానం కాగా బ్రిక్స్ దేశాల్లో 4వస్థానంలో హిందుస్తాన్ ఉంది.అల్జీరియా,దక్షిణ సుడాన్,లిబియా వంటి దేశాల్లో భారత్‌కంటే మెరుగ్గా మహిళలకు స్థానం కల్పిస్తున్నారు. సౌదీ అరేబియా, ఇతర మధ్య-తూర్పు దేశాల్లో కూడా మహిళలకు చట్టసభల్లో గణనీయ మైన ప్రాతినిధ్యం లభిస్తోంది. నేపాల్, అఫ్ఘానిస్థాన్, ఫిలిప్పీన్స్,సింగపూర్, వియత్నాం, చైనా, పాకిస్థాన్, కంబోడియా, బంగ్లాదేశ్ కూడా మహిళా ప్రాతినిధ్యంలో ముందంజలో ఉన్నాయి.ప్రపంచంలో ఏదేశం చూసినారాజ్యాంగం, చట్టాలు అన్ని మహిళలకు సమాన గుర్తింపు ఇస్తూ వారికి హక్కు, రక్షణ కల్పించాలనే నినాదంతో ముందుకు వెళ్తున్నాయి. కానీ ఆచరణ విషయానికి వచ్చేసరికి మాత్రం అంతరం చాలానే ఉంది. నేటికీ వారి పట్ల వివక్ష పోవడంలేదు. ప్రస్తుత పరిస్థితులు ఇలాగే కొనసాగితేసమానత్వం కోసం మహిళలు వందేళ్ల నిరీక్షించాలట. అంతేకాదు స్త్రీ పురుష అసమానతలు గతంతో పోలిస్తే పెరుగుతున్నాయని కూడా డబ్ల్యూ ఈఎఫ్ ఆందోళన వ్యక్తంచేసింది. దీనికి పరిష్కారం మహిళా సాధికారత ఒక్కటే. ఆకాశంలో సగం, నేల నీదేనింగి నీదే అని నినాదాలు ఇస్తేసరిపోదు. సామాజిక చైతన్యంలో మహిళ సేవను గుర్తు చేసుకుంటూ సమకాలీన సమాజ నిర్మాణంలో మహిళ పాత్రను గుర్తెరిగి,మహిళ మేధను, నిష్ణాతను, నైపుణ్యాన్ని భవిష్యత్తు తరాలకు తెలియచేసిన నాడు మహిళాభ్యుదయం సాధ్యం అవుతుంది. స్త్రీ తనను ప్రత్యేకంగా గుర్తించాలని కోరుకోవడం లేదు. తనకు కావలసింది ప్రత్యేక రిజర్వేషన్ కూడా కాదు.తనకు అందే సమానావకాశాలు తనకు దక్కే విధంగా చూడమంటుంది. అదే నిజమైన మహిళా సాధికారత అవుతుంది. ●

# యుద్ధాన్ని ఎగదోస్తున్న అమెరికా!

కనుమ ఎల్లారెడ్డి

రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఇప్పట్లో ఆగేలా లేదు. ఇది దీర్ఘకాలం కొనసాగినా కొనసాగవచ్చు. రెండు దేశాల వైఖరిని చూస్తుంటే ఎవరు తగ్గేటట్లు కనిపించడం లేదు. పైగా ఉక్రెయిన్‌లో అమెరికా అధ్యక్షుడు పర్యటించడం రష్యాకు ఆగ్రహం తెప్పించినట్లు అయింది. ఉక్రెయిన్, అమెరికా సహాయం కోరడం, దానికి బైడెన్ వేనువెంటనే ఆమోదం చేయడం జరిగింది. ఈనేపథ్యంలోనే ఉక్రెయిన్‌కు అమెరికా యుద్ధ విమానాలను పంపించడం జరిగింది.ఉక్రెయిన్ భారీ సహాయం కోరితే బైడెన్ ఎందుకు అంగీకరించినట్లు. ఒక అమెరికా నుండే కాక ఉక్రెయిన్‌కు ఫ్రాన్స్‌నుంచి కూడా సహాయం అందుతోంది. అందుకే యుద్ధం సమాప్తి కాలేదు. ఉక్రెయిన్ కూడా ఇప్పుడు బాగా పుంజుకుంది. రాటుతేలింది. ఇదే రష్యాకు మింగుడుపడని విషయంగా పరిణమించింది.అసలు యుద్ధం ఎలా ముగించాలో రష్యాకు అర్థం కాకుండా ఉన్నట్లు ఉంది. పశ్చిమ దేశాలు సైతం ఉక్రెయిన్ పక్షం ఉన్నాయి. పైగా అమెరికా నుంచి భారీ సైనిక సహాయం,యుద్ధ విమానాలు, 'కీవ్'కు చేరుతుండడం చూస్తుంటే ఇది ఇప్పట్లో సద్దుమణిగేటట్లు కనిపించడం లేదు. శాంతి సంస్థ అయిన ఐక్యరాజ్యసమితి కూడా ఏమి చేయలేని స్థితిలో ఉంది. అలాంటప్పుడు దానికి శాంతి అని పేరుఎందుకు? దాని ఆశయాలు ఏమి? ఐక్యరాజ్యసమితి చార్టర్‌లో పేర్కొన్న విధంగా యుద్ధభయాన్ని తొలగించాలి. దేశాల మధ్య సయోధ్యకు ఐక్యరాజ్య సమితి శక్తివంచన లేకుండా కృషిచేయాలి.సహకారం, మైత్రి దేశాల మధ్య పెంపొందించాలి అనేవి ఐక్యరాజ్య సమితి సూత్రాలు. వాటికోసం కృషిచేస్తేనే శాంతిసంస్థ అనిపించుకుంటుంది. మరి ఎందుకో రష్యా, ఉక్రెయిన్ విషయంలో ఐక్యరాజ్య సమితి మౌనంగా ఉండటం, ఎటువంటి శాంతిచర్యలు చేపట్టకపోవడం పలు దేశాలను ఆశ్చర్యపరుస్తోంది. అటువంటప్పుడు ఐక్యరాజ్యసమితి ఉండి ఏమి ప్రయోజనం? వాటి నిర్వహణ ఖర్చులు దండగ.అసలు ఐక్యరాజ్యసమితి కార్యాలయమే వృధా. దానికొక సెక్రటరీ. ఎందుకింత బిల్డప్. ఐక్యరాజ్యసమితి అన్ని బేరీజు వేసుకుంటే ఐక్యరాజ్యసమితి అంతా అగ్రరాజ్య కనుసన్నలలో మెలగుతోంది.అగ్రదేశం భారీగా నిధులు ఇస్తోంది. అందుకే ఐక్యరాజ్యసమితి చేసే ఏ చర్యలుసఫలం కావడంలేదు. గతంలో సమితి సమర్థవంతంగా పనిచేసినా, కొన్ని యుద్ధ పరిణామాలను విజయవంతంగా పరిష్కరించినాఇప్పుడు దాదాపు ఒక యేడాది నుంచి జరుగుతున్న ఉక్రెయిన్, రష్యా యుద్ధం ఆపే విషయంలో పూర్తిగా విఫలం అయిందనే చెప్పాలి. సమితికి సొంత సైనిక శక్తిలేకపోవడం ప్రధానలోపం.అందుకే అగ్రరాజ్యం ఏదిచెబితే అదే జరగాలి అనే ధోరణిలో సమితి పనితీరు ఉంది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఆగాలంటే అమెరికా సరైన దౌత్యం చేస్తే ముగుస్తుంది. కాని అమెరికా, రష్యాను అణగద్రొక్కాలనే ప్రయత్నంలో ఉంది. పైకి మంచి సంబంధాలే అంటున్నా, వాస్తవానికి ఆ దిశలో సంబంధాలు లేవు. రష్యా, అమెరికా రెండు దేశాలు బలగంలో సమానమైనవే. అయితే అమెరికాతో పోల్చుకుంటే రష్యా అణుశక్తిలోనూ, సైనిక పాటవంలోను తక్కువే.అది గ్రహించే అమెరికా, ఉక్రెయిన్‌కు సహాయసహకారాలు అందిస్తోంది. అమెరికాను చూసి ఉక్రెయిన్ రెచ్చిపోతోంది. వాస్తవంలో ఇదే జరుగుతోంది. భారత్ శాంతి చర్యలే శరణ్యం అని ఎన్ని మార్లుచెప్పినా మారడం లేదు. భారత్, అమెరికా కల్పించుకుని శాంతి పరిష్కారమార్గాలు కనుగొంటే యుద్ధం ఆగిపోతుంది.కాని ఇక్కడ ఆ పరిస్థితి కనిపించడం లేదు. ఒకవేళ రెండు దేశాలు ముందుకు వచ్చినా అమెరికా చెప్పే దౌత్యం రష్యా అంగీకరించదు.శాంతిమార్గాలు మూసుకుపోతాయి. అమెరికా, ఉక్రెయిన్‌కు అనుకూలమైన దౌత్యంచేస్తుంది అని రష్యాకు తెలుసు. అందుకే ఎట్టి పరిస్థితుల్లోనూ అమెరికా దౌత్యం రష్యా అంగీకరించదు. ఏదైనా సాధిస్తే అది భారత్‌కే సాధ్యమవుతుంది. భారత్ ఇప్పటికే రెండు దేశాల ఆమోదయోగ్యమైన శాంతి పరిష్కారం ఏ దేశమైన చూపగలదా అనే సూటి ప్రశ్న సంధించింది. దీనికి ఏ దేశం స్పందించలేదు.ప్రస్తుత కాలం యుద్ధకాలంకాదు.యుగమూ కాదు అని భారత్ పలుమార్లు చెబుతూనేవస్తోంది.కాని యుద్ధం ఆగిపోయే వాతావరణం కనిపించడంలేదు. ఉక్రెయిన్‌కు అమెరికా సహాయం చేస్తున్నంతవరకూ ఈ యుద్ధం ఆగదు. ●

# పోడు గోడు తీరేదాకా పోరాటమేనా?



మన్నారం నాగరాజు

తెలంగాణ రాష్ట్రంలో నిర్విరామంగా గిరిపుత్రుల పోడు పోరాటం కొనసాగుతుంది. మరోవైపు ధరణిపై కూడా ఉద్యమం పెద్దఎత్తున సాగుతున్నది. భూముల పోరాటం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టించింది. పోడు భూములపై ప్రభుత్వ ఉక్కుపాదం మోపితే ప్రతిపక్ష పార్టీలు వారికి బాసటగా నిలిచి భరోసాగా నిలుస్తున్నాయి. గిరిపుత్రులు, గిరిజనులకు అండగా పోరాటాన్ని ప్రకటించి వారివద్ద నుండే పాదయాత్ర ప్రారంభించిన టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి,ఆర్ఎస్‌ప్రవీణ్ కుమార్, వైఎస్ షర్మిల వంటివారు వారి వెంట పోరాడుతుండటం స్వాగతనీయం. దీంతో గిరిజనులు పోడు భూముల వ్యవహారంలో ప్రతిపక్షాలు గిరిజనుల, పేదల పక్షాన నిలుస్తుండటంతో అధికార బిఆర్ఎస్‌కు దిమ్మతిరిగింది.అదే కారుపార్టీలో కలవరానికి కారణమైంది. దీంతో పోడుభూముల విషయంలో కాంగ్రెస్‌ను అనుసరించాలని నిర్ణయించి గిరిపుత్రులను తమవైపు తిప్పుకునేందుకు కొత్త ఎత్తులకు తెరలేపుతుంది. 2007 అటవీ హక్కుల చట్టం ప్రకారం తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం, కొమరంభీమ్ ఆసిఫాబాద్, ఆదిలాబాద్, జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి,ఖమ్మం, నిర్మల్, వరంగల్, నల్గొండ, నిజామాబాద్ వంటి 12 జిల్లాల్లో 87 శాతం గిరిపుత్రులున్న 2,845 గ్రామ పంచాయతీలలో 8,09,059 ఎకరాల పోడు భూముల పట్టాలను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం అందించింది. కానీ 2015లో ముఖ్యమంత్రి కెసిఆర్ ధూలపల్లిలోని ఫారెస్ట్ అకాడమీలో అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ఇకపై పోడు పట్టాలు ఇవ్వబోమని,తేల్చిచెప్పిన సంగతి తెలిసిందే. దీంతో పోడు భూములలో వ్యవసాయంపై ఆధారపడిన గిరిపుత్రులు ఉపాధి లేక ప్రభుత్వంపై నిరసనలు చేయడం మొదలు పెట్టారు. ఈ విషయమై 2019జులై 19 అసెంబ్లీలో సిఎల్పీనేత మల్లు భట్టి విక్రమార్క ప్రశ్నించగా, దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి పోడు పట్టాలపై సబ్ కమిటీ వేసి పరిష్కరిస్తామని బూటకపు హామీలు ఇచ్చి కాలయాపన చేయడమే కాకుండా గిరిపుత్రుల జీవనోపాధిపై కక్షకట్టారు. దీంతో గిరిపుత్రులు, పోడుభూములపై ఆధారపడిన గిరిజనులు ప్రభుత్వంపై మండిపడ్డారు. దీంతో ప్రభుత్వం పోడు భూముల సమస్యను హరితహారం పేరుతో అటవీఅధికారులు, గిరిపుత్రుల నడుమ చిచ్చుపెట్టే పథకంగా మార్చింది. అటవీ అధికారులకు 19.5 కోట్లను మంజూరు చేసిన ప్రభుత్వం గిరిపుత్రుల నుంచి పోడు భూములను లాక్కోవటంతోపాటు వారిని అటవీ ప్రాంతం నుండి తరిమివేసే కుట్రకు శ్రీకారం చుట్టింది. దీనిపై



కాంగ్రెస్ మండిపడింది. పోడుభూముల విషయంలో ఎంతటి పోరాటానికైనా సిద్ధమనే సంకేతాన్ని ఇచ్చిన పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి గిరిపుత్రుల్లో ధైర్యాన్ని నింపారు. వాస్తవానికి 2014-2015 కాలం నుండి అటవీ భూముల వివరాలను గణాంకాలతో సహా వెలువరచ్చాల్సిన ఫ్యాక్ట్ అండ్ ఫిగర్స్,యాన్యువల్ అడ్మిస్ట్రేషన్ రిపోర్ట్ ఎక్కడికక్కడే నిలిచిపోయింది. గతకొన్నేళ్లుగా అటవీ భూములకు సంబంధించిన ఏ వివరాలనూ ఆశాఖ ప్రకటించడం లేదు. తద్వారా గిరిపుత్రుల్లో ఆగ్రహావేశాలు, ప్రభుత్వ వ్యతిరేకత అధికమైంది.దీంతో గిరిజనులకు అండగా,వారికి మద్దతుగాకాంగ్రెస్ పోరాటాలతో నడుం బిగించింది.అటవీ అధికారులు పోడు భూములను గిరిపుత్రుల నుండి స్వాధీనం చేసుకునే ప్రక్రియలో పెద్ద యుద్ధమే జరుగుతుండగా వారిపక్షానకాంగ్రెస్ ఎప్పుడూ ఉంటూనే ఉంది. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఇప్పటివరకు తెలంగాణలో జులై 2022 నాటికి అటవీ భూమిపై 97,434 మందిగిరిజనులకు హక్కుల పట్టాలున్నాయి. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వమే ఆయా పట్టాలను మంజూరుచేసింది. తదనంతరం తొమ్మిదేళ్ల టిఆర్ఎస్ పాలనలో గిరిజనుల ఓటు బ్యాంకు కోసం పోడు పట్టాలంటూ మభ్యపెట్టడం తప్ప ఒక్క ఎకరాకూడా వారికి అందించింది లేదు. ఇప్పటికీ రెండు లక్షలకుపైగా గిరిజనులుదరఖాస్తులు అటవీ భూమి పట్టాలు కోరుతూ గ్రామసభల ముందున్నాయి. పోడు పట్టాలపై ప్రభుత్వం చెప్పేది ఒకటి, చేసేది మరొకటి అన్న చందంగా మారటంతో తమకు చెందిన పోడు భూములపై గిరిజనులు రణానికి సిద్ధమయ్యారు.వారికి తోడుగా కాంగ్రెస్‌నడుం బిగించడంతో ప్రభుత్వంపై బహిరంగ పోరు మొదలైంది. వాస్తవానికి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎంతో పకడ్బందీగా రూపొందించిన అటవీ చట్టాలను బేఖాతర్ చేస్తూప్రస్తుతం అధికారంలోఉన్న కొందరు నేతల మద్దతుతో స్థానికంగాఉండే భూస్వాములు వారి బినామీలు యధేచ్ఛగా వేలాదిఎకరాల భూములను కబ్జాలను కొనసాగిస్తున్నారు. ప్రస్తుత అనధికార లెక్కల ప్రకారం దాదాపు లక్షన్నర ఎకరాలకు మించిన అటవీ భూములపై అనర్హులైన వ్యక్తులే దొడ్డిదారిన హక్కులుపొందారని,అందులోనూ రిజర్వు అడవులు మధ్యలో రెవెన్యూ పట్టాలు ఎలాజారీ చేశారోతమకే అర్థంకావడం లేదని గిరిపుత్రులు అటవీశాఖ అధికారులు నివ్వెరపోతున్నారు. తెలంగాణలో 66లక్షల ఎకరాల విస్తీర్ణంలోనున్న అడవుల్లో ఇదివరకే 8లక్షల ఎకరాల అడవులు కబ్జాలతో కనుమరుగైతే మరో 10లక్షల ఎకరాల అడవులు నేడుకబ్జాకోరల్లో చిక్కుకొని విలవిల్లాడుతున్నాయి.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరిగిన పోడు పోరాటం, ఆ తర్వాత మహిళలను జైలుకు పంపడంవంటి ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించాయి. అంతేకాకుండా అటవీ అధికారులు పంటలనునాశనం చేయడమే కాకుండా వారిపై కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారు. గిరిజన సంఘాలకు చెందిన తుడుందెబ్బ నేతృత్వంలో వందలాది గిరిజనులు పోడు భూముల పట్టాలను తక్షణమే అందించాలని డిమాండ్‌చేస్తూ ఉట్నూరులోని ఐడిడిఏ కార్యాలయం ముట్టడిం చడం జరిగింది. వారికి కూడా కాంగ్రెస్ పార్టీ మద్దతివ్వడంతో ప్రభుత్వం వారిపై కేసులకు వెను కంజ వేసేలా చేసింది. మరి పోడుభూముల విషయంలో గిరిపుత్రులు ఎవరి వాదనతో ముందుకుసాగుతారో వేచి చూడాలి. ●

# సరిలేరు-మీకెవ్వరూ అభివృద్దే లక్ష్యంగా ప్రజాసేవలో గౌరీ సుభాషిణ

పెనుమంట్ర, మార్చి-07, ప్రభాతవార్త: : వైఎస్సార్ స్ఫూర్తితో ప్రజాసేవలో ముందుకు ఎంపీటీసీగా, సర్పంచుగా, జెడ్పీటిసిగా కర్రి గౌరీ సుభాషిని తనదైన ముద్ర వేసుకొనిప్రజా సేవలు ముందుకు దూసుకుపోతున్నారు. ప్రజలు ప్రజల నమ్మకాన్ని నిలబెడుతూ మాజీ మంత్రి రంగరాజు అండ దండలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూమండల ప్రజల మన్ననలు పొందుతున్నారు. నేడు మహిళా దినోత్సవం కర్రి గౌరీ సుభాషిణి పెనుమంట్ర మండలంలో పరిచయం అవసరం లేని పేరు. దాదాపు రెండు దశాబ్దాలుగా ఇటు రాజకీయాలు, అటు సేవారంగంలోనూ రాణిస్తూ ఎంతో మంది మహిళలకు స్ఫూర్తిగా నిలిచారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె చేసిన కృషిని ఓసారి గుర్తు చేసుకుంటూ మన ప్రియతమ నేతకు శుభాకాంక్షలు చెబుదాం! ప్రజాసేవలో ఆమె నేపథ్యం ప్రజలతో విడదీయ రానిది అనేది సత్యం, ప్రజాసేవలో 2001 నుంచి 2006 వరకూ మార్టేరు-2 ఎంపీటీసీగా, 2006 నుంచి 2011 వరకు మార్టేరు గ్రామ పంచాయతీ సర్పంచ్ గా, 2008 లో ఉత్తమ సర్పంచ్ గా, కలెక్టరు చేతుల మీదుగా అవార్డు, అదే ఏడాది కేంద్ర ప్రభుత్వ "నిర్మల్ గ్రామ పురస్కార్ అవార్డు" పేద మహిళలకు కుట్లు, అల్లికలు, టైలరింగులో ఉచిత శిక్షణ శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వ్యతిరేక ఉద్యమంలో కీలకపాత్ర, పెనుమంట్ర మండల యూనిట్ అధ్యక్షురాలిగానూ తనదైన ముద్ర వేసుకున్నారు. జెడ్పీటీసీగా రికార్డు స్థాయి మెజార్టీతో గెలుపు, ముఖ్యంగా మహిళలు ఇబ్బంది పడకూడదని ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి మార్టేరు సెంటరులో సులభ్ కాంప్లెక్స్ నిర్మాణం, పేదల సొంత ఇంటి కల నెరవేర్చేలా కాలనీల నిర్మాణానికి కృషి, ఇలా చెప్పు కుంటూపోతే ఎన్నో మైలురాళ్లు ఎంతో మంది సృష్టించిన ఆటంకాలు, పెట్టిన ఇబ్బందులు, అన్నిటినీ చిరునవ్వుతో అధికమిస్తూ "నాపేరు రికార్డుల్లో ఉండడం కాదు.. నాపేరు మీదే రికార్డులుంటాయ్".."నాకు ఏ బ్యాక్ గ్రౌండ్ లేదు..ప్రజలే నా బ్యాక్ బోన్".. అన్న చందంగా జగనన్న స్ఫూర్తితో ముందుకు వెలుతున్న మన ప్రియతమ నేత గౌరీ సుభాషిని కి మహిళా



దినోత్సవ శుభాకాంక్షలు మీరు ఇలాగే ప్రజలకి ఉపయోగపడే మరిన్ని సేవాకార్యక్రమాలు చేస్తూ రాజకీయాల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటూ...!

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త



# అభివృద్ధికి, సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం...

## ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్..

భీమవరం మార్చి 7 ప్రభాతవార్త : అభివృద్ధికి ,సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్నామని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. చిన అమిరం గ్రామ పరిధిలోని సాయిబాబా కాలనీ ప్రజలు మంగళవారం రాత్రి స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధిశ్రీనివాస్ ను కలిసి తమ ప్రాంతంలో త్రాగునీటి పైపులైను, రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలను కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల కోరిక మేరకు వారి అవసరాలను తీర్చే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. చిన అమిరం గ్రామంలో ప్రజల కోరిక మేరకు ఇప్పటికే పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని అన్నారు. అదే మాదిరిగా త్రాగునీటి అవసరాలను తీర్చేందుకు జలజీవన్ మిషన్ పథకంలో రూ 56 లక్షల నిధులను మంజూరు చేయడం జరిగిందని కూడా తెలిపారు. కాగా సాయిబాబా కాలనీ అభివృద్ధికి చర్యలు



తీసుకోవడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్, వైసిపి సీనియర్ నాయకులు గొట్టుముక్కల సత్యనారాయణ రాజు (ధర్మరాజు), గొట్టుముక్కల పద్మరాజు, గుడిమెట్ల కోటవీర నాగయ్య, వాసా సత్యనారాయణ, గుడిమెట్ల వీరభద్రుడు, పి సుబ్రహ్మణ్యం, ఎన్ ప్రసాద్, బి రాజు, గణేష్, స్వామి, నాగ వీర కోటయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు ఎమ్మెల్సీ స్థానాల్లోనూ వైసీపీ విజయం తథ్యం



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : రాష్ట్రంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నుంచి శాసనమండలి సభ్యులుగా పోటీ చేస్తున్న వైసీపీ అభ్యర్థులు కవురు శ్రీనివాస్, వంకా రవీంద్రనాథ్‌లు ఘన విజయం సాధిస్తారని ఉభయగోదావరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్, రాజంపేట ఎం.పీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి అన్నారు. జంగారెడ్డిగూడెంలో మంగళవారం చింతలపూడి, పోలవరం నియోజకవర్గాల జెడ్పీటీసీ, ఎమ్పీటీసీ, మున్సిపల్ కౌన్సిలర్లకు ఎమ్మెల్సీ ఎన్నికల అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మిథున్‌రెడ్డి మాట్లాడుతూ ఈ రెండు నియోజకవర్గాలు ఏలూరు పార్లమెంట్ స్థానాల్లో, జిల్లా రాజకీయాలను శాసిస్తాయన్నారు. స్థానిక సంస్థల్లో గెలుపొందిన వైసీపీ ప్రజాప్రతినిధులందరూ ఎమ్మెల్సీ అభ్యర్థులు కవురు శ్రీనివాస్, వంకా రవీంద్రనాథ్‌లకు ఓట్లు వేసి విజయం చేకూర్చాలన్నారు. 2019లో ఏ విధంగా పార్టీ విజయం సాధించిందో అదే విధంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా విజయం పొందాలన్నారు. మాక్ పోలింగ్‌లో ఏ విధంగా ఓటు వేయాలో సరి చూసుకోవాలని కోరారు. రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థుల రాజకీయాల జీవిత విశేషాలను వివరించారు. పోలింగ్‌లో తీసుకోవలసిన జాగ్రత్తలను సవివరంగా తెలిపారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు మాట్లాడుతూ చంద్రబాబు మాయలో పడవద్దని కోరారు. ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ళ నాని మాట్లాడుతూ టీడీపీ నాయకుడు చంద్రబాబు నీచ రాజకీయాలపై తీవ్రంగా విమర్శించారు. ఈ రెండు ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించి సీఎం జగన్‌కు కానుకగా ఇవ్వాలన్నారు. ఏలూరు ఎం.పీ కోటగిరి శ్రీధర్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో విజయం సాధించలేమని తెలిసి కూడా ఆ పార్టీలు తమ అభ్యర్థులను పోటీకి పెట్టడం సిగ్గు చేటన్నారు. ఇతర పార్టీల ఓట్లు కూడా మనకే దక్కుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలు తెల్లం బాలరాజు, ఉన్నమట్ల ఎలీజా, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, చింతలపూడి ఏఎంసీ చైర్‌పర్సన్ జానకీరెడ్డి, వైసీపీ నాయకులు మండవల్లి విజయసారథి, పిపిఎన్.చంద్రరావు, వామిశెట్టి హరిబాబు, వందనపు సాయిబాలపద్మ, ముప్పిడి అంజి, జెడ్పీటీసీలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో మహిళా దినోత్సవ ఏర్పాట్లు



భీమవరం మార్చి 7 ప్రభాతవార్త : నూతన జిల్లాలో తొలిసారిగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం కార్యక్రమాన్ని బుధవారం 08 వ తేదీ స్థానిక జిల్లా కలెక్టరు కార్యాలయం గ్రౌండ్ లో సాయంత్రం 4:00 గంటలకు ఘనంగా నిర్వహించనున్నామని జిల్లా కలెక్టరు పి ప్రశాంతి తెలిపారు ఈ సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం థీమ్ 'ఎంబ్రేస్ ఈక్విటీ' అంటే లింగ సమానత్వంపై దృష్టి పెట్టండిని ఆర్థాన్ని ఇస్తుందని ఆమె అన్నారు. ఈ థీమ్ పై కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టరు అన్నారు. ఈ సందర్భంగా మహిళలతో వివిధ సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మహిళా దినోత్సవం రోజున వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న స్త్రీలను గౌరవించడం, సన్మానించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి నిమిషం స్త్రీని గౌరవించిన నాడే నవ సమాజ రూపం దాలుస్తుందని ఆమె అన్నారు. మహిళ ఒక తల్లిగా చెల్లిగా భార్యగా ఉద్యోగిగా బహుముఖ పాత్రలు పోషిస్తూ తన బాధ్యతలను నిర్వహించి కుటుంబం కోసం ప్రతి మహిళా పరి తపిస్తూ ఉంటుందని జిల్లా కలెక్టరు శ్రీమతి పి.ప్రశాంతి అన్నారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టరు కోరారు.

# నేటి నుంచి ఉద్యాన విశ్వ విద్యాలయంలో

## అలంకరణ పువ్వులుపై అంతర్జాతీయ శిక్షణ

తాడేపల్లిగూడెం,మార్చి07,ప్రభాతవార్త : బంగ్లాదేశ్ ప్రభుత్వ సౌజన్యంతో ఆ దేశానికి చెందిన పది మంది ప్రతినిధులు బృందం "అలంకరణ పువ్వులు-విలువ ఆధారిత ఉత్పత్తుల తయారి" అనే అంశంపై డాక్టర్ వై.ఎస్.ఆర్.ఉద్యాన విశ్వ విద్యాలయంలో తొమ్మిది రోజుల శిక్షణా కార్యక్రమానికి హాజరు కానున్నారు. ఈ బృందంలో బంగ్లాదేశ్ ప్రభుత్వ ప్రణాళిక ఉప కార్యదర్శి, బంగ్లాదేశ్ ప్రభుత్వ వాణిజ్య విభాగ అధికారి, మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఉన్నారు. ఈ నెల 8 వ తేదీ నుండి 16వ తేదీ వరకు పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం వెంకట్రామన్నగూడెం గ్రామంలోని డాక్టర్ వై.ఎస్.ఆర్.ఉద్యాన విశ్వ విద్యాలయం లోని కృషి విజ్ఞాన కేంద్రం, ఉద్యాన కళాశాల, పూల శాస్త్ర విభాగం సమన్వయంతో ఈ అంతర్జాతీయ శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ నెల 8వ తేదీ బుధవారం ఉదయం పది గంటలకు కె.వి.కె.ట్రైనింగ్ హాల్ లో ప్రారంభ కార్యక్రమానికి డాక్టర్ వై.ఎస్.ఆర్.ఉద్యాన విశ్వ విద్యాలయం ఉపకులపతి డాక్టర్ టి.జానకిరామ్ హాజరు కానున్నారు. ఈ తొమ్మిది రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా కడియం నర్సరీల సందర్శన, తిరుపతి ఉద్యాన పరిశోధనా స్థానం లోని నైపుణ్య శిక్షణా కేంద్రం సందర్శన ఉంటాయి. వాడిన పువ్వులను వ్యర్థాలుగా పారవేయకుండా సరైన విధానంలో ప్రాసెసింగ్ చేసి విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేయడం. మేలైన యాజమాన్య పద్ధతులు నిర్వహించడం, మార్కెటింగ్ తదితర అంశాలపై శిక్షణ ఉంటుంది. ఉద్యాన విశ్వ విద్యాలయం డీన్ ఆఫ్ హార్టికల్చర్ డాక్టర్ ఎ.ఎస్.పద్మావతమ్మ, పరిశోధనా సంచాలకులు డాక్టర్ ఎల్.నారం నాయుడు, విస్తరణ సంచాలకులు డాక్టర్ ఈ.కరుణశ్రీ లు అంతర్జాతీయ శిక్షణా కార్యక్రమానికి సమన్వయకర్తలుగా వ్యవహరిస్తారు. చేమంతి పువ్వులలో 10 నూతన రకాలను, లిల్లీ పువ్వులలో 4 హైబ్రిడ్ రకాలను, చైనా యస్టర్ పువ్వులలో 6 రకాలను, గ్లాడియోలస్ పువ్వులలో 10 నూతన రకాలను అభివృద్ధి చేసి, గత రెండున్నరేళ్లుగా డాక్టర్ వై.ఎస్.ఆర్.ఉద్యాన విశ్వ విద్యాలయం విద్య, పరిశోధనా కార్యక్రమాలకు అద్భుతమైన నాయకత్వం అందిస్తున్న ప్రఖ్యాత పూల శాస్త్రవేత్త, ఉపకులపతి డాక్టర్ టి.జానకిరామ్ ఆలోచనతో చేపట్టిన "పుష్ప ప్రసాదం", నైపుణ్య శిక్షణ తదితర కార్యక్రమాలు బంగ్లాదేశ్ లోని "షేక్-ఏ-బంగ్లా వ్యవసాయ విశ్వ విద్యాలయం", "సొసైటీ ఫర్ బ్రైట్ సోషల్ సర్వీసెస్" ను ఆకర్షించి ఆ ప్రభుత్వ సహకారంతో ఈ శిక్షణా కార్యక్రమానికి హాజరు కానున్నారు.

# మద్ది ఆలయానికి పోటెత్తిన భక్తులు

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి వారి ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో జిల్లా నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చి, 108 ప్రదక్షిణలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా తమలపాకులతో అష్టోత్తర పూజలు, అన్నప్రాసనలు నిర్వహించారు. కాగా, దేవస్థానానికి వివిధ సేవల రూపేణా రూ.1,30,116లు సమకూర్చారు. నిత్యాన్నదాన సత్రంలో వెయ్యి మంది భక్తులకు అన్నప్రసాద వినియోగం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు మల్నీడి మోహనకృష్ణ, పాములపర్తి యువరాణి, జెట్టి దుర్గమ్మ, పరపతి భాగ్యలక్ష్మి, పర్యవేక్షకులు జవ్వాది కురగంటి రంగారావు కార్యక్రమాలను పర్యవేక్షించారని ఆలయ కమిటి



చైర్‌పర్సన్ సరిత విజయభాస్కర్‌రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

# కృషివుంటే .... మగువే మహారాణి ....




## నీవులేని జగతిలో దీపమే వెలుగునా .... అంతులేని నీ శ్రమ అంచనాలకందునా....



నరసాపురం – ప్రభాతవార్త : స్త్రీ ఆది పరాశక్తి.... అమ్మేలేకుంటే ఇల ఉంటుందా... ఆకాశంలో సగం నువ్వయితే మిగతా సగం నేను. మగువలే మహరాణులు. కార్యేషుదాసి .. ఇలా మహిళల గురించి కవులు రచయితలు ఎంతో బాగాచెబుతారు. స్త్రీ పుస్తకంలో ఎంతో గౌరవంగా కనబడుతుంది. సమాజంలో స్త్రీని ఈనాటికి కూడా వారి స్వార్థంకోసం అందలం ఎక్కిస్తూనేవున్నారు. పదవి భార్య పెత్తనం భర్త అన్నట్లుగానే ప్రజాస్వామ్య కథాకమావేషం నచడుస్తోంది. అన్నిటికన్నా సభ్యసమాజంలో మాత్రం మగాడు మృగాడిగా మారి దిశ,ప్యాపోస్ వంటి చట్టాలకు పనిచెబుతుఊ స్త్రీని అభంశుభం తెలియని బాలికలను అతి కిరాతకంగా అత్యాచారాలు, హత్యాచారాలు చేస్తున్నారు. ఇది సంస్కారవంతమైన మగాళ్లకు తలవంపుగానేవుంది. అందుకే నేటి సమాజంలో ప్రతి మృగాడు మగాడిగా మారాల్సిన అవసరం ఎంతోవుంది. స్త్రీ ఇంటిపనితోపాటు కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటూ ఇవాళ ప్రతి రంగంలోనూ దూసుకుపోతున్నారు. వర్తమాన భారతంలో స్త్రీ అధిరోహించని సింహాసనమనేదిలేదు. విద్యారంగంలో తనదైన శక్తిని మేధస్సును నిరూపించుకుంటూ మహిళా మణులు జగత్తులో మణిపూసలుగా ఎదుగుతున్నారు. ఇందుకు వారి కృషి అభినందనీయంగామారింది. వ్యవసాయ, పారిశ్రామిక, కుటీర కళా రంగాల్లో తనదైన శ్రమను నిరూపిస్తూ మహిళలు మహరాణులుగా ఎదుగుతున్నారు. ఎల్లలు దాటివెళ్లి వారి సత్తాచాటి విశ్వవేదికపై అపురూపమైన జ్ఞాపికలను అందుకుంటున్నారు. రాజకీయ, క్రీడా రంగాల్లోనూ వెండితెరమీద మహిళలు చూపిస్తున్న తెగువ శభాష్ అనిపించుకుంటుంది. మహిళా దినోత్సవం నాడు వారిని ఆకాశానికెత్తడం కాదు ప్రతిరోజు కూడా మహిళలను గౌరవిస్తూ వారి శ్రమను గుర్తిస్తూ ముందుకు సాగినప్పుడే మన కొటేషన్స్ నిజం కాగలవు. అప్పుడే మగాడిపై మహిళ్లో కూడా గౌరవం మరింత పెరుగుతుంది.



## కన్నాయి గుట్టలో ఘోర అగ్ని ప్రమాదం, కాలి బూడిదైన 21 ఇండ్లు, ఆస్తి నష్టం కోటి రూపాయలు పైనే కట్టుబట్టలతో బయటపడ్డ బాధితులు,



ప్రభాతవార్త వేలేరుపాడు, : మండలంలోని తిరుమలాపురం పంచాయతీ పరిధిలో గల కన్నాయిగుట్ట గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం జరిగినది, ఈ ప్రమాదంలో గిరిజనుల కు సంబంధించిన 19 తాటాకు ఇల్లు రెండు రేకుల షెడ్లు పూర్తిగా కాలిపోయినాయి, ఇండ్లలోని విలువైన వస్తువులతో పాటు ఏడాది పాటు జీవనం కొనసాగించేందుకు నిలువ చేసుకున్న ధాన్యం అపరాలు వ్యవసాయ పంటలు మరియు ద్విచక్ర వాహనాలు అగ్నికి ఆహుతి అయ్యాయి, ఆస్తి నష్టం కోటి రూపాయల పైనే ఉంటుందని ఈ ప్రమాదంలో సర్వం కోల్పోయి కట్టుబట్టలే మిగిలాయని బాధితులు ఆవేదన చెందుతున్నారు అగ్ని ప్రమాదం సమాచారం తెలిసిన వెంటనే రెవెన్యూ పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పర్యవేక్షించారు,



# ప్రశాంత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహణకు యంత్రాంగం సిద్ధం

**ప్రభాతవార్త-ఏలూరు :** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో స్థానిక సంస్థల నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సర్వ సన్నద్ధంగా ఉందని ఎన్నికల పరిశీలకులు, పాఠశాల విద్యా శాఖ కమీషనర్ ఎస్. సురేష్ కుమార్ అన్నారు. మంగళవారం ఏలూరు ఎంపిడిఓ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం, కౌంటింగ్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో చేసిన ఏర్పాట్లను, పోలీస్ బందోబస్తు, బారికేడింగ్, తదితర అంశాలపై వారు సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ పి.అరుణ్ బాబు తో కలిసి పశ్చిమ గోదావరి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబందించిన ఏర్పాట్లను ఎన్నికల పరిశీలకులు సురేష్ కుమార్ కు వివరించారు. అనంతరం ఎన్నికల పరిశీలకులు, విద్యాశాఖ కమీషనరు ఎస్. సురేష్ కుమార్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లుతో జిల్లా యంత్రాంగం ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉందన్నారు. ఐదు రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో 5 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 13వ తేదీన నిర్వహించే పోలింగ్, ఈ నెల 16వ తేదీ నిర్వహించే కౌంటింగ్ కు సంబందించిన పనులు ఇప్పటికే సజావుగా సాగుతున్నాయన్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో 48 మండలాలు, ఏలూరు కార్పొరేషన్ తో పాటు 8 మునిసిపాలిటీలు, 2 నగర పంచాయితీలు ఉన్నాయన్నారు. 856 మంది ఎంపిటిసిలు, 48 మంది జెడ్పిటిసిలు, 180 మంది కార్పొరేటర్లు, కౌన్సిల్లేర్లు, 21 మంది ఎక్స్ ఆఫీషియో సభ్యులతో కలిసి 1105 మంది ఓటర్లు తమ ఈ ఎన్నికల్లో వినియోగించుకునేందుకు 5 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. 48 ఫ్లైయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేశామన్నారు. ఈ ఎన్నికల్లో 6 గురు అభ్యర్థులు పోటీలో ఉన్నారన్నారు. ఇప్పటికే తుది ఓటర్ల జాబితాకూడా విడుదల చేయడం జరిగిందన్నారు. ఓటర్లకు గుర్తింపు కార్డులు ఇవ్వడంతోపాటు ఓటుహక్కు వినియోగించుకొనేందుకు వచ్చే ఓటర్లను గుర్తించేందుకు సంబంధిత ఎంపిడిఓలను కూడా అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. పోలింగ్, కౌంటింగ్ కు సంబంధించి సిబ్బందికి విధులు కేటాయించడం జరిగిందని, వారికి అవసరమైన శిక్షణను కూడా అందించామన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా అమలు చేయడం



జరుగుతుందన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన అంశాలు ఏమైనా తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటున్నామన్నారు. వీరి వెంట జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.అరుణ్ బాబు, ఎస్ఇబి అధనపు ఎస్పీ ఎన్ సూర్యచంద్రరావు, పశ్చిమ గోదావరి జిల్లా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ ఎం.సూర్యతేజ, జెడ్పి సిఇఓ కె. రవికుమార్, ఏలూరు ఆర్డిఓ కె. పెంచల కిషోర్, ఏలూరు డిఎస్పీ పైడేశ్వరరావు, తహశీల్దారు బి.సోమశేఖర్, ఎంపిడిఓ బి. ప్రణవి తదితరులు ఉన్నారు.

# నూకాలమ్మ ఆలయంలో చండీ హోమం

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం ఇలవేల్పు శ్రీనూకాలమ్మవారి ఆలయంలో చండీహోమం నిర్వహించారు. పాల్గుణ పౌర్ణమిని పురస్కరించుకుని సోమవారం సాయంత్రం ఈ కార్యక్రమం జరిగింది. ఆలయ కమిటి చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ (పండు) మాట్లాడుతూ నూకాలమ్మ వారి దివ్యానుగ్రహ ఆశీర్వాద శక్తితో భక్తుల తోడ్పాటుతో ప్రతీ నెలా పౌర్ణమికి చండీహోమం జరుపుతున్నట్లు తెలిపారు. తొలుత ఆలయ ప్రధానార్చకులు యర్రమిల్లి మనోజ్ శర్మ నేతృత్వంలో పూజా కార్యక్రమాలు జరిపారు. అనంతరం హరే శ్రీనివాస శ్రీఅభయాంజనేయ స్వామి భజన బృందం వారిచే కోలాట నృత్యప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రొంగల నాగేశ్వరరావు, కోసూరి నరసింహరాజు, పోలుపర్తి రాము, అబ్బిన కాశీవిశ్వనాథ్, తెల్లగొర్ల సత్యనారాయణ, చొప్పెర్ల లక్ష్మీనారాయణ, ఆలయ కమిటి సభ్యులు, నూకాంబిక సేవా బృందం సభ్యులు, గ్రామ భక్తులు పాల్గొన్నారు.



## నేడే మహిళా దినోత్సవం వేడుకలు




మొగల్తూరు మార్చి 7 ప్రభాతవార్త : మొగల్తూరు మండలం మహిళా దినోత్సవ సందర్భంగా ముత్యాలపల్లి గ్రామంలోని ఆరోగ్య వర్షిని వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక యం.యం పీ.పాఠశాల ఆవరణనందు మహిళా దినోత్సవం ర్యాలీ ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా నాగిడి రాంబాబు మాట్లాడుతూ సమాజంలో మహిళలు పడుతున్న ఇబ్బందులు ఎన్నో ఉన్నాయని సమాజం బాగుపడాలంటే మహిళలు అభివృద్ధి చెందాలని మహిళలకు అన్ని కులాల్లో పెద్దపిట వేయాలని ఆయన డిమాండ్ చేశారు అలాగే మహిళల స్థితిగతులు బాగుపడనిదే సమాజం అభివృద్ధి చెందదు.ఎక్కడ స్త్రీలు పూజలందుకుంటారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు అని.కాని దేవతగా కొలవాల్సిన స్త్రీ మూర్తిపై అత్యాచార సంస్కృతి నేటి పరిస్థితుల్లో ఆందోళన కలిగిస్తోంది. సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ సమానత్వమే మన ప్రగతికి మూలం. ఇదే నినాదంతో ఐక్యరాజ్య సమితి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకను ఏటా నిర్వహిస్తోంది. విద్య, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, బ్యాంకింగ్, అంతరిక్షం, టెక్నాలజీ వంటి పలు రంగాల్లో మహిళలు రాణిస్తూ మహిళా సాధికారత సాధన దిశగా అడుగులు వేస్తున్నా,అనునిత్యం ఎక్కడో ఒకచోట హింసకు గురవుతూనే ఉంటున్నారు మహిళలకు రక్షణ కల్పించే చట్టాలను కఠినంగా అమలు చేయాలని అన్నారు

## ఎన్నికల నిర్వహణకు పటిష్ట బంధోబస్తు ఏర్పాట్లు -ఎన్నికల పరిశీలకులు సురేష్ కుమార్




ప్రభాతవార్త–ఏలూరు : ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకై పోలీసు బంధోబస్తు ఏర్పాట్లపై 3 జిల్లాల ఎస్పీలతో మంగళవారం ఎన్నికల పరిశీలకులు, విద్యాశాఖ కమీషనరు ఎస్. సురేష్ కుమార్ సమీక్షించారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు పటిష్ట బంధోబస్తు ఏర్పాట్లతో పాటు ఎన్నికల నియమావళితో పాటు ఎన్నికల విధులు నిర్వర్తించాలన్నారు. ఎన్నికలను పకడ్బందీగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు. అక్రమ మద్యం రవాణా నిరోధించేందుకు ప్రతేక నిఘా ఉంచడంతో పాటు చెక్ పోస్టులను పటిష్టం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, ఏలూరు జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ, పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీ యు. రవిప్రకాష్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి మరియు జాయింట్ కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎస్ఇబి అధనపు ఎస్పీ ఎన్. సూర్యచంద్రరావు, పశ్చిమ గోదావరి జిల్లా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ ఎం.సూర్యతేజ, ఆర్డిఓలు కె.పెంచల కిషోర్, డా. ఎం. ఝాన్సీరాణి, మల్లిబాబు, డి.రాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సత్యనారాయణ, పలువురు డిఎస్పీలు, పాల్గొన్నారు.

## నవదంపతులను ఆశీర్వదించిన జనసేన ధర్మరాజు



నిడమర్రు, మార్చి 7, ప్రభాతవార్త : నిడమర్రు మండలం బువ్వనపల్లి గ్రామానికి చెందిన పిల్లా లక్ష్మణరావు కుమారుడు రమేష్‌కుమార్ – గీతావాణి వివాహ వేడుకలో నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు. ఆయన వెంట జనసేన నాయకులు వంగా రఘు, చింతలపాటి బాసిరాజు, తోట పవన్, గోలి పుండరీకాక్షుడు, వేల్పూరి నరేష్, తానేటి జోగేశ్వరరావు, జనసైనికులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కోడ్ ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలి



ఉంగుటూరు (నిడమర్రు), మార్చి 7, ప్రభాతవార్త : ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఉల్లంఘించినందున సత్వరమే చర్యలు తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకురాలు శరణాల మాలతీరాణి కోరారు. ఈ మేరకు మంగళవారం ఉంగుటూరు తహసీల్దార్ ఏవీ.రమణరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాలతీరాణి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలు జరుగుతుందన్నారు. అయితే, ఈ కోడ్ అధికార పక్షానికి వర్తించదా ? అని ప్రశ్నించారు. ప్రజలకు రేషన్ బియ్యం సరఫరా చేసే అన్ని వాహనాలపై సీఎం జగన్మోహన్‌రెడ్డి ఫొటోతో ఉన్నఉ పోస్టర్‌ని ఉంచి బియ్యం సరఫరా చేయడం కోడ్ ఉల్లంఘనగా పేర్కొన్నారు. రేషన్ వాహనాలపై ఉన్న పోస్టర్లపై సత్వరమే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఉంగుటూరు మండల ప్రధాన కార్యదర్శి నూకల రోహిత్‌నాయుడు, బీజేపీ మండల కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు .

## డ్వాక్రా సీసీ...వీవోఏలకు సత్కారం



నిడమర్రు, మార్చి 7, ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం నిడమర్రు మండల మహిళా సమాఖ్య భవనంలో డ్వాక్రా సీసీ, వీవోఏలను సత్కరించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జీజీబీ.విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, అప్పుడే సాధికారిత సాధ్యమన్నారు. అనంతరం సీసీలు బి.విజయభవాని, ఎన్‌ఎస్.ధనలక్ష్మి, కె.అనసూయ, సీహెచ్.చంటి, వీవోఏలు జి.లక్ష్మి, వై.స్వరూపారాణి, ఎస్.లలితకుమారిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐవోబీ పెదనిండ్రకొలను బ్రాంచ్ మేనేజర్ హారిక, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సంపంగి గొల్లమ్మ, ఏపీఎం జి.రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పుష్పయాగోత్సవం



అత్తిలి – ప్రభాత వార్త :: అత్తిలి మండలం గుమ్మంపాడు శ్రీహరి ప్రహ్లాదపురంలో గల సుబ్రహ్మణ్యేశ్వర గోమాహాలక్ష్మి సమేత నారికేళ వరాహలక్ష్మీ నరసింహస్వామి వారి కళ్యాణోత్సవాలు సందర్భంగా స్వామి వారి పుష్పయాగోత్సవం ఘనంగా నిర్వహించారు .స్వామి వారి శ్రీ చక్ర స్నానం ప్రహరీ సేవ , తెప్పోత్సవం , సదస్యం , పుష్ప యాగోత్సవం కార్యక్రమాలు ఘనంగా జరిపారు . ఉత్సవాలు సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు .ఆలయ ప్రధాన నిర్వాహకుడు పూలవర్తి రవీంద్ర ఫణిగోపాల్ , ఆలయ అర్చకుడు శ్రీహరి గోపాల్ గత 25 సంవత్సరాలుగా స్వామి వారి ఉత్సవాలు ఘనంగా నిర్వహించటంలో తమ తండ్రి స్వర్గీయ పూలవర్తి వెంకట సత్యనారాయణమూర్తి కీలక పాత్ర పోషించారని అన్నారు . ఆలయ ప్రాముఖ్యతను పలువురు వివరించారు .కార్యక్రమంలో సర్పంచ్ వేగేశ్న ధన సత్యనారాయణరాజు దేవాలయ కార్యదర్శి పి .పూర్ణిమ , చైర్మన్ పూలవర్తి గిరిజ ములపాక విశ్వభారతి తదితరులు పాల్గొన్నారు .

# ఎమ్మెల్యే శ్రీ రంగనాథ రాజుకి అభినందనలు...



పెనుగొండ, మార్చి 7 ప్రభాతవార్త: ఆచంట నియోజకవర్గం పెనుగొండ మండలం ఇల్లపర్రు గ్రామానికి చెందిన గుమ్మడి రవీంద్ర అనారోగ్యం పాలై ఆరోగ్య పరిస్థితి విషమించడంతో వారి ఆరోగ్యం పట్ల స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు పర్యవేక్షణలో పూర్తిగా ఆరోగ్యంతో కోలుకొని హాస్పటల్ నుండి ఇంటికి వచ్చేవరకు పూర్తి బాధ్యత వహిస్తూ వారి ఆరోగ్యం కొరకు ఎప్పటికప్పుడు సహాయ సహకారాలు అందించినందుకు గాను ఆరోగ్యంగా కోలుకొని ఈరోజు మర్యాదపూర్వకంగా పార్టీ కార్యాలయం తూర్పుపాలెం నందు కలిసి అభినందనలు తెలిపినారు , ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి శ్రీమతి దండు పద్మావతి, ఎంపీటీసీ పడపట్ల పద్మ నాగేశ్వరి, మధు మరియు పార్టీ నాయకులు, పెనుగొండ మండల వైఎస్సార్సీపీ ఉపాధ్యక్షులు పులిదింటి వెంకటేశ్వర్లు, గ్రామ సచివాలయ కన్వీనర్ పీతల మందులు తదితరులు అభినందనలు తెలిపారు.

# భాష్యం లో అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు ...



పెనుగొండ, మార్చి 7 ప్రభాత వార్త: భాష్యం పాఠశాలలో ఘనంగా నిర్వహించిన "అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్థానిక కంబాలవారి వీధిలోగల భాగ్యం పాఠశాలలో మంగళవారము అంతర్జాతీయ మహిళా దినోత్సవ " వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎన్ వెంకట అప్పారావు మాట్లాడుతూ స్త్రీ యొక్క ప్రాధాన్యత, ఆమె గొప్పతనాన్ని మనుగడలో వివరించారు. మనం పుట్టినప్పటి నుండి మరణించేవరకు అడుగడుగునా మనల్ని ముందుకు నడిపిస్తున్న స్త్రీ మూర్తులందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలను తెలియజేశారు. స్త్రీల గురించి ఉపన్యాసాలు, సూక్తులు – నీనాదాలు చెప్పడం. కాదు, మహిళల స్థితిగతులు బాగుపడనిదే సమాజం అభివృద్ధి చెందదు. అన్ని మారుతున్నాయి – మహిళల పట్ల మన ఆలోచనాధోరిణి తప్పు! భువి నుండి దీని వరకు అన్ని రంగాలలో స్త్రీమూర్తులు దూసుకుపోతూ స్త్రీశక్తిని నిరూపిస్తున్నా, అక్కడక్కడ వారిపై జరుగుత దాడులు అకృత్యాలు – ఇవి మన సంస్కృతి – సాంప్రదాయాలకు గొడ్డలి పెట్టు సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ సమానత్వమే మన ప్రగతికి సమాజంలో కాపాడడం. ఉన్నతులు అయిన స్త్రీల యొక్క ఆత్మగౌరవం కాపాడమే మన కర్తవ్యం. అందువలనే విద్యార్థులకు ప్రాథమికదశలోనే స్త్రీల పట్ల ప్రవర్తించాన నేర్పించడం కొరకు మాత్రమే ఇలాంటి కార్యక్రమాలను పాఠశాలలో నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులంతా స్త్రీమూర్తులు అయినా రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి, కవయిత్రి వెల్ల, మధర్ థెరిస్సా, కిరణ్ బేడి, పలు మెతో క్యూరో, ఇందిరాగాంధీ సరోజినీ నాయుడు వారి వేషధారణలో అలరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు మగువ ఆనే మానవ హర ప్రదర్శనతో చూపరులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో భాష్యం పాఠశాల శ్రీమన్నారయణ రెడ్డి, భాంధీ ఇన్చార్జ్ శ్రీమతి రాణి రోజాజీ , ఉపాధ్యాయ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు

## హెల్మెట్ స్పెషల్ డ్రైవ్



పెనుమంట్ర, మార్చి 07, ప్రభాత వార్త : హెల్మెట్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా పెనుమంట్ర మండలం మార్టేరు సెంటర్ లో జిల్లా ఎస్పీ యూ. రవిప్రకాష్ మంగళవారం వాహన దారులను తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించి వాహనం నడుపుతున్న వారికి గులాబీ పువ్వు ఇచ్చి అభినందనలు తెలిపారు. అలాగే హెల్మెట్ లేని వారికి కౌన్సెలింగ్ ఇచ్చి ..హెల్మెట్ కొనిపించి వాహనదారులకు రోడ్డు ప్రమాదలపై అవగాహన కల్పించారు. ఇటీవల కాలంలో ద్విచక్ర వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నరు. వాహన దారులు ప్రతి ఒక్కరు ..హెల్మెట్ ధరించి సురక్షితంగా ఇంటికి చేరలని కోరారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించకపోతే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుమంట్ర సబ్ ఇన్స్పెక్టర్ బి. సురేంద్ర బాబు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వసుధ సేవా కార్యక్రమాలు అభినందనీయం -కలెక్టర్ పి.ప్రశాంతి



పాలకోడేరు, మార్చి7. ప్రభాతవార్త : వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాడు–నేడు కార్యక్రమానికి సహకరించడమే కాకుండా వివిధ స్వచ్ఛంద సంస్థలకు, ఆపదలో ఉన్న వారికి సహాయం అందిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో గరగపర్రులోని వసుధ వాత్సల్య నిలయంలో వితరణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ పి.ప్రశాంతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ వెంకటరామరాజు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి సహాయం అందించాలని సంకల్పంతో వసుధ ఫౌండేషన్ ఏర్పాటు చేశామన్నారు. తమ సంస్థ ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశంలోని వివిధ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు, కృష్ణ, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలకు చెందిన సుమారు 35 సేవా సంస్థలకు రూ.65 లక్షలు అందించమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ కార్యదర్శి మంతెన కృష్ణంరాజు, కన్వీనర్ ఇందుకూరి ప్రసాదరాజు, సిబ్బంది రామకృష్ణ, వెంకటరామరాజు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సమైక్యతా ర్యాలీ

నరసాపురం – ప్రభాతవార్త : పట్టణంలో వైఎన్ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సమైక్యతా ర్యాలీ మంగళవారం జరిగింది. కళాశాలలో జరుగుతున్న జాతీయ సమైక్యతా శిబిరం ఆధ్వర్యంలో పలు రాష్ట్రాలకు చెందిన స్టూడెంట్స్ ఇందులో పాల్గొన్నారు. ర్యాలీని కళాశాల సెక్రటరీ & కరస్పాండెంట్ డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణరావు ర్యాలీని ప్రారంభించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన 220 మంది విద్యార్థినీ విద్యార్థులు పురవీధుల్లో నృత్యాలతో అలరించారు. సాంప్రదాయ నృత్యాలతో గీతికలను ఆలపించారు.సమైక్యత, భారతీయత, సాంస్కృతిక వారసత్వాలను వారు చాటిచెప్పారు. డాక్టర్ చినిమిల్లి, పోలిశెట్టి శ్రీ రఘురామారావు,







ఎం. భ్రమరాంబ, ఎం.పి. జానకిరామ్, వై. రవి భార్గవ్, పి.వి. రవి ప్రసాద్, ఎ. తేజ, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎపివి అప్పారావు, కళాశాల డీన్ డాక్టర్ గంధం శ్రీరామకృష్ణ, బార్ అసోసియేషన్ సెక్రటరీ యర్రంశెట్టి ఫణి, ఎ.వో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల విస్తరణ పేరు తో పేదల గూళ్లు కొట్టొద్దు

భీమవరం మార్చి 7. ప్రభాతవార్త : రోడ్డు విస్తరణ పేరుతో పేదల ఇళ్లు తొలగించి వారి కడుపులు కొట్టొద్దని వారిని రోడ్డుమీదకు లాగొద్దని సీపీఐ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు స్థానిక ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతిలకు విజ్ఞప్తి చేశారు. గరగపర్రు రోడ్డు విస్తరణలో భాగంగా ఇళ్లు ఖాళీ చేయాలని మున్సిపల్ అధికారులు లంకపేటలోని సుమారు వంద కుటుంబాలకు ఆదేశాలిచ్చిన నేపథ్యంలో బాధితులు సిపిఐ నాయకత్వంలో మంగళవారం ఎమ్మెల్యే, జిల్లా కలెక్టరులకు వినతి పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల మాట్లాడుతూ ఎనభై ఏళ్లుగా నివాసం ఉంటున్న పేదలను రోడ్డు విస్తరణ పేరుతో ఖాళీ చేయమనడం దారుణమని విమర్శించారు. బాధితులకు అప్పటి నర్సాపురం సబ్ కలెక్టర్ ఎం.టి.కృష్ణబాబు ఇళ్ల పట్టాలిచ్చి గృహ నిర్మాణ శాఖ ద్వారా ఇళ్లు కట్టించి ఇచ్చారని గుర్తుచేశారు. అభివృద్ధి సాకుతో రోడ్డు విస్తరణ పేరు చెప్పి మొత్తం అందర్నీ ఖాళీ చేయమనడం దారుణమని తప్పని పరిస్దితి అయితే రోడ్డు విస్తరణ ఎక్కడ వరకు చేస్తారో అక్కడ వరకే నోటీసులు ఇవ్వాలని వారికి పక్కాగా నష్ట పరిహారం చెల్లించి ప్రభుత్వమే ఇళ్లు కట్టించి అప్పుడు తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. అట్లాగే బాధితుల పిల్లలు పెళ్లిళ్లు చేసుకుని వేరు వేరు కాపురాలు పెట్టుకుని జీవిస్తున్నారని వారు టిడ్కో ఇళ్లకు, జగనన్న కాలనీ ఇళ్లకు దరఖాస్తు చేసుకుంటే అప్పట్లో వారి దరఖాస్తులు తిరస్కరించారని వారికి కూడా పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఆయన కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ అధికారుల ఆదేశాలు పరిశీలించి న్యాయం చేస్తామని రోడ్డు విస్తరణ ఎక్కడ వరకు కావాలి ఎన్ని కుటుంబాలు నష్టపోతున్నారు తదితరాంశాలపై ప్రత్యామ్నాయం ఏమిటి అనేదానిపై బాధితులతో కూడా మాట్లాడి న్యాయం చేస్తామన్నారు. కలెక్టరేట్ వద్ద జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ బాధితులతో మాట్లాడుతూ బాధితులందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.సీతారాంప్రసాద్, జిల్లా సమితి సభ్యులు వై.వి.ఆనంద్, బాధితులు పత్తి శంకర్, యడ్ల పుష్పవతి,జ్యోతి, మైనం చంద్రకళ, కబీర్ పెద్ద సంఖ్యలో బాధితులు పాల్గొన్నారు.

## అమృత సరోవర్ క్రింద చెరువు చుట్టూ ట్రాక్ ల నిర్మాణం

తణుకు – ప్రభాత వార్త ::తణుకు ఎంపిడిఓ కార్యాలయం లో ఆజాదికా అమృత సరోవర్ కార్యక్రమం క్రింద నియోజక వర్గ స్థాయి సమావేశం గ్రామీణ నీటిసరఫరా శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు .అమృత సరోవర్ పథకం క్రింద మండలం లో 10 నుండి 15 చెరువులను అభివృద్ధి చేయాలని డి ఈ కోరారు . చెరువు చుట్టూ గల తుప్పలను తొలగించి ఉదయం ప్రజలు నడిచేలా నడక మార్గాన్ని నిర్మించాలని కోరారు .విశ్రాంతి కోసం దాతల సహకారంతో బెంచీలను ఏర్పాటు చేయాలన్నారు .చెరువుల అభివృద్ధికోసం ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేయించాలని 2 లక్షల వరకు ఖర్చు చేయవచ్చని అన్నారు .తణుకు ,ఇరగవరం , అత్తిలి ఎంపిడిఓ లు టిఎస్సెన్ మూర్తి,బి .కృష్ణ మోహన్ , వి ఎస్ ఎస్ రామారావు,విస్తరణాధికారులు , టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్ర ఫర్నిచర్ ధ్వంసం చేసిన దుండుగులు



తణుకు – ప్రభాత వార్త :తణుకు మండలం కొమరవరం రైతు భరోసా కేంద్రంలో సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు తలుపులు పగలగొట్టి లోపల ఫర్నిచర్ ను ధ్వంసం చేశారు. దీనిపై గ్రామీణ పోలీస్ స్టేషన్లో విలేజ్ ఆర్టికల్చర్ అసిస్టెంట్ అరుణ్ కుమార్ ఫిర్యాదు చేశారు.రూరల్ ఎస్ఐ కే.గురయ్య అద్వర్యం లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రేలంగి చిన్నారికి మంత్రి సహాయం



అత్తిలి – ప్రభాత వార్త ::తలసేమియా వ్యాధితో బాధపడుతున్నఇరగవరం మండలం, రేలంగి గ్రామానికి చెందిన చిన్నారి రాట్నాల జ్ఞానశ్రీకి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు 15 వేలు నగదు సహాయాన్ని అందచేశారు .నూతనంగా మంజూరైన ప్రభుత్వ ఫించన్ పదివేల తో పాటు మరో ఐదు వేల సొంత నగదును కలిపి మొత్తం పదిహేను వేల నగదును స్వయంగా మంత్రి వెంకట నాగేశ్వరరావు అందచేశారు .మండల వైసీపీ అధ్యక్షుడు కొప్పిశెట్టి దుర్గాప్రసాద్ , మండల వైసీపీ మహిళా అధ్యక్షురాలు మెట్ల కిరణ్మయి , గౌరవాధ్యక్షుడు వడ్డి మార్కండేయులు గ్రామ వైసీపీ అధ్యక్షుడు పులుపు అనిల్ కుమార్ యర్రంశెట్టి త్రిమూర్తులు మెట్ల దాడీ , తాతపూడి బోసు తదితరులు పాల్గొన్నారు.

## 175 వ రోజు అన్న కాంటీన్ అన్న సమారాధన

అత్తిలి –ప్రభాత వార్త ::తణుకు మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ గారి ఆధ్వర్యంలో అత్తిలి టిడిపి కార్యాలయం వద్ద కొనసాగుతున్న అన్న కాంటీన్ 175వ రోజు కు చేరుకుంది.అత్తిలికు చెందిన కొత్తపల్లి శేషగిరి తండ్రి రాజేంద్రప్రసాద్ జ్ఞాపకార్థం పేదలకు అన్నదానం జరిపారు. అత్తిలి మండల టిడిపి అధ్యక్షుడు ఆనాల ఆధినారాయణరావు, ఎ.ఎం.సి.మాజీ చైర్మన్ దాసం బాబ్జి,ఆల్తి సత్యనారాయణ,పూతినీడి శ్రీను,పోలిశెట్టి రంగారావు, కాసగాని హనుమంతరావు,మంగిన గణేష్, దానరి నాగరాజు,బోడపాటి సూర్యచంద్రరావు,కొరిపల్లి ప్రసాద్, బలుసు వెంకటేశ్వరావు,షేక్ మస్తాన్,చల్లా వెంకట రమణ,కసిరెడ్డి అప్పారావు,జయరాం,శీలబోయిన దామోదర్ పాల్గొన్నారు

## ఎన్సీడీ సర్వే నిర్వహిస్తున్న ఆశావర్కర్లు..



పెనుగొండ, మార్చి 7 ప్రభాత వార్త: నేషనల్ కమ్యూనికేబుల్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాంలో భాగంగా ఇంటింటా సర్వే కొనసాగుతోంది. యూపీహెచ్‌సీ సిబ్బంది పెనుగొండ పంచాయతీ పరిధిలోని చెరుకువాడ సచివాలయం 3వ వార్డు ఏరియాలోని వై. నారాయణస్వామి కాలనీ, జడ్పిహెచ్ స్కూల్ ఏరియా, అంబేద్కర్ కాలనీలో ఏఎన్ఎం జి. హేమలత ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటికి తిరిగి ఎన్సీడీ సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో వేలిముద్రలను సేకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు కే. అవలీల, కెవి.రమణ, జి.కృపావతి తదితరులు పాల్గొన్నారు

## ఎనిమిది టన్నుల పీడీఎస్ రైస్ స్వాధీనం



జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని మంగళవారం జంగారెడ్డిగూడెం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చింతలపూడి నుంచి కాకినాడ పోర్టుకు తరలిస్తుండగా లారీని అడ్డుకున్నారు. దీనిలో ఎనిమిది టన్నుల రేషన్ బియ్యం ఉన్నాయని, ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు జంగారెడ్డిగూడెం పోలీసులు తెలిపారు.

## కనకదుర్గమ్మ వారి ఉత్సవాలు ప్రారంభం



జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : బుట్టాయగూడెం మండలం రెడ్డిగణపవరంలో మంగళవారం కనకదుర్గమ్మ, అన్నపూర్ణ విశ్వేశ్వరస్వామి వార్లఆలయ 98వ వార్షికోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ వారిచే నూతన వస్త్రాలను స్వామి, అమ్మవార్లకు సమర్పించారు. కలశ స్థాపన, మండపారాధన, గోపూజ, ధ్వజారోహణ, అనంతరం అభిషేకాలు, అమ్మవార్లకు కుంకుమార్చనలు జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు.

## యువజన విభాగం అధ్యక్షులుగా కొక్కిరాల నియామకం



పెనుమంట్ర, మార్చి-07, ప్రభాతవార్త: జాతీయ చేనేత ఐక్యవేదిక ఆచంట నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులుగా కొక్కిరాల షణ్ముఖ వెంకట గణేష్ కుమార్ ను నియమించినట్లు జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు సుంకర చిన్న రెడ్డి బాబు, ఉపాధ్యక్షులు అల్లాడ సూర్య భాస్కర్ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత కార్మికుల పరిరక్షణ కోసం, వారి సంక్షేమం కోసం గణేష్ కుమార్ కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు వారు తెలిపారు. నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులుగా నియామకం పట్ల గణేష్ కుమార్ ను అభినందిస్తున్నట్లు వారు తెలిపారు.

## ప్రతి రంగంలో మహిళలు దూసుకుపోతున్నారు శాస్త్రవేత్త డా. శ్రీనివాస్



పెనుమంట్ర, మార్చి-07, ప్రభాతవార్త: మండలంలోని మారుటేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం మంగళవారం గోదావరి మండల సహా పరిశోధనా సంచాలకులు డా. శ్రీనివాస్ అధ్యక్షత ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు ప్రతి రంగంలో విజయం సాధిస్తూ దూసుకుపోతున్నారని తెలియజేశారు. ఉద్యోగం చేసే మహిళలు ఒకవైపు ఉద్యోగం చేస్తూ, మరోవైపు కుటుంబాన్ని నడిపిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని తెలియజేశారు. ప్రస్తుతం జరుగుతున్న అన్ని పోటీ పరీక్షలలో ఎక్కువగా మహిళలే ఉత్తీర్ణత సాధిస్తున్నారని, మహిళా సాధికారతకు ఇదే ఒక నిదర్శనం అని అన్నారు. ప్రధాన శాస్త్రవేత్త డా. ఎం.చారుమతి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో మహిళపై అకృత్యాలు ఎక్కువైపోయాయని, వీటిని అరికట్టవలసిన బాధ్యత సమాజంలోని ప్రతి పౌరిడి పైన ఉన్నదని తెలిపారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో పనిచేస్తున్న మహిళా శాస్త్రవేత్తలు కష్టపడి పనిచేస్తూ, మగవాళ్ళతో పోటీపడి పదోన్నతులు పొందాలని ఆకాంక్ష వ్యక్తం చేసారు. మరో మహిళా శాస్త్రవేత్త డా. వై.సునీత మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల రక్షణ కొరకు రూపొందించిన చట్టాలపై అవగాహన కల్పించుకొని తమని తాము రక్షించుకోవాలని తెలిపారు. అంతే కాక కుటుంబ ధర్మాన్ని నిర్వర్తించడం కూడా మహిళా యొక్క సామాజిక బాధ్యత అని తెలిపారు. ఇంకా ఇతర శాస్త్రవేత్తలు డా. కె. ఎం. దక్షిణామూర్తి, డా. ఎం. శ్రీనివాస్, డా డా.వై.సతీష్, డా. ఎన్.శ్రీనివాస రావు, డా. ఎ. ఆనంద్ కుమార్, డా. అనూష తదితరులు పాల్గొని మాట్లాడారు.

## ఘనంగా ఇంటర్ విద్యార్థుల వీడ్కోలు సమావేశం



జీలుగుమిల్లి, మార్చి-07, ప్రభాతవార్త: మండలంలోని బర్రింకలపాడు ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల బాలుర జూనియర్ కళాశాల సీనియర్ విద్యార్థుల వీడ్కోలు సభ కళాశాల ప్రిన్సిపల్ రామానాయుడు అధ్యక్షతన మంగళవారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా జీలుగుమిల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి వి రావు, బుట్టాయిగూడెం మండలం అంతర్వేది గూడెం గ్రామానికి చెందిన మల్లం సింహాచలం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు విద్యార్థులు భవిష్యత్తు వారి కెరీర్ గైడెన్స్ పై సూచనలు సలహాలు అందజేశారు. అనంతరం సిఐ బి.వి రావుచే ముఖ్య అతిథైన మల్లం సింహాచలం ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యాపకులు అందరూ హాజరు అయ్యారు. అంతకు ముందు కళాశాల విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అదేవిధంగా జూనియర్ విద్యార్థులు సీనియర్ విద్యార్థులకు పెన్నులు బహుకరించి వారి స్నేహాన్ని చాటి చెప్పుకున్నారు. ఇంటర్ సీనియర్ విద్యార్థులు కళాశాలకు ఫ్రిజ్జును బహుమానంగా అందజేశారు.

## సిఐటియు ఐద్వా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



దేవరపల్లి మార్చి 7 (ప్రభాతవార్త):సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని సిఐటియు మండల కార్యదర్శి ఎస్. భగత్ డిమాండ్ చేశారు. శ్రామిక మహిళా సమన్వయ కమిటీ,అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం( ఐద్వా) సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం దేవరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ%శీ% సిఐటియు మండల అధ్యక్షురాలు టి పి లక్ష్మి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ విజయలక్ష్మి ఆసుపత్రి ఏఎన్ఎం మాణిక్యం లు మాట్లాడుతూ నేటి మహిళ అన్ని రంగాల్లోనూ ముందుకు దూసుకు వెళుతుందని , సమాజ అభివృద్ధికి పురుషులకు దీటుగా మహిళలు ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. శ్రామిక రంగంలో పనిచేస్తున్న మహిళలకు సమాన వేతనం అమలు చేయాలని కోరారు. మహిళలపై దాడులు అత్యాచారాలు, హత్యలు నేటి సమాజంలో విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కఠినమైన మహిళా చట్టాలు ఎన్ని ఉన్నప్పటికీ మహిళలపై దాడులు అఘాయిత్యాలు ఆగట్లేదని అన్నారు. మహిళా సంఘం నాయకులు రహిత మాట్లాడుతూ గృహింసపై కోర్టులు ఎన్ని కఠినమైన తీర్పులు ఇచ్చినప్పటికీ వివక్షత మూలంగా నేటికీ మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. లింగ వివక్షత అనేది బాల్యం నుండే పెంచి పోషించబడుతుందని దీనిని అరికట్టాలని అన్నారు. స్త్రీ పురుషులు ఇద్దరు సమానం అనే భావనను పెంపొందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు ఉండవల్లి కృష్ణారావు, కె. రత్నాజీ, మధ్యాహ్న భోజన పథకం నాయకులు దిద్దిన మాణిక్యం, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు కె. ప్రసన్న, స్కూల్ స్వీపర్స్ గుంటూరు వరలక్ష్మి, దేవరపల్లి బాలోత్సవం సభ్యులు కె. సుభాష్ చంద్రబోస్, మహిళా సంఘం సీనియర్ నాయకులు ఉండవల్లి ప్రభావతి, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, స్కూల్స్ స్వీపర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగు ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకుల పాత్రే కీలకం




ప్రభాతవార్త-ఏలూరు : పశ్చిమ గోదావరి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర ఎంతో కీలకమైందని ఎన్నికల పరిశీలకులు, విద్యాశాఖ కమీషరు ఎస్.సురేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశ మందిరంలో పశ్చిమ గోదావరి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల విధులు నిర్వహించడానికి నియమించిన సూక్ష్మ పరిశీలకుల విధివిధాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మైక్రో అబ్జర్వర్లు, సంబంధిత అధికారులతో ఎన్నికల పరిశీలకులు, విద్యాశాఖ కమీషనర్ ఎస్. సురేష్ కుమార్, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అమలును నిశితంగా పరిశీలించాలన్నారు. అతిక్రమలు జరిగితే నివేదికలు ఇవ్వాలన్నారు. ఎన్నికల మైక్రో అబ్జర్వర్లు తమ నివేదికలను నేరుగా ఎన్నికల సంఘానికి పంపవలసియున్నందున బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలన్నారు. సూక్ష్మ పరిశీలకులు పోలింగ్ ప్రక్రియను పూర్తిగా అర్థం చేసుకోవాలని బ్యాలెట్ బాక్సు, బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సుకు వేసే సీళ్లు,పోలింగ్ ఏజెంట్స్ నియామకం, తదితర వివరాలను తెలుసుకోవాలన్నారు. పోలింగ్ బూత్ లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పనిచేయాలన్నారు. రిటర్నింగ్ అధికారి సమన్వయంతో పోలింగ్ ఏర్పాట్లను పర్యవేక్షించాలన్నారు. ఎదైనా సమస్యగానీ, సంఘటన గురించి చెప్పాలనుకుంటే నేరుగా తమకుగానీ, జిల్లా ఎన్నికల అధికారి వారికి గానీ తెలియజేయాలన్నారు. ప్రిసైడింగ్ అధికారి డైరీలో ఎన్నికల సంఘటన అంశాలు ఎప్పటికప్పుడు నమోదు చేయబడుతున్నాయా లేదా గమనించాలన్నారు. సీక్రేసీ ఆఫ్ బ్యాలెట్ ఖచ్చితంగా అమలు జరిగేలా మైక్రో అబ్జర్వర్లు పరిశీలన చేయాలన్నారు. ఫొటో ఓటర్ల జాబితా నకలు ఒకటి తమ దగ్గర అందుబాటులో ఉంచుకోవాలన్నారు. బ్యాలెట్ పేపరు, ఓటు నమోదుకు ఇచ్చిన స్కెచ్ పెన్నును ఓటరు తీసుకుంటున్నదీ లేనిదీ గమనించాలన్నారు. పోలింగ్ అనంతరం పోలింగ్ ముగిసిన సమయం నమోదు చేసుకోవడంతోపాటు బ్యాలెట్ బాక్సుకు వేసిన సీళ్లు పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి జాయింట్ కలెక్టర్ పి. అరుణ్ బాబు, పశ్చిమ గోదావరి జిల్లా ఇన్ చార్జి జాయింట్ కలెక్టర్ ఎం. సూర్యతేజ, ఏలూరు జిల్లా రెవిన్యూ అధికారి ఎఆర్ఓ ఎవిఎస్ఎస్ మూర్తి, ఏలూరు, భీమవరం, జంగారెడ్డిగూడెం, కొవ్వూరు ఆర్డిఓలు కె.పెంచల కిషోర్, డి. రాజు, డా. ఝాన్సీరాణి, మల్లిబాబు, జెడ్పి సిఇఓ కె.రవికుమార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎన్.బాలకృష్ణన్, ఏలూరు మున్సిపల్ కమీషనరు ఎస్. వెంకటకృష్ణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జివివి సత్యనారాయణ, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, డ్వామా పిడి డి.రాంబాబు, మైక్రో అబ్జర్వర్లు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్న మహిళలు : డిపిఆర్ఓ భవాని



ప్రభాతవార్త-ఏలూరు : మహిళలు పురుషులకన్నా మిన్నగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని జిల్లా సమాచార పౌర సంబంధాధికారి ఎస్.భవాణి అన్నారు. అంతర్జాతీయ స్థానిక జిల్లా సమాచార పౌర సంబంధాధికారి కార్యాలయంలో మంగళవారం మహిళాదినోత్సవం వేడుకలను కేక్ ను కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భవాని మాట్లాడుతూ సమాజంలో మహిళలు, పురుషులు సమానమేనన్నారు. ఆకాశంలో సగమైన మహిళలు అన్ని రంగాలలలోనూ పురుషులకన్నా మిన్నగా తమ ప్రతిభతో అవకాశాలు సాదించుకుంటున్నారని, అంతరిక్షం వరకు ఆకాశమే హద్దుగా మహిళలు అన్ని రంగాలలో దూసుకుపోతున్నారని, మహిళాభివృద్ధిలో ఇది శుభపరిణామమన్నారు. కుటుంబ వ్యవస్థలో లింగ వివక్ష రూపుమాపడం తల్లితండ్రుల నుండే ప్రారంభం కావాలన్నారు. వివక్షలేని సమాజం దిశగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. అభివృద్ధికి విద్యే ప్రధాన ఆయుధమన్నారు. ప్రతీ మహిళా తప్పనిసరిగా విద్యా వంతురాలు కావాలని, కుటుంబంలో ఒక మహిళా విద్యావంతురాలైతే ఆ మొత్తం కుటుంబం మొత్తం విద్యావంతులైనట్లేనన్నారు. ఆర్థిక స్వావలంబన దిశగా ప్రతీ మహిళా కృషిచేయాలని భవాని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాధికారి ఆర్.వివిఎస్.రామచంద్రరావు, డివిజనల్ పీఆర్ఓ సిహెచ్.దుర్గా ప్రసాద్, ఏవి ఎస్ సిహెచ్.రాంబాబు, డి.సౌరి ప్రసాద్, టి. బాబురావు, సంధ్యాకమల, ఎం.మల్లీశ్వరి, పి.శారద, రత్నం, రేష్మ మరియా, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి పోత్తూరి కి మాతృవియోగం శ్రద్ధాంజలి ఘటించిన మాజీ ఎమ్మెల్యే శివరామరాజు



ఉండి .మార్చ7. ప్రభాతవార్త : టిడిపి రాష్ట్ర కార్యదర్శి పోత్తూరి వెంకటేశ్వరరాజు మాతృమూర్తి పోత్తూరి సీతా కమలావతి మంగళవారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు .కమలావతి కి ఇద్దరు కుమారులు .పెద్ద కుమారుడు వెంకటేశ్వరరాజు. కమలావతి మరణంతో వెలివరు గ్రామంలో విషాద సాయిలు అలుముకున్నాయి .కమలావతి కల్మషం లేకుండా గ్రామస్తులతో అందరితోఆప్యాయంగా కలివిడిగా మాట్లాడేదని గుర్తు చేసుకుంటూ గ్రామస్తులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు .గ్రామంలోని పేదలకు కమలావతి ధన ,వస్తు ,రూపంలో సహాయ సహకారాలు అందిస్తూ ఉండేదని గుర్తు చేసుకున్నారు .ఆమె మరణం గ్రామస్తులకు తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు .ఉండి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వేటుకూరు వెంకట శివరామరాజు సీతా కమలావతి మరణ వార్త సమాచారం అందుకున్న శివరామరాజు ఆమె పార్ధీవ దేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించి సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేశారు .కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

## శ్రీ ఉమా భ్రమేశ్వర స్వామి కళ్యాణ్ మహోత్సవాలు



పెనుమంట్ర, మార్చి- 07, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు లోని శ్రీ ఉమ భ్రమేశ్వర స్వామి కళ్యాణ్ మహోత్సవాలు గత నాలుగు రోజులు నుండి అంగరంగ విభయంగా జరిగాయి. ఐదవ రోజు అయిన మంగళవారం స్వామి వారిని పుష్ప యాగ అలంకరణ చేసారు. అనంతరం స్వామి వారి భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమం అర్చకులు కొండవీటి సత్యకుమార్,దేవస్థానం అధికారి కర్రీ వెంకట బ్రహ్మ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.

## ఉండి ప్రభుత్వ పెట్రోల్ బంకులో కల్తీ పెట్రోల్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వినియోగదారులు



ఉండి. మార్చి7. ప్రభాతవార్త : మండల పరిధిలోని ఉండి భీమవరం జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న ప్రభుత్వ పెట్రోల్ బంకులో కల్తీ మైకిలీలు దర్శనమిస్తున్నాయి .ప్రభుత్వ నిర్వహణలో ఉండే పెట్రోల్ బంకులోనాణ్యమైన ,కల్తీ లేని పెట్రోలు విక్రయిస్తారని ఆశిస్తూ వెళ్లే వినియోగదారులకు నిరాసేఎదురవుతుంది .నిర్వహణలోపమోలేక సిబ్బంది చేతివాటమో తెలియదు గాని రూ 150పెట్రోలు ఒకవాహన వినియోగదారుడు కొనుగోలు చేస్తే దానిలో సుమారు 100 గ్రాములు పైబడి నీళ్లు కలిసి ఉండటంతో ఆ వినియోగదారుడు అవ్వక్కయ్యాడు.ఆ పెట్రోలు బాటిల్ను ప్రసారమాధ్యంలో పెట్టి ఉండి, భీమవరం జాతీయ రహదారిని అనుకుని ఉన్న ప్రభుత్వ పెట్రోల్ బంకు యాజమాన్య నిర్వహణ ,సిబ్బంది చేతివాటంపై అగ్గి మీద గుగ్గులు ఆ వాహన వినియోగదారుడు అయ్యాడు .వినియోగదారుడు ప్రభుత్వ పెట్రోల్ బంకులో నాణ్యమైన ,కల్తీ లేని పెట్రోల్ దొరుకుతుంది అని ఆశించి వస్తే కల్తీ పెట్రోల్ తో సిబ్బంది,యాజమాన్యం ,వాన వినియోగదారులను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .పెట్రోల్ వినియోగదారులను నిలువునాముంచే ఇలాంటి మోసపూరిత పెట్రోలు బంకులపై సంబంధిత అధికారులు ,ఉన్నత స్థాయి అధికారులు కఠిన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలనిపెట్రోల్ వినియోగదారులు కోరుకుంటున్నారు .

## వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు




వీరవాసరం, ప్రభాతవార్త, మార్చి 7: వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆర్ డబ్ల్యు ఎస్ డీఈ కే ధనరావు అన్నారు. మండలంలోని రాయకుదురు లో ఉన్న మంచినీటి చెరువును మంగళవారం ఆయన ప్రత్యేకంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా జలజీవన్ మిషన్ ఆధారంగా ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులను కేటాయించడం జరుగుతుందన్నారు. గ్రామం లో ఉన్న మంచినీటి చెరువుకు సంబంధించి గ్రామ పంచాయతీ తీర్మానం, గ్రామసభ ఆమోదం మేరకు మంచినీటి చెరువులో నీరు నింపడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాయకుదురు మంచినీటి చెరువు నిర్వహణపై వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేక సమీక్ష నిర్వహించి, విచారణ చేపట్టారు. సమావేశంలో భీమవరం ఆర్ డబ్ల్యు ఎస్ జేఈకనకరావు, గ్రామ సర్పంచ్ గెడ్డం భారతి, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, గెడ్డం భాస్కరరావు, చిలకపాటి సునీత, కార్యదర్శి దుర్గాప్రసాద్, విప్పర్తి రాధాకృష్ణ, పి పెద్దిరాజు, పి శివ నారాయణ, తదితరులు పాల్గొన్నారు..

## చోరీ ఛేదించిన అందరికీ ఆలయ కమిటీ అభినందనలు

పెనుమంట్ర, మార్చి-07, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం ఆఫీస్ లో జరిగిన దొంగతనం కేసులో దొంగను మరియు చోరి సొత్తును పట్టుకోవటంలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు దేవస్థానం ఆలయ కమిటీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. జిల్లా యస్.పి. యు.రవిప్రకాష్ కు, నరసాపురం డి.యస్.పి.కె.రవి మనోహరా చారి కు, పెనుగొండ సర్కిల్ ఇనస్పెక్టర్ జి.వి.వి.నాగేశ్వరరావు కు, పెనుమంట్ర యస్.ఐ బి.సురేంద్ర కుమార్ కు, ఐ.డి. పార్టీ పోలీస్ వారికి మరియు మీడియా, పాత్రికేయ మిత్రులకు దొంగ దొరకటంలో సహకరించిన ప్రతీ ఒక్కరికి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం కమిటి మార్టేరు తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ ఆలయ కమిటీ తెలిపింది.

## ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామికి శ్రీ పుష్పయాగోత్సవం




వీరవాసరం, ప్రభాతవార్త, మార్చి 8: మండలంలోని తోకలపూడి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో భాగంగా మంగళవారం స్వామివారికి శ్రీ పుష్ప యాగోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి ఆలయమంతా పచ్చిపూలతో కనుల పండుగ అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## జనన, మరణాల జారీలో ప్రజలకు తప్పని తిప్పలు

-ఆపరేటర్లు లేక వందల సంఖ్యలో నిలిచిన పత్రాలు

-ఆధిపత్య పోరులో నలిగిపోతున్న దరఖాస్తుదారులు

-ఏప్రిల్ నుండి సచివాలయంలోనే ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తామన్న కమిషనర్





**ప్రభాతవార్త-ఏలూరు** :ఏలూరు నగరపాలక సంస్థలో జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు జారీలో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో దరఖాస్తుదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితుల్లో గత కొన్ని రోజులుగా ఏలూరు కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో గల జనన, మరణ ధ్రువీకరణ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారంటే పరిస్థితి ఎలా ఉ ందో అర్థం చేసుకోవచ్చు. జనన లేదా మరణ ధ్రువీకరణ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు అధికారుల నుండి సరైన సమాధానం లభించకపోవడంతో తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిని సద్దుమణిగించాల్సిన సంబంధిత విభాగ అధికారులు సైతం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో దరఖాస్తుదారుల బాధలు వర్ణనాతీతం అని చెప్పొచ్చు. ఇప్పటివరకు నగరంలోని 50 డివిజన్ల పరిధిలో సుమారు 300కు పైబడే జనన మరణ మరియు పేరు మార్పు ధ్రువీకరణ పత్రాలు పెండింగ్లో ఉ న్నాయని చెబుతున్నారు. పారిశుధ్య విభాగానికి చెందిన ఔట్సోర్సింగ్ ఉ ద్యోగులను నగరపాలక సంస్థలోని వివిధ విభాగాల్లో నియమించారు. ఇందులో భాగంగానే జనన, మరణ ధ్రువీకరణ విభాగంలో పనిచేసేందుకు 4 ఆపరేటర్లు,2 అటెండర్లు సైతం కేటాయించి ఆపరేటర్లకు లాగిన్ లు ఇచ్చారు. అయితే పారిశుధ్య విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ అదనంగా 6000 రూపాయలు (ఆక్యుపేషన్ హెల్త్ బెనిఫిట్స్) వైద్య రాయితీలు సదుపాయం ఉ ండడంతో వాటిని తమకు కూడా వర్తింపజేయాలని పరిపాలన విభాగాల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కార్పొరేషన్ అధికారులను కోరారు. గత కొన్ని రోజులుగా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు సేవ చేయాల్సిన అధికారులు ఆధిపత్య పోరుతో తమ విధుల పట్ల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం ఎంతవరకు సబబని పలువురు దరఖాస్తుదారులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా కార్పొరేషన్ ఉన్నతాధికారులు స్పందించి ఇటువంటి పరిస్థితులు మరలా పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు. ఇదిలా ఉంటె పారిశుధ్య విభాగానికి వెనక్కి పంపిన వారిలో సుమారు 10 మందికి పైబడి ఇంకా కార్పొరేషన్ లోనే కొనసాగుతుండటం గమనార్హం.

**-ఏప్రిల్ నుండి సచివాలయాల్లోనే ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తాం : కమిషనర్**

ఈ ఏడాది ఏప్రిల్ నెల నుండి ఏలూరు నగరంలోని 69 సచివాలయాల్లోనే జనన మరణ ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు ఏలూరు నగరపాలక సంస్థ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ చెప్పారు. జనన మరణ ధ్రువీకరణ పత్రాల జారీలో చోటుచేసుకున్న జాప్యంపై మంగళవారం కమిషనర్ "ప్రభాతవార్త ప్రతినిధి"కి వివరణ ఇచ్చారు. జనన మరణ ధ్రువీకరణ పత్రాల జారీలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని డి-సెంట్రలైజ్ చేయడం జరిగిందన్నారు. దరఖాస్తురులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తక్షణమే పరిష్కరించి నిర్ణీత సమయంలో ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా ఏప్రిల్ నెల నుండి నగరంలోని సచివాలయాల్లోని జనన మరణ ధ్రువీకరణ పత్రాలు కోసం దరఖాస్తు చేసుకునే విధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు ఇప్పటికే వీటికి సంబంధించి సచివాలయ పారిశుధ్య కార్యదర్శులకు లాగిన్ ఇవ్వడం జరిగిందన్నారు. సచివాలయంలో దరఖాస్తు చేసుకున్న అనంతరం ఆన్లైన్ ద్వారా కార్పొరేషన్ కార్యాలయంలోని జనన, మరణ విభాగానికి చేరుతుందని వాటి పరిశీలన అనంతరం నిర్ణీత సమయంలో ధ్రువీకరణ పత్రం జారీ చేస్తామని వాటిని తిరిగి సచివాలయంలోనే పొందే అవకాశం కల్పిస్తామని కమిషనర్ వెంకటకృష్ణ స్పష్టం చేశారు.

## భారిగా జనసేన పార్టీలో చేరిక




గణపవరం మార్చి 7 ప్రభాతవార్త. : గణపవరం మండలం ముప్పార్తిపాడు గ్రామం నుంచి ఉంగుటూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి పత్సపట్ల ధర్మరాజు సమక్షంలో మంగళవారం తెలుగుదేశం,వైసిపి పార్టీ నుండి సుమారు 35 మంది జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి పవన్కళ్యాణ్ ఆశయాల కోసం పార్టీ చేరినట్లు ధర్మరాజు తెలియజేసారు.ఆయన మాట్లడుతూ రాబోయే 2024 ఎన్నికల్లో జనసేన పార్టీ విజయానికి కృషి చేయాలని అన్నారు.గ్రామ స్దాయిలో పార్టీ బలోపేతం చేయడానికి ప్రతి గ్రామ స్దాయి కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వంగ రఘు,చింతలపాటి బాసిరాజు,తోట పవన్,తానేటి జోగేశ్వరరావు,నాయుడు ప్రభాకర్,శీలబోయిన శ్రీనివాస్,కోమ్మాజు వెంకట్,కోల్లేపల్లి దుర్గాప్రసాదు,వడ్డి వెంకట్,మూప్పార్తిపాడు జనసేన కార్యకర్తలు పాల్గోన్నారు.

## మహిళా హక్కులపై అవగాహన పెంపోందించుకోవాలి.




గణపవరం మార్చి 7 ప్రభాతవార్త. : మహిళల రక్షణకోసం ఏర్పాటు చేసిన చట్టాలను అవగాహన చేసుకోని వాటి అమలుకోసం కృషి చేయాలని విశ్రాంత జిల్లా న్యామయూర్తి అడబాల లక్ష్మి పిలుపు నిచ్చారు.అంతర్జాతీయ మహిళ దినోత్సవన్ని గణపవరం చింతలపాటి సీతారామచంద్రవరప్రసాదమూర్తిరాజు డిగ్రీ కళాశాలలో మంగళవారం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా విశ్రాంత న్యాయమూర్తి అడబాల లక్ష్మి,పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం క్యాలిటీ కంట్రోల్ రాష్ట్రకోఆర్డినెటల్ కే విజయ,ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ ముఖ్య అతిథిలు హజరుఅయ్యారు.వారు మాట్లడుతూ మహిళల హక్కులకోసం జరిగిన ఎన్నో పోరాటాల పర్యవసాంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు.మహిళలు కేవలం అక్షరాస్యులయినంత మాత్రాన సరిపోదని వారు విద్యావంతులు కాలవలని, సమాజంలోని విభిన్న అంశాలను అవగాహన చేసుకోవాలని అన్నారు.ప్రపంచంలో శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎంతో పురగతి సాదించిన మహిళల పట్ల వివక్ష పోవడం లేదని అన్నారు.డిజిటల్ సాంకేతికతలో సైతం వ్యత్యాసాలు అసమానతలు కోనసాగుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్ డా.పి నిర్మలకుమారి,వైస్ ప్రిన్సిపాల్ పి మధురాజు,డా.కె స్వరూపారాణి,డా.టి అక్కిరాజు,డా.చైతన్య,డివివి చినతస్యనారాయణ అధ్యాపక సిబ్బంది విద్యార్థులు పాల్గోన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి దాతలు సహాకారం అవసరం.



గణపవరం మార్చి 7 ప్రభాతవార్త. : దాతల సహాకారం అందిస్తే ప్రభుత్వం పాఠశాలలు అభివృద్ధి పధంలో వ యని స్తా యని గణపవరం మండల విద్యాశాఖాధికారి పి.శేషు అన్నారు.మంగళవారం గణపవరం మండలం కాశాపాడు నెంబర్ 2 పాఠశాలలో దాత సహకారంతో పటు అభివృద్ధి కార్యక్రమంలు నిర్వహించారు.పాఠశాల విద్యాకమిటి చైర్మన్ కాళిదాసు మేరి కమల ఆర్థికసాయంతో కోంత మంది దాతలు సహకారంతో కంప్యూటర్ ప్రింటర్ పాఠశాలకు బహుకరించారు.ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం టిఎస్వి రంగనాయకులు చల్లా కృష్ణ,జి దుర్గాప్రసాదు తదితరులు పాల్గోన్నారు.

## పిచ్చికుక్క సంచరిస్తుంది ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



కొయ్యలగూడెం, మార్చి-07, ప్రభాతవార్త: కొయ్యలగూడెం రేపల్లెవాడ, అంకాల గూడెం మరియు తదితర ప్రాంతాల ప్రజలకు పరింపూడి పంచాయతీ వారి విజ్ఞప్తి! పిచ్చికుక్క కరిచిన వాళ్ళు సుమారు 20 మంది గవర్నమెంట్ హాస్పిటల్ కి వచ్చి వైద్యం చేయించుకున్నారని ఆసుపత్రి సిబ్బంది తెలియజేశారు. కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చిన్న పిల్లల్ని బయటకు రానివద్దని పంచాయతీ తెలిపింది.

# సల్మాన్ మూవీలో మెగా పవర్‌స్టార్



టాలీవుడ్ స్టార్‌హీరో సల్మాన్‌ఖాన్ హీరోగా, పూజాహెగ్డే హీరోయిన్‌గా 'కిసీ కా భాయ్ కిసీ కా జాన్' అనే సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. తెలుగులో పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ హీరోగా నటించిన కాటమ రాయుడు సినిమాకు ఇది హిందీ రీమేక్ అనే టాక్ విన్పిస్తోంది.. ఇపుడు అదేసినిమాను హిందీలో సల్మాన్‌ఖాన్ ఫిలింస్‌బ్యానర్‌పై సల్మాన్ స్వయంగా నిర్మిస్తూ హీరోగానటిస్తున్నారు. ఫర్హాద్ సమీ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈసినిమాలో వెంకటేష్ కీలకపాత్రలో కన్పించనున్నారు. ఏప్రిల్4న విడుదల కానున్న ఈచిత్రానికి సంబంధించి ఒక వార్త తెరపైకొచ్చింది.. ఈసినిమాలో రామ్‌చరణ్ కన్పించనున్నారు. ఇదిలా ఉండగా, సల్మాన్‌ఖాన్ కూడ మెగాస్టార్ చిరంజీవి 'గాడ్‌ఫాదర్' చిత్రంలో ఆయన ముఖ్యఅనుచరుడి పాత్రలో కన్పించారు. గాడ్‌ఫాదర్ సినిమా సూపర్‌హిట్ అయిన సమయంలో రామ్‌చరణ్ కూడ తన రుణం తీర్చుకుంటానంటూ అప్పట్లో సల్మాన్‌కు మాటిచ్చారు. ఈ తరుణంలోనే సల్మాన్ సినిమాలో రామ్‌చరణ్ ఒకస్పెషల్ సాంగ్‌లో కన్పించబోతున్నట్టు సమాచారం..

# సందడిచేసిన రానా నాయుడు యూనిట్

బాబాయ్ అబ్బాయ్ వెంకటేష్ రానా తండ్రీకొడుకులుగా తొలిసారి కలిసి నటిస్తున్న క్రేజీ ప్రాజెక్టు 'రానా నాయుడు' ఇందులో వెంకటేష్ నాగ నాయుడు, రానా రానా నాయుడు పాత్రల్లో నటిస్తున్నారు. సుందర్ ఆరోన్ లోకోమోటివ్ గ్లోబల్ నిర్మించగా, కరణ్ అన్షుమాన్ , సువర్ణ్ ఎస్.వర్మ దర్శకత్వం వహిస్తున్నారు.. ఇప్పటికే ఈప్రాజెక్టుపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. మార్చి 10న రానా నాయుడు నెట్‌ఫ్లిక్స్‌లో ప్రీమియర్ కానున్న నేపథ్యంలో హైదరాబాద్‌లో యూనిట్




మీడియాతో మాట్లాడింది.. వెంకటేష్ మాట్లాడుతూ, ట్రైలర్‌కు అద్భుతమైన స్పందన వచ్చిందన్నారు. ఇప్పటి వరకు మమ్మల్ని ఆదరించిన మా అభిమానులకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు అని అన్నారు.. రానా నాయుడు నాకు కొత్త ప్రపంచం అన్నారు. ఇది నా మొదటి లాంగ్ ఫార్మాట్ ప్రాజెక్టు అన్నారు. చాలా విషయాలు నేర్చుకున్నానని అన్నారు.. ఎంతో ప్రతిభగల రానాతో స్క్రీన్ పంచుకోవటం హైలెట్ అన్నారు. మేం ఈసిరీస్‌లో ఇలా కలిసిపనిచేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో రానా దగ్గుబాటి మాట్లాడారు. ఈ సిరీస్ హిందీ, తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో మార్చి 10 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులోకి రానుందని తెలిపారు.



న్యూఈవెంట్ లుక్ : డబ్ల్యుపిఎల్ ప్రారంభ వేడుకలో కృతికర్బంద, కియారా అద్వానీ

# రియల్ ఫైటర్

హీరోయిన్ హంసానందిని ..మహిళా దినోత్సవం సందర్భంగా బ్రెస్ట్‌క్యాన్సర్‌తో తనుచేసిన స్ఫూర్తిదాయకమైన పోరాటాన్ని ప్రయాణాన్ని పంచుకున్నారు.. లాక్‌డౌన్ తర్వాత తన సినిమా షూటింగ్‌ను తిరిగి ప్రారంభించిన సమయంలో 2020 జూలైలో తనకు గ్రేడ్3 కార్సినోమా ఉన్నట్టు నిర్ధారణ అయ్యిందని చెప్పారు.. ఆమె తల్లి కూడ 18 ఏళ్లక్రితం రొమ్ము క్యాన్సర్‌తో పోరాడారు.అయితే దురదృష్టవ శాత్తూ ఓడిపోయారు. రోగనిర్ధారణ తర్వాత భయం, గందరగోళం, ఆందోళన ఆవహిం చాయని గతాన్ని గుర్తుచేసుకున్నారు. వరుస స్కాన్లు, పరీక్షల తర్వాత ఆమె ధైర్యంగా శస్త్రచికిత్స చేయించుకుని ట్యూమర్ ను తొలగించారు. క్యాన్సర్ వ్యాప్తిని అరికట్టటానికి అవసరమైన 16 సైకిల్స్ కిమోథెరపీని కూడ ధైర్యంగా ఎదుర్కొన్నారు..కష్టకాలం ముగిసిందని భావిస్తున్న సమయంలో ఆమెకు బిఆర్‌సిఎ1 (వంశపారంపర్య రొమ్ము క్యాన్సర్) పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది.. దీని అర్థం ఆమెజీవిత కాలంలో మరో రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం దాదాపు 70శాతం ఉందని తెలిసింది.. ఈ రిస్క్‌ను ఎదుర్కోవటానికి ఏకైక మార్గమైన ఇంటన్సివ్ ఇన్వాసివ్ ప్రొఫిలాక్టిక్ సర్జరీని ఆమె గత ఏడాది చేయించుకున్నారు. కఠినమైన చికిత్సలు, సవాలుతోకూడిన రోగనిర్ధారణ ఉన్నప్పటికీ వ్యాధి తనజీవితాన్ని నిర్దేశించకూడదని, చిరునవ్వుతో పోరాడుతూ, తిరిగి తెరపైకి రావాలని, ఇతరులకు అవగాహన కల్పించటానికి స్ఫూర్తిని నింపేలా తన కథను చెప్పాలని హంసానందిని తనకు తానుగా వాగ్దానం చేసుకున్నారు. ఆమె రోగనిర్ధారణ చేసి ఏడాదిన్నర అయ్యింది. ఆమె తనవాగ్దానాలకు కట్టుబడి ఉన్నారు. ముందస్తు రోగనిర్ధారణ, సమర్థులైన వైద్యులు సహాయక నెట్‌వర్క్ , ఆమె కుటుంబం సానుకూల మనస్తత్వం వలన తిరిగి ఆరోగ్యకరమైన స్థితికి వచ్చానని చెప్పారామె.. గత ఏడాది నవంబర్‌లో సినిమా షూటింగ్ కోసంమళ్లీ సెట్‌లోకి అడుగుపెట్టారు.. ఆమె చేతిలో చాలాప్రాజెక్టులు ఉన్నాయి.. త్వరలో బిగ్‌స్క్రీన్ పైకి రావాలని ఎదురుచూ స్తున్నారామె. ట్రీట్మెంట్ తర్వాత సెట్స్‌లో తన అనుభవం గురించి అడిగినపుడు ఆమె ఇలా అన్నారు. కెమెరా ముందు నేను ఎపుడూ లైఫ్లీగా ఫీలవలేదు.. సెట్స్‌పైకి రావటం గొప్ప ఉత్సాహాన్నిస్తుంది.. నేను ఇంతకు మునుపుకంటే బలంగా, మరింత శక్తివంతంగా ఉన్నాను...' అని అన్నారామె. కాగా ఈ భయంకర వ్యాధికి వ్యతిరేకంగా హంసాచేసిన సాహసోపేతమైన పోరాటం ఆమెకు అభిమానులు, సహచరులు , సెట్‌లో వారియర్, ఫైటర్ అనే మారుపేర్లను సంపాదించిపెట్టాయి.. సెల్ఫ్ చెకప్‌లు, రెగ్యులర్ మమోగ్రఫీ, జన్యు పరీక్షల ద్వారా ముందస్తు రోగనిర్ధారణ గురించి ఇతరులకు అవగాహన కల్పించటానికి తనను తాను అంకితం చేసుకోవాలని హంసానందిని నిర్ణయించుకున్నారు..

కెమెరా ముందు నేను ఎపుడూ లోఫ్లీగా ఫీలవలేదు.. సెట్స్‌పైకి రావటం గొప్ప ఉత్సాహాన్నిస్తుంది.. నేను ఇంతకు మునుపుకంటే బలంగా, మరింత శక్తివంతంగా ఉన్నాను...'



నేను జీవించి ఉన్నందుకు విశ్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. నా కీమోథెరపీ సమయంలో నేను ప్రతి క్షణాన్ని నా చివరిదాకా జీవిస్తానని, మెరుగైన స్థితి కోసం ప్రయత్నిస్తానని నాకు నేను ప్రామిస్ చేసుకున్నాను..' దానికి తగ్గట్టుగానే రొమ్ము క్యాన్సర్ బారిన పడి మరణించిన నా తల్లిపేరు మీద 'యామినీ క్యాన్సర్ ఫౌండేషన్'ను నెలకొల్పుతున్నానని చెప్పటానికి సంతోషిస్తున్నాను..

# సుధీర్‌బాబు విభిన్న లుక్స్



నైట్రోస్టార్ సుధీర్‌బాబు వరుస సర్‌ప్రైజ్‌లతో వస్తున్నారు. శ్రీవెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పిపై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్మోహన్‌రావు నిర్మించిన, నటుడు, దర్శకుడు హర్షవర్ధన్ దర్శకత్వం వహించిన మామా మశ్చీంద్రలో సుధీర్‌బాబు మూడు విభిన్న లుక్స్‌లో కన్పించనున్నారు.. ఊబకాయం ఉన్న దుర్గ, ఓల్డ్ డాన్ పరశురామ్, క్యారెక్టర్ పోస్టర్లకు మంచి స్పందన వచ్చిది. డిజె క్యారెక్టర్ పోస్టర్‌ను విడుదల చేయటం ద్వారా మూడవ సర్‌ప్రైజ్‌తో వచ్చారు.. టీషర్ట్, రిప్డ్ జీన్స్ ధరించి హెడ్‌సెట్‌తో పూర్తిగా పారవశ్యలోకన్పిస్తున్నారు. మొదటి రెండు గెటప్‌ల్లో డీగ్లామ్ లుక్స్ లో కన్పించగా, మూడో లుక్‌లో డీజేగా తన రిథమ్‌తో మనసుల్ని దోచుకునేలా కన్పించారు.. తెలుగు, హిందీ భాషల్లో రూపొందుతునన ఈ ద్విభాషా చిత్రాన్ని సృష్టిసెల్యూ లాయిడ్ పోసాలి నారంగ్, సృష్టి సమర్పిస్తున్నారు. వినూత్నమైనకాన్సెప్ట్‌తోయాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందు తున్న ఈచిత్రం లో కొంతమంది ప్రముఖ నటీనటులు నటించారు. చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు.

# 'కుటుంబ సమేతంగా చూడాల్సిన సినిమా'

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ రూపొందిన చిత్రం బలగం.. ప్రియదర్శి, కావ్యా కల్యాణ్‌రామ్, సుధీకర్‌రెడ్డి, జయరామ్, మురళీధర్ తదితరులు ప్రధానపాత్రల్లో నటించారు. దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వేణు ఎల్దండి దర్శకత్వంలో హర్షిత్, హన్షిత నిర్మించారు. ఈనెల 3న ఈచిత్రం థియేటర్లలో విడుదలైంది.. హిట్ టాక్ అందుకుంది.. ఈసందర్భంగా తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివావాసయాదవ్ ఈచిత్రాన్ని వీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈసినిమాలో కమెడియన్‌గా మెప్పించటమే కాకుండా పలు టివి షోస్‌లో నటించి ఆకుట్టకున్న వేణు



గారు బలగం సినిమాతో దర్శకుడిగా మారారని అన్నారు. దిల్‌రాజుగారు ఎపుడూ మంచి చిత్రాలను అందించాలని ఆలోచిస్తుంటారని పేర్కొన్నారు ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో ఈసినిమాలో గ్రామస్తులు మనసంస్కృతులను ఇప్పటికీ పాటిస్తున్నారని అన్నారు. గ్రామాల్లో ఏం జరుగుతాయనే కథాంశాన్ని ఆధారంగా చేసుకుని ఈసినిమాను అద్భుతంగా చిత్రీకరించారని అభినందించారు. తెలంగాణ ప్రజలు, తెలుగు రపజలు ఈసినిమాను ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రమన్నారు.

# 'జస్ట్ ఏ మినిట్' మోషన్ పోస్టర్‌కు స్పందన



రెడ్ స్వాన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో కార్తీక్ ధర్మపురి సహకారంతో పూర్ణస్ యస్వంత్ దర్శకత్వం వహిస్తున్నచిత్రం 'జస్ట్ ఏ మినిట్'.. అర్షద్ తస్వీర్ స్టోరీ, సీ క్రన్‌ప్లే అందిస్తున్నారు.. ఈసినిమాకు అభిషేక్‌రెడ్డి పచ్చిపాలా, నాజియా, జబర్దస్త్ ఫణి నటిస్తున్నారు.. ఏడు చాపల కథ సినిమాతో మంచి గుర్తింపు పొందిన అభిషేక్ రెడ్డి ఇప్పటికే వాక్చాతుర్యంతో జెన్యూన్ స్టార్‌గా ప్రేక్షకాదరణ పొందారు. ఈచిత్రం క్లీన్ కామెడీ కంటెంట్‌తో మళ్లీ మన ముందుకు రానున్నారు.. ప్రేక్షకులు బాగా ఆదరించిన బులెట్ బండి సాంగ్ సంగీత దర్శకుడు ఎస్‌కె బాజీ ఈచిత్రానికి సంగీత దర్శకత్వం వహిస్తు న్నారు.. షూటింగ్ పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో ఉంది..

# ప్రేక్షకుల అభిమానాన్ని సంపాదించుకున్నా:

ఎంఎం శ్రీలేఖ.. ఆ పేరు వినగానే సంగీత ప్రియుల మనసు పులకించి పోతుంది.. తను పాడే చక్కని పాటలతో సంగీత ప్రేమికుల మనసు గెలుచుకుంది..తన 9వ ఏట నే పద్యగానం చేసి ఆతర్వాత 12 సంవత్సరాల వయసులో 1994లో దాసరి నారాయణరావు దర్శకత్వంలో వచ్చిన నాన్నగారు చిత్రంతో సంగీత దర్శకురాలిగా పరిచయం అయ్యింది. తన జర్నీలో సురేష్ ప్రొడక్షన్స్‌లో వచ్చిన తాజ్‌మహల్ మూవీ తనకు మంచి పేరు తెచ్చిపెట్టింది.. ఆ తర్వాత ఒక్క సురేష్ ప్రొడక్షన్స్‌లోనే అత్యధికంగా 13 మ్యాజికల్ హిట్ సినిమాలను సంగీతం అందించటం జరిగింది.. రీసెంట్‌గా వచ్చిన హిట్ 2లో ఎంఎం శ్రీలేఖ సంగీతం అందించిన ఉరికే ఉరికే అనే రొమాంటిక్ సాంగ్‌కు సిద్‌శ్రీరామ్ అద్భుతమైన గొంతుతో పాడి ప్రేక్షకులను మైమరపింపజేశారు... ఇలా ఇప్పటి వరకు తను 5 భాషల్లో 80 సినిమాలకుపైగా సంగీతం అందించిన ఏకైక




మహిళా సంగీత దర్శకురాలు అని బుక్ ఆఫ్ స్టేట్ రికార్డు పేర్కొంది.. ఇప్ప టికే 25 సంవత్సరాలు పూర్తిచేసుకుంది.. ఈసందర్భంగా నైజీరియా, యుఎస్ఎ,, కెనడా, సింగపూర్, మలేసియా, హాంగ్‌కాంగ్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ జర్మనీ, ఫ్రాన్స్, స్వీడెన్ మొదలగు 25 దేశాల్లో 25 సింగర్స్‌తో ఈనెల 17 నుంచి వరల్డ్ మ్యూజిక్ టూర్ ప్రోగ్రామ్ స్టార్ చేయనున్నారు. అయితే గత నెలలోనే దర్శకుడు రాజమౌళి శ్రీలేఖ వరల్డ్ టూర్ పోస్టర్‌ను విడుదల ఏశారు.. ఈనెల 17న బయలుదేరుతున్న సందర్భంగా హైదరాబాద్‌లోని ఎఫ్‌ఎన్‌సిసి కల్చరల్ సెంటర్‌లో సెలబ్రేషన్స్ జరిపారు.. ముఖ్యఅతిథిగా తెలంగాణ హైకోర్టు జడ్జి జస్టిస్ నంద, ప్రముఖ దర్శకుడు విజయేంద్రప్రసాద్ , కమెడియన్ ఆలీ, భాస్కరభట్ల, లక్ష్మీభూపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంఎం శ్రీలేఖ మాట్లాడారు.. నా 12 ఏళ్ల సెలబ్రేషన్స్ కార్యక్రమానికి వచ్చిన పెద్దలందరికీ ధన్యవాదాలు అన్నారు. నేను ఇంత సక్సెస్‌ఫుల్‌గా ఉన్నానంటే కారణం తల్లిదండ్రులు, మా చిన్నాన్న విజయేంద్రప్రసాద్, డాక్టర్ రామకృష్ణగార్లే ముఖ్యకారణం అన్నారు.. ఈ ప్రయాణంలో నన్ను ఆదరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. నాకు తోడుగా ఉన్న నా మ్యూజిషన్స్, సింగర్స్, లిరిక్ రైటర్స్ అందరి కష్టం ఉందన్నారు. వారికి కృతజ్ఞతలు అని అన్నారు. దాసరిగారు, రామానాయుడుగారు,ముప్పలనేని శివ, చంద్రమహేష్ గార్లు అవకాశం ఇవ్వటం వల్లే నా జర్నీ విజయవంతంగా సాగుతోందన్నారు.. తన ద్వారా చంద్రబోస్‌గారు ఇండస్ట్రీకి పరిచయం అవ్వటం, తనిపుడు ఆస్కార్ లెవల్లో మంచి గుర్తింపు సాధించటం చాలా హ్యాపీగా ఉందన్నారు. అయితే అందరూ అనుకున్నట్టు నా ప్రయాణం సాఫీగా సాగలేదని, అందరిలాగే నేను ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నానని అన్నారు. నేను ఇప్పటి వరకు డబ్బుల కోసం ఆస్తులు, కూడబెట్టటం కోసం పనిచేయలేదని, నా ఆత్మ సంతృప్తి కోసమే పనిచేశానని అన్నారు.. కొన్ని సందర్భాల్లో నా సొంత డబ్బులు పెట్టి అవసరమైన మేరకు ఎక్విప్‌మెంట్ కొన్నానని అన్నారు. ఇప్పటిఏ నేను రెంటెడ్ హౌస్‌లోనే ఉన్నానని అన్నారు.అంటే మీరు అర్థం చేసుకోవచ్చని అన్నారు. అయితేనేను ఆస్తులు సంపాదించకపోయినా నా పాటలతో ప్రేక్షకుల అభిమానాన్ని సంపాదించుకున్నందుకు సంతోషంగా ఉందన్నారు.

# కవ్వించే కన్నెపిల్ల...



హీరో కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటించిన సినిమా 'బెదురులంక-2012'... లౌక్య ఎంటర్‌టైన్ మెంట్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం3గా రవీంద్ర బెనర్జీ, ముప్పానేని నిర్మిస్తున్నారు.. ఈ చిత్రానికి యువరాజ్ సమర్పకులు.. క్లాక్స్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఇందులో కార్తికేయ సరసన 'డీజే టిల్లు' ఫేం నేహాశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రం నుంచి మంగళవారం 'వెన్నెల్లో ఆడపిల్ల,, కవ్వించే కనె న్నపిల్ల.. అనే సాంగ్‌ను విడుదల చేశారు.. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రంలో కార్తికేయ-నేహాశెట్టిల కెమిస్ట్రీ చాలా అందంగా ఉంది.. ప్రేమికుల మధ్య రొమాంటిక్ మూమెంట్స్, ఫీలింగ్స్ చక్కగా ఆవిష్కరించారు.. చిత్ర నిర్మాత బెన్నీ మాట్లాడారు. మణిశర్మగారు అద్భుతమైన సంగీతం అందించారని పేర్కొన్నారు. ప్రేమ కథలోని కీలకమైన సందర్భంలో ఈపాట వసుత ఒదని మేకర్స్ తెలిపారు. ఇది హిలేరియస్ ఎంటర్ టైనర్ గా మేకర్స్ తెలిపారు.. నిర్మాణానంతర కార్యక్రమాలు చివరి దశలో ఉన్నాయి. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తామని అన్నారు.

# మిలిటరీ ఔట్‌ఫిట్‌లో వరుణ్‌తేజ్ లుక్

మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ యాక్షన్ మోడ్‌లోకి వచ్చేశారు. ఆయన నటిస్తున్న గాండీవదారి అర్జున సినిమా కొత్త షెడ్యూల్ యుఎస్‌లోజరుగుతోంది.. గరుడవేగ ఫేం స్టైలిష్ ఫిల్మ్‌మేకర్ ప్రవీణ్ సత్తారు దర్శకత్వం వహిస్తున్నారు.. ఇటీవల మేకర్స్ విడుదల చేసిన స్టైకింగ్ గ్లింప్స్‌కు, టైటిల్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఈసినిమాపై అంచనాలు పెరిగాయి.. అక్టోబర్ నుంచి శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది.. ఇటీవల యూరోపియన్ కంట్రీస్‌లో భారీ షెడ్యూల్స్‌ను పూర్తిచేశారు. యాక్షన్ సీక్వెన్స్ కోసం ఫారిన్ టెక్నీషియన్లు పనిచేస్తున్నారు. యుఎస్‌ఏలోని మునోరిలో పిక్చర్ స్క్వేర్ లొకేషన్లలో కొత్త షెడ్యూల్‌ను ప్రారంభించారు.. ఈ షెడ్యూల్‌లో అత్యంత భారీ యాక్షన్



ఎపిసోడ్స్‌ను తెరకెక్కిస్తున్నారు.. అద్భుతమైన ప్రొడక్షన్ వాల్యూస్‌తో రూపొందిస్తున్నారు. బివిఎస్‌ఎన్ ప్రసాద్, బాపినీడు, ఎస్వీసీసీ పతాకంపై తెరకెక్కుతోంది.. వరుణ్‌తేజ్ ఈచిత్రంలో సెక్యూరిటీ ఆఫీసర్‌గా నటిస్తున్నారు. అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల నుంచి ప్రజలను అతను ఎలా కాపాడాడు అతని స్ట్రాటజీస్ ఏంటి.. అనేది ఆసక్తికరంగా మారాయి. వరుణ్‌తేజ్ కెరీర్‌లోనే అత్యంత భారీ చిత్రమిది.. మిలిటరీ ఔట్‌ఫిట్‌లో వరుణ్‌తేజ్ లుక్ చూసినవారు అద్భుతంగా ఉందని ప్రశంసిస్తున్నారు. త్వరలో మరిన్ని వివరాలు తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# 'లాల్ సలాం' రెగ్యులర్ షూటింగ్



పాన్ ఇండియా ఆశ్చర్యపోయేలా భారీ బడ్జెట్ విజువల్ వండర్స్ చిత్రాలే కాదు. వెరైటీ కంటెంట్ చిత్రాలను ప్రేక్షకులకు అందించటానికి ఎపుడూ ఆసక్తి చూపించే నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్.. ఇపుడు ఐశ్వర్య రజనీకాంత్ దర్శకత్వంలో లాల్ సలాం అనే చిత్రాన్ని రూపొందిస్తోంది.. ఇటీవల పూజా కార్యక్రమాలను పూర్తిచేసుకున్న ఈసినిమా రెగ్యులర్ షూటింగ్ హోలీ సందర్భంగా సోమవారం ప్రారంభమైంది.. విష్ణు విశాల్, విక్రాంత్ హీరోలుగానటిస్తున్నారు.. ఈ చిత్రంలో సూపర్‌స్టార్ రజనీకాంత్ కీలకపాత్రలో కన్పించబోతున్నారు.. లైకా ప్రతినిధులు మాట్లాడుతూ, విభిన్న మైన చిత్రాలకు లైకా ఎపుడూ ఆదరణ ఇస్తుందన్నారు. అందులో భాగంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నామన్నారు.. ఇందులో ఓ పవర్‌ఫుల్ పాత్ర ఉందని దాన్ని చేయటానికి సూపర్ స్టార్ రజనీకాంత్‌గారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారన్నారు. ఈచిత్రానికి ఆస్కార్ అవార్డు గ్రహీత ఎఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారని తెలిపారు.

# 'కన్యాకుమారి'తో వస్తున్న దామోదర

ఆనంద్ దేవరకొండ హీరోగా గతంలో పుష్పక విమానం అనేఫుల్ లెంగ్త్ థ్రిల్లింగ్ ఎంటర్‌టైనర్ తీసి ఆకట్టుకున్న దర్శకుడు దామోదర మొదటి సినిమాతోనే విషయం ఉన్నవాడిగా గుర్తింపు తెచ్చుకు న్నారు.. ఈసారి విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌తో రాబోతున్నారు.. దామోదర స్వీయదర్శకత్వంలో ర్యాడికల్ పిక్చర్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈచిత్రానికి కన్యా కుమారి అనే టైటిల్‌ను ఫిక్స్ చేసి ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు.. ఈ పోస్టర్ ఆకట్టుకుం టోంది.. పుష్పక విమానంలో హీరోయిన్‌గా నటించిన గీతా శైనీ, శ్రీచరణ్ రాచకొండ జంటగా నటిస్తున్నారు.. మొదటి చిత్రాన్ని తెలంగాణ ప్రాంతం నేపథ్యంలో చూపించిన దామోదర ఈ కథను శ్రీకాకుళం నేపథ్యంలో గ్రామీణ ప్రేమకథగా తెరకెక్కిస్తున్నారు.. ప్రస్తుతం చివరి షెడ్యూల్ చిత్రీకరణ జరుపు కుంటున్న ఈచిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.



# ఆ టోల్‌ప్లాజాలో అందరూ మహిళలే..

టోల్ ప్లాజా దగ్గర రద్దీ ఎంతగా ఉంటుందో తెలుసుగా! అక్కడ పని చేసేవారు ఏ మాత్రం వేగం తగ్గించినా వాహనాల క్యూ అంతకంతకూ పెరుగుతూనే ఉంటుంది. అలాంటి చోట్ల అమ్మాయిలు పనిచేయడం ఎప్పుడైనా చూశారా? తిరుపతి జిల్లాలోని గాదంకి టోల్‌ప్లాజాకి వెళ్తే ఇటువంటి దృశ్యమే కనిపిస్తుంది.
పూతలపట్టు నాయుడు పేట జాతీయ రహదారిపై సి.మల్లవరం నుంచి కుక్కలపల్లి వరకు నిర్మించిన ఆరు వరసల రహదారికి గాదంకి సమీపంలో టోల్‌ప్లాజాను ఏర్పాటు చేశారు. ఇక్కడ 10 కౌంటర్లు ఉంటాయి. వీటిలో 11 మంది మహిళలు టోల్ వసూలు చేస్తుండగా





వారిలో ఎవరికైనా ఇబ్బంది కలిగినపుడు ఆ స్థానంలో విదులు నిర్వహించేందుకు మరో ముగ్గురు అందు బాటులో ఉంటున్నారు. పాకాల, చంద్రగిరి మండలాలకు చెందిన 11 మంది మహిళలు ఏడాదిగా విధులు నిర్వహిస్తున్నారు. వాహనాలకు ఏర్పాటు చేసిన ఫాస్టాగ్‌ను స్కాన్ చేసి శరవేగంగా టోల్ వసూలు చేయడం. ఈ మహిళలు ముందుంటున్నారు. ప్రతిరోజు ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కౌంటర్లలో విధులు నిర్వహిస్తూ ఆ తరువాత ఇళ్లకు వెళుతున్నారు. పట్టపగలు కూడా మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ వచ్చే డ్రైవర్లతో గొడవలు జరుగుతున్నా కౌంటర్లలోని మహిళలు ఏ మాత్రం తగ్గకుండా ఎంతటి వారైనా సరే సరే టోల్ కట్టిన తరువాతే వాహనాన్ని ముందుకు పంపుతున్నారు. మొదట్లో భయపడినా ఆ తర్వాత ధైర్యం వచ్చింది. అప్పగించిన విధులు సక్రమంగా నిర్వహిస్తే ఎందుకు భయపడాలన్న ఆత్మస్థైర్యం నింపుకొన్నా' అంటోంది రవణప్పగారిపల్లెకు చెంది లిఖిత. అందరినీ గౌరవించి టోల్ వసూలు చేయడమే మా పని. కొంత మంది టోల్ కట్టకుండా గొడవకు దిగుతుంటారు. అలాంటప్పుడు భయపడితే అందరూ అలాగే జారుకుంటారు. అందుకే కఠినంగా ఉంటూ వసూలు చేస్తాం' అంటోంది పాకాలకి చెందిన సమియా! ❑

## చెలి చిట్కా



కాయగూరలను ఉడికించినపుడు.. అవి రంగు మారకుండా ఉండాలంటే.. కుక్కర్‌లో ముక్కలు మునిగే వరకూ నీళ్లు పోసి కొంచెం ఉప్పు చేర్చి.. ఒక విజల్ వచ్చాక దించితే సరి.

## నేడు ప్రపంచ మహిళా దినోత్సవం

# మహిళా వందనం




**యత్రనార్యంతు పూజ్యంతే రమన్తే తత్ర దేవాతా! యత్రైతాస్తున పూజ్యంతే తత్రైతాస్థనలా క్రియా మతా! భూమాతా ప్రణామము అసమాన సహనమున కాలవామై సకల మానవాళికి జన్మనిచ్చిన జననివై ప్రకృతి మాతవై కుటుంబమున సమస్త సంపదలనొసగు వసుధవై సుఫలా నందించి మమకారము పంచియిచ్చు మహిళగా బాల్య, యౌవన, కౌమార, వృద్ధాప్య దశల నెంచక అందరికీ నీ సేవలనందించు అవిశ్రాంత ఆత్మీయ బంధువుగా ఆదరించు నీకు వేల వేల ప్రణామములు.**

భారతదేశ జనాభా సుమారు 130 కోట్లు కాగా అర్ధభాగం మహిళ సంఖ్య, మహిళలు తమ మేధాశక్తితో నైపుణ్యవంతంగా అన్ని రంగాలలో ప్రగతిపథంలో సాగుతున్న నేపథ్యంలో మహిళలకు విశేషస్థానం కల్పించకపోగా వెనుకకు నెట్టే ప్రయత్నాలు చేస్తూ నిరాశా నిస్పృహాలకు గురిచేస్తున్న మన సమాజం మారాలి. మహిళల మనగడకు వారి శక్తి సామర్థ్యాలను, మేధాసంపత్తిని ఉపయోగించుకుని సక్రమరీతిలో వారికి స్థానం కల్పిస్తే భారతదేశం ఏనాడో అభివృద్ధి చెంది ఉండేది. ఆదర్శ మహిళలుగా స్ఫూర్తిదాయకమైన మన నారీమణులే దానికి సాక్ష్యం. మహిళలకు అవకాశం ఇవ్వకుండా కీలకపాత్రన్నీ తమ అధీనంలో వుంచుకుని మహిళ మనోధైర్యాన్ని కోల్పోయే పరిస్థితులకు చరమగీతం పాడాలి. అదే జరిగితే ప్రతిభాపాటవాలు, ధైర్యసాహసాలు, ప్రణాళికాబద్ధ నియమాలు అనుసరించటంలో మహిళలకు సాటి, పోటి లేదు. ఓర్పు, నేర్పుతో దేశాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు నడిపించి అగ్రరాజ్యాలకు ధీటుగా ముందంజలో మన దేశాన్ని నిలుపగల స్థాయి మహిళలదే అనటంలో ఎటువంటి సందేహం లేదు.
ఉపనిషత్ప్రారం గ్రహిస్తే ఎక్కడ స్త్రీకి సరైన గౌరవం ఇవ్వబడుతుందో అక్కడ సకల కార్యసిద్ధి జరిగి తీరుతుంది. ఎక్కడ స్త్రీ నిరాదరణకు గురౌతుందో అక్కడ ప్రగతి ఉండదు. వేదకాలం నుంచి స్త్రీకి తగిన ప్రాముఖ్యత ఇవ్వడుతూ వచ్చింది. యూగాలు మారుతూ ధర్మాచరణ సన్నగిల్లుతూ కలియుగంలో 21వ శతాబ్దానికి వచ్చే సరికి సమాజంలో విలువైన స్త్రీ పాత్ర ఔన్నత్యం మరియు గుర్తింపు లేకుండా చేసే దుస్థితి ఏర్పడినది. వాస్తవానికి ఓ స్త్రీ చేయలేని, సాధించలేని విషయం ఉండదు. మానసికంగా ధృఢమైనప్పటికీ, శారీరికంగా దర్భపరిక మాదిరి ఆమెను, ఆమె చేయు సేవను అవసరానికి వాడుకుని దర్భను కాలితో తొక్కుతో నలుపుకుని పోయే దుశ్చర్యలు ఎక్కువైపోతున్నాయి. బౌద్ధ, జైన మతము విస్తరించిన కాలంలో కూడా స్త్రీలకు ప్రాధాన్యత ఉండేది. విద్య నేర్చుట, వ్యహారిక విషయాలలో పురుషులకు సలహాలు ఇచ్చుట మొదలైన పరస్పర అవగాహన బాగానే ఉండేది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకుని మహిళా ఆవిర్భావం గురించి తప్పక తెలుసుకోవాలి. చారిత్రాత్మక ప్రాధాన్యత కలిగిన రోజు మార్చి 8వ తేది. పది గంటల పని దినాలకోసం, పురుషునితో సమానమైన వేతనాల కోసం పశ్చిమ పెన్సిల్వేనియాలోని ఒక బట్టల మిల్లులో సమ్మె ప్రారంభమైనది. ఇందులో 5000 మహిళలు పాల్గొనటం జరిగింది. ఇతర ప్రాంతాలకు ఈ వార్త విస్తరించింది. తదనంతరం మార్చి 8వ తేది 1857న ఈ సమ్మె విజయవంతమైనది. ఆ కారణంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఈ రోజు జరుపుకోవటం జరుగుతోంది.
మార్చి 8, 1908వ సంవత్సరంలో 15000 మంది మహిళలు అమెరికాలోని న్యూయార్కు నగరంలో ఓటు హక్కు పొందుటకు, మంచి వేతన సదుపాయాల కొరకు 'బ్రెడ్ అండ్ రోజెస్' అనే స్లోగన్‌తో ఉద్యమం చేశారు. బ్రెడ్ అనే పదంలో అకలి, రోజస్ అనే పదంలో మంచి జీవన విధానం గూర్చి నినదించారు. 1910లో మొదటిసారిగా డెన్మార్క్‌లోని కోపెన్ హెగాన్‌లో క్లారజెట్కిన్ నాయకత్వంలో 100 మంది మహిళలు 17 దేశాలనుంచి హాజరై, ఓటు హక్కు, లింగ వివక్షతమై పెద్ద ర్యాలీ నిర్వహించారు.
1913 నుంచి రష్యాలో, 1922 నుంచి చైనా, 1936 నుంచి స్పెయిన్‌లో ప్రారంభమై ప్రపంచ దేశాలన్నిటిలో మహిళాదినోత్సవాలు జరుపు కుంటున్నారు. ప్రారంభంలో ఈ మహిళాదినాన్ని ఫిబ్రవరి చివరి ఆదివారం జరుపుకునేవారు. మరికొన్ని దేశాలలో వివిధ తేదీలో జరుపుకునేవారు.
1977లో యు,యన్.ఓ. మార్చి 8వ తేదీనే ప్రపంచం అంఎ ఒకే రోజున ఈ కార్యక్రమం జరుపుకోవాలని పిలుపునిచ్చింది. అప్పటినుంచి మార్చి 8వ తేదీన ఈ కార్యక్రమం నిర్వహించుకోవటం జరుపుతోంది. 2012వ సంవత్సర మహిళ సాధికారతతో ఆకలి, పేదరికం నుంచి పైకి తీసుకురావలెనని పిలుపునిచ్చింది. ఈరోజును ప్రపంచ వర్కింగ్ ఉమెన్స్ డేగా పరిగణిస్తారు. చాలా దేశాలలో ఈ రోజు సెలవుదినంగా కూడా పరిగణిస్తారు. ఇదంతా ఆధునిక సంవత్సర గమనలో జరుగుతూ వచ్చినదైతే, నిజానికి ఒకప్పటి స్త్రీ





పరిస్థితి గమనిస్తే..
ఋగ్వేద కాలంలో మహిళకు ప్రముఖ స్థానం ఉండేది. చదువుకున్న వారు, ఆధ్యయనం చేసిన మహిళలు తమ తమ భర్తలను తామే స్వయంవరంలో ఎన్నుకునేవారు. మైత్రేయగార్గి వంటి చదువుకున్న విద్యావంతులు ఉండేవారు. పతంజలి వంటి వ్యాకరణకారులు ఆ కాలంలో మహిళలు విద్యనేర్చుకునేవారు అని తెలిపారు. 500 బి.సి. వేదిక కాలంలో భారతీయ మహిళలకు మగవారితో సమానమైన హక్కు, సముచిత స్థానం ఉండేది. కాలక్రమేణా వారికి స్థానబలం తగ్గుతూ వచ్చింది. 'సకార రకార తకారములు మేలు కలయిక 'స్త్రీ, సత్వ, రజస్, తమో గుణములచే నేర్పుగా చేయబడిన చర ఆకృతి 'స్త్రీ'. అమెలో సాధు స్వభావము, రజోగుణమైన దర్పము, గాంభీర్యము, తకారమైన తమస్సు గుణ సంపదలుగా కూర్చబడిన త్రిశక్తిరూపిణి 'స్త్రీ'. స్వర్గంలో బ్రహమ్మదేవుడు స్త్రీని తయారుచేస్తే, భూమిపై ఉత్తమ పౌరులను ఓ మహిళ నవమాసాలు మోసి, మనిషి ఉనికిని ఈ భూమి మీదకు పరిచయం చేసిన మాతృమూర్తి అమ్మ. తనతో సమానంగా ఎదుగుదలకు తోడ్పడుతూ ఆటపాటలతో బాల్యమంతా అలరిస్తూ ఓ సోదరిగా, మనిషిగా ఎదగటానికి మంచి చెడులు వివరించి వివేకాన్ని బోధించే ఓ ఉపాధ్యాయురాలిగా, అదుపులేని ఆకతాయిలుగా మారకుండా కలసి ప్రయాణించే ఓ స్నేహితురాలిగా, జీవితంలో క్రమపద్ధతిలో ఆత్మీయతాను రాగాలు అనుబంధంతో అవసరాలు తీరుస్తూ జీవితంలో కలిసి ముందుకు నడిపించే ఓ భార్యగా జీవితంలో ఎదురయ్యే సమస్యకు కథలల్లి నీతిని బోధించే ఓ బామ్మగా, బాధ్యతలు తెలియయేసే తల్లిగా వ్యసనాలబారినుండి మనసు మరల్చే మమకారపు ఓ ముద్దు కుమార్తెగా, తుది శ్వాస విడిచేటప్పుడు తన ఒడిలోకి తీసుకుని అక్కున చేర్చుకునే ఓ భూమాతగా అలరారే మహిళలకు సాటిలేరు ఎవరూ. మహిళలను మానవత్వంతో గెలువలేక మృగాళ్ళుగా మారి నెల పసిపాపల నుండి ముదుసలి వరకు వదలకుండా శారీరక, మానసిక దాడులు చేస్తున్నారు ఈ పురుష సమాజంలో అందం, హోదా, అధికారం, ప్రజాదరణ, అపార మానసిక విశ్వాసం కలిగిన స్త్రీలను కూడా భర్త అనే ముసుగులో మహిళ జీవితాన్ని నరక సదృసం చేస్తూ, భూమిపై సంచరించే మృగాళ్ల బారినుండి తనను తాను కాపాడుకుంటూ సామరస్యంతో సందర్భోచితంగా సమాజాన్ని ముఖ్యంగా బాలికల బాగుదిశగా సంకల్పం చేయాలి. మహిళగా మరొకరికి అండగా ఉండే శక్తి పొందాలి. మానసికంగా ధృడంగా ఉన్న మహిళ శారీరకంగా కూడా శక్తిని సమకూర్చుకోవాలి.
స్త్రీ ప్రగతికి బాలికా శిశు సంరక్షణ, మహిళాభ్యుదయ కార్యక్రమాలు ఐక్యతతో చేపట్టాలి. స్త్రీ ప్రగతికి ఇంటినుండి కార్యాలయల వరకూ అవరోధాలు ఎదురౌతూనే ఉంటాయి. అవరోధానలు, సవాళ్లను ఎదుర్కొనే మానసిక ధైర్యం సంపాదించుకుని శారీరక ఆరోగ్యంపై దృష్టి సారించి స్త్రీ తన గురించి శ్రద్ధ తీసుకోవాలి. కుటుంబం కోసం శ్రమించు, కానీ, ఓ మహిళా! నీ కోసం కూడా కాస్త ఆలోచించు అప్పుడే దేశ ప్రగతిని సాధించగలరు. సాంప్రదాయ కట్టుబాట్లు గౌరవిస్తూ, వ్యక్తిగా ఎదుగుతూ, సమాజ శ్రేయస్సు చేకూర్చే కార్యకలాలు చేపట్టే మహిళ లక్ష్యం కావాలి. మహిళ ఖ్యాతిని పెంచిన ఫ్లైయింగ్ ఆఫీసర్ అవానీ చతుర్వేది మిగ్ 21 బైసన్ అనే యుద్ధ విమానాన్ని గుజరాత్‌లో జామ్‌నగర్‌లో ఒంటరిగా నడిపిన తొలి భారతీయ మహిళగా చరిత్ర సృష్టించింది. ఈ విషయాన్ని భారతీయ వాయుసేన ప్రకటించింది. చతుర్వేదిని చూసి తాము ఎంతో గర్విస్తున్నామని భారత వైమానిక అధికారి ప్రశాంత్ దీక్షిత్ వెల్లడించారు. దేశంలో మహిళల ఖ్యాతిని ఆమె పెంచి ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. ఇది మహిళా సాధికారతకు శిఖరాగ్ర మచ్చుతునక. ఆర్థిక, రాజకీయ కండబలాలను కలిగిన అండదండలతో అబలపై జరిగే అవమానమును నిరోధించటానికి, అరికట్ట టానికి మన చట్టాలలో ఉన్న చిరులోపాలు సమగ్రంగా మార్పుచేసి, దోషికి జాప్యం చెయ్యకుండా శ్రీఘ్రదండన సర్వజన సమూహ సమక్షంలో విధించే విధంగా మార్పురావాలి. అప్పుడే తరాలుమారినా కూడా తప్పించుకుని తిరుగుతూ ఆనందంగా బ్రతుకుతున్న దోషులు సమాజంలో తగ్గుముఖం పడతారు. బాధలకు గురైన బాలిక లేక మహిళ తన ఆత్మహత్యకో లేదా హత్యకో బలైపోతే, దోషి మాత్రం సుఖంగా, సంతోషంగా సమాజంలో జీవిస్తున్నారు. వీటిని సవరించే విధంగా చట్ట సవరణ జరగాలి. ఆ దిశగా పయనిస్తే, ప్రయత్నాలు సాగితే, మనదేశం అభివృద్ధి చెందిన దేశా జాబితాలో చేరుతుంది. ఆనాడే మహిళా సాధికారత ఏర్పడుతుంది. అప్పుడే మహిళా విజయం సిద్ధిస్తుంది. అదే మహిళకు నిజమైన నీరాజనం, మహిళా నీకు వందనం. ఓ మహిళా నీకు అభివందనం.

**- డా. దేవులపల్లి పద్మజ**

# చిన్నారులకు తియ్యతియ్యగా..



వేసవి మొదలైంది. ఎండ వేడికి పిల్లలు త్వరగా అలసిపోతుంటారు. తియ్య తియ్యగా పోషక మయమైన పానీయాలు, స్మూతీలను అందించడం మంచిదంటున్నారు ఆహారనిపుణులు. పాలను మాత్రమే ఇస్తుంటే పిల్లల బోర్ ఫీలవుతుంటారు. తీసుకోవడానికి ఇష్టపడరు. అటువంటప్పుడు పండ్లరసానికి కాస్తంత గట్టి పెరుగు కలపాలి. వీలైతే నాలుగైదు చెంచాల ఓట్‌మీల్‌ను కూడా జతచేసి.. పైన ఆకర్షణీయంగా గుప్పెడు దానిమ్మ గింజలను చల్లి స్మూతీగా ఇచ్చి చూడండి. పోషకవిలువలతో పాటు కొత్తగా, మరింత రుచిగా అనిపిస్తుంది. లొట్టలేసుకుంటూపిల్లలు మొత్తం ఆరగించేస్తారు.

**వ్యాధినిరోధకశక్తిని పెంచి..** ఆటలాడి అలసిపోయి వచ్చిన చిన్నారులకు వ్యాధినిరోధక శక్తిని పెంచే విటమిన్ సి ఉంటే నారింజ రసంతో వేసవి పానీయం చేసి ఇవ్వొచ్చు. ఇది నిమిషాల్లో తయారవుతుంది కూడా. తక్షణ శక్తినీ ఇస్తుంది. నారింజ రసానికి చిటికెడు చక్కెర కలిపి నాలుగు పుదీనా ఆకులు వేయాలి. సర్వ్ చేసేముందు అర్ధచంద్రాకారంలో పలుచగా కట్‌చేసిన నారింజ కాయ ముక్కలను పానీయంలో మునిగేలా వేసి స్ట్రాతో ఇవ్వండి ఈ చల్లని పానీయంతో పిల్లలకు తక్షణ శక్తి అందుతుంది.

**కీరదోస కలిపి...** ఎండలో ఆడి.. అలసి ఇంటికి చేరిన పిల్లలకు నిమ్మ, కీరదోస పానీయం అద్భుతమైన ఔషదం. గ్లాసు నీటిలో ఒక నిమ్మచెక్క రసాన్ని పిండి తగినంత చక్కెరను కలపాలి. ఇందులో సన్నగా పల్చని చక్రాల్లా కోసిన కీరదోస ముక్కలు, నాలుగైదు పుదీనా ఆకులు వేసి అలంకరణగా అందించి చూడండి. రిఫ్రెష్ చేయడమే కాకుండా శరీరాన్ని చల్లబరుస్తుంది పానీయం.

**జీర్ణశక్తికి..** దాహానికి అడ్డుకట్ట వేయాలా? దానికి పాయపడుతుంది ఇది. కప్పు తీయని పెరుగు, సమానంగా నీళ్లు తగినంత ఉప్పు వేసి బాగా గిలకొట్టాలి. సర్వ్ చేసే ముందు నాలుగైదు మిరియాల పొడి, అయిదారు పుదీనా ఆకులు వేసి ఇచ్చి చూడండి. ❑

# మనసు మాట లిఖిద్దాం !



**ఆడవాళ్ల మనసు సున్నితం.. చాలామంది అనే మాటే ఇది! అందుకేనేమో ఎక్కడ నవ్వుతారో, నలుగురూ ఏమనుకుంటారోనని చిన్నవే అని సర్దిచెప్పుకొని మనసులో బోలెడు సమస్యలు దాచేసుకుంటాం.** అవి మెదడుపై ఎంత ఒత్తిడి పెంచుతాయో తెలుసా? దీర్ఘకాలంలో ఆరోగ్య సమస్యలకూ దారితీస్తాయట. అందుకే బయట పెట్టమంటున్నారు నిపుణులు.

❖ చెప్పలేకే కదా బాధంతా అంటారా? ఓ పెన్ను, కాగితం తీసుకొని కోపం, బాధ ఏదైనా రాయండి. దాని వెనుకనున్న కారణాన్నీ చేర్చండి. ఎవరైనా చూస్తారన్న భయం ఉంటే మొబైల్ లేదా ల్యాప్‌టాప్‌లోనైనా ప్రయత్నించవచ్చు. ఇక్కడ రాత నైపుణ్యాలే అవసరం లేదు. కాబట్టి, స్వేచ్ఛగా రాసేయండి.

❖ ఎప్పుడూ బాధలే అయితే బోర్ కొట్టదూ! బాగా ఆనందం అనిపించిన విషయాల్నీ రాస్తుండండి. ఆరోజు పెద్దగా చెప్పుకోదగ్గది ఏమీ లేదనుకోండి. రోజు మొత్తం ఎలా గడిచిందో చేర్చండి. ఒక్కలైను అయినా ఫర్లేదు. రోజూ 5 నిమిషాలు మీ మనసులోని మాటను రాతల్లో ఉంచడం తప్పనిసరి చేసుకోవాలి.

❖ రాయలేను.. మాటల్లోనూ చెప్పలేను అంటారా? పోనీ బొమ్మలు, కార్టూన్లు, డూడుల్స్.. వెతకాలే కానీ బోలెడు మార్గాలు. ఆలోచనలు ఏవైనా వాటిల్లో పెట్టేస్తే సరి. ఇది ఎవరో చూడాలని కాదు. మీ మనసును మీ ముందు ఉంచుకునే మార్గం మాత్రమే. కాబట్టి, ధైర్యంగా ప్రయత్నించే యొచ్చు.

❖ వాక్యాల చివర్లో మీ మనసును తెలిపే ఎమోజీలు చేర్చండి. వారం పూర్తయ్యాక వెనక్కి తిరిగి రాసినదంతా ఓసారి చూసుకుంటే మనసు ఎంత తేలికపడిందో అర్థమవుతుంది. ఏ మూలో బాధ. అసహనం మిగిలినా ఈ ఎమోజీలు మూడ్‌ని మార్చేస్తాయట.

❖ మనసులోని మాట వాక్యాల్లో పెట్టేప్పుడు దాన్ని ఒక క్రమంలో రాయాలి. బాధనంతా అర్థమయ్యేలా చెప్పాలని చాలా ఆలోచిస్తాం. ఇక్కడ మధ్యలో ఆపే, గేలి చేసే అవకాశాలు ఉండవు. కాబట్టి, మనసు ఇట్టే తేలిక పడుతుంది. పైగా ఎవరికీ తెలిసే అవకాశముండదు. జడ్జ్ చేస్తారన్న భయం లేకుండా నిజాయతీగా రాస్తాం. దీంతో మెదడుపై ఒత్తిడి ఉండదు. మరి మనసు మాట బయట పెట్టడానికి సిద్ధమా? ❑

# అనురాగ మూర్తి మహిళ



ఓ మహిళా వందనం
అమ్మగా అదిశక్తిగా
తల్లిగా, చెల్లిగా, ఆలిగా, అక్కగా,
అందరికీ అనురాగం నీవే
జీవన లోకానికి పరమార్థం నీవే
అందరికీ ఆధారం నీవే
ఓ మహిళా వందనం !
మాతృదేవోభవ అమృతం లాంటి
అమ్మ అందరికీ అమ్మ
అమ్మ జగతి అద్భుతం
అమ్మ రూపం అపురూపం
అమ్మ అందరికీ దైవం
అమ్మ అందరికీ ఆధారం
నేడు అంతర్జాతీయ మహిళా
దినోత్సవం! శుభోదయం
ఈ లోకంలో ఎందరో మహిళలు
చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయిన
అలనాటి మహిళా మణులు
భరతజాతిని కన్న మాతృభూమి
భారతమాతా వందనం
అందరికీ వందనం !
ఎందరో త్యాగమూర్తులు
ఎందరో వీర వనితలు
వీరనారీ మణులు
అందరికీ వందనాలు
మహిళాదినోత్సవం సందేశం
అందరూ బాగుండాలి
ఆరోగ్యంగా ఉండాలి
ఆనందంగా ఉండాలి
మహిళాలోకం అందరికీ
ఆదర్శం కావాలి
మహిళాదినోత్సవం శుభాకాంక్షలు!

**- ఎల్. ప్రఫుల్ల చంద్ర**

## ఆధ్యాత్మికం

# నకులుడు

పాండవులలో నకుల కుమారుడు అపురూప సౌందర్య వంతుడు అన్నిటికి మించి అందగాడు ద్రౌపది పాండవులయిదు మందికి భార్య అయినా ఎక్కువగా ప్రేమించిది, నకులుడినే తర్వాత భీముడిని ఆమె ఎక్కువగా ఆరాధించింది. భీముడికి, ద్రౌపదికి మధ్య ఉన్న సంబంధం ఒక అనిర్వచనమైనది తన కష్టాలన్నీ ఎక్కువగా భీముడితోనే పంచుకుంది. అర్జునుడు సొంతం చేసుకున్న ద్రౌపదిని, తన తల్లి చెప్పిన మాట ప్రకారం ఆమె అందరికి పత్ని అయింది. అయితే ఆమె అర్జునుడితో ఉండినది స్వల్పకాలమే. ఎక్కువగా నకులుడితోనే ఆమె కాలం గడిపింది. బాధలన్నీ భీముడితోనే పంచుకుంది. తన పగను తీర్చుకుంది. పాండవులు జూదంలో ఓడినప్పుడు ద్రౌపదిని జుట్టు పట్టుకుని ఈడ్చుకువచ్చి దుషాసనుని చూచి, భీముడు రౌద్రుడయి నీ రొమ్ములు చీల్చి రక్తంతో ద్రౌపది కురులు తడుపుతాను అన్నప్పుడు ద్రౌపది భీకరంగా అంతవరకు ఈ కురులు ముడి వేయను అని చెప్పి తన ప్రతిజ్ఞ నెరవేర్చుకుంది. విరాట రాజు కొలువులో ఉన్నప్పుడు సైరంధ్రిగా ఉన్న ద్రౌపదిని చూసి కీచకుడు మోహించినప్పుడు ముందు తప్పించుకుని తన బాధను భీముడితో చెప్పుకుని కుమిలి కుమిలి ఏడ్చింది. ఆ సమయంలో ద్రౌపదిని ఓదార్చింది. ఆమెకు ఊరట నిచ్చి మాటను చెప్పింది భీముడే. భీముడు చెప్పినట్లుగా నర్తనశాలకు కీచకుడిని రప్పించి, అక్కడ ద్రౌపది వేషంలో భీముడిని చూడగానే కోపోద్రిక్తుడైన కీచకుడు, భీమునితో ద్వంద్వయుద్ధంలో తలపడి చివరకు మరణిస్తాడు. ఆ విధంగా ద్రౌపది అనేక కష్టాలలో తన బాధలను ఒక్క భీముడితోనే పంచుకుంది. వారిద్దరి మధ్య శారీరక సంబంధం కంటే అనురాగ బంధమే ఎక్కువ పాండవులందరిలో ఆమె ఎక్కువగా నకులునితోనే గడిపింది. రమించిది కూడా. అయితే ద్రౌపది అందరిని సమంగా ప్రేమించినా, కాస్త ఎక్కువ పాలు నకునితోనే ఉండేది. అందానికి ఆమె ఎక్కువ ప్రాముఖ్యత ఇచ్చేది. పాండవులలో అందరు అందగాళ్ళే అయినా, నకులుడే అత్యంత అందగాడు.

**- కనుమ ఎల్లారెడ్డి**

# ఒత్తైనజుట్టుకి పాలకూర !



**తక్కిన ఆకుకూరలతో పోలిస్తే పాలకూర శిరోజాలకి ఎక్కువ మేలు చేస్తుందని తెలుసా? యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే పాలకూర జుట్టు బలంగా ఎదగడానికి తోడ్పడుతుంది.**

కెరాటిన్, కొలాజిన్ ఈ రెండూ జుట్టు ఎదగడానికి చాలా అవసరం. విటమిన్ బి, సిలు పుష్కలంగా ఉండే పాలకూర ఈ రెండింటినీ సమృద్ధిగా అందించి జుట్టు రావడానికీ, వేగంగా పెరగడానికీ సాయం చేస్తుంది దీనిలోని యాంటీ ఆక్సిడెంట్లు మాడు ఆరోగ్యంగా ఉండటానికి సహకరిస్తాయి. పాలకూరలో పుష్కలంగా ఉండే ఇనుము వెంట్రుక మొదళ్లకు ఆక్సిజన్ అందించి అవి రాలకుండా చూస్తుంది. అలాగే వారంలో ఒకటి, రెండు సార్లు ఈ స్మూథీని తాగి చూడండి. శిరోజాలు ఆరోగ్యంగా బలంగా మారతాయి.

**పాలకూర స్మూథీ...**

**కావాల్సినవి :** అరటిపండు- ఒకటి, పాలకూర-అరకప్పు, బొప్పాయిముక్కలు-అరకప్పు, కొబ్బరిపాలు- అరకప్పు

**తయారీ :** వీటిని బ్లెండర్‌లో వేసి చక్కని స్మూథీలా అయ్యేంతవరకూ బ్లెండ్ చేసుకుంటే సరిపోతుంది. పాలకూరని ఆహారంలో ఎంత ఎక్కువగా చేర్చుకుంటే మీ శిరోజాలు అంత అందంగా, ఆరోగ్యంగా కనిపిస్తాయి. ❑






## మొతేరా వేదికగా చివరిటెస్ట్‌పైనే

# టీమిండియా ఫోకస్

## ఆసీస్ వర్సెస్ భారత్ మెగా ఫైనల్ టెస్ట్

**న్యూఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో ఇప్పటికే మూడు టెస్టులు ముగిస్తే చివరిదైన నాలుగోటెస్టు ఈనెల 9న అహ్మదాబాద్‌వేదికగా మోతేరా స్టేడియంలోప్రారంభం అవుతోంది. తొలి రెండు టెస్టుల్లో గెలిచి ఉత్సాహం మీదున్న భారత్‌కు ఇండోర్‌లో ఆస్ట్రేలియా షాకిచ్చింది. టీమిండియా బ్యాటర్లు స్పిన్ ఉచ్చులో విలవిల్లాడారు. పర్యాటక జట్టు తొమ్మిది వికెట్ల తేడాతో మ్యాచ్‌లో గెలిచింది. దీనితోప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌చేరాలంటే చివరిటెస్టులోభారత్ తప్పక గెలవాల్సిన పరిస్థితి. దీనితో చివరి టెస్టుకోసం భారత జట్టులో మార్పులుచేసే అవకాశం కనిపిస్తోంది. టీమిండియా తుదిజట్టులో రెండులేదా మూడు మార్పులుచేసే ఛాన్స్ ఉంది. మహ్మద్‌సిరాజ్‌స్థానంలో మహ్మద్ షమీని ఆడించే అవకాశం ఉంది. మూడో టస్టులో రాణించిన ఉమేశ్‌ఆదవ్‌ను చివరిటెస్టులోనూ కొనసాగించే ఛాన్స్ ఉంది. మొదటి రెండు టెస్టులు ఆడిన షమీ ఏడు వికెట్లు తీసాడు.

తెలుగుయువకుడు వికెట్‌కీపర్ కెఎస్‌భరత్ బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో ఇప్పటివరకూ వవికెట్లవెనుక మంచి ప్రదర్శనేచేసాడు. క్యాచ్‌లు అందుకోడంలో స్టంపింగ్‌చేయడంలో చురుగ్గా వ్యాహరించాడు. బ్యాటింగ్‌పరంగా మాత్రం భరత్ ఇబ్బందిపడ్డాడు. ఢిల్లీ టెస్టులో పర్వాలేదనిపించినా ఇండోర్‌లోమాత్రం ఆకట్టుకోలేకపోయాడు. దీనితో ఆతడి స్థానంలో ఇషాన్‌కిషన్‌ను బరిలోకి దింపే అవకాశం లేకపోలేదు. జార్ఖండ్ తరపున దేశవాళీ క్రికెట్‌లో ఆడిన ఇషాన్‌కు స్పిన్‌పిచ్‌లపై ఆడిన అనుభవం ఉంది. బ్యాటింగ్‌పరంగా శ్రేయస్ అయ్యర్ నాలుగు ఇన్నింగ్‌ల్లో 42 పరుగులు మాత్రమేచేసాడు. అందులో ఒక ఇన్నింగ్స్‌లోచేసిన పరుగులే 26. దీనితో చివరి టెస్టులో ఆతడిని తప్పించి సూర్యకుమార్‌యాదవ్‌ను ఆడించే అవకాశం ఉంది. ఇప్పటివరకూ ఒక్కటెస్టు మ్యాచ్ మాత్రమే ఆడినా సూర్య మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఇండోర్‌వేదికగా జరిగిన మూడో టెస్టులో మహ్మద్ సిరాజ్‌కు పెద్దగా ఛాన్స్‌రాలేదు. నాలుగోటెస్టులో ఒక్కపేసర్‌నుమాత్రమే బరిలోకి దించితే సిరాజ్‌స్థానంలో కుల్దీప్‌యాదవ్‌కు జట్టులో చోటు దక్కవచ్చు. గత ఏడాది డిసెంబరులో కుల్దీప్ యాదవ్ ఎనిమిది వికెట్లతో సత్తా చాటాడు. ఒకవేళ ఇద్దరు పేసర్లను ఆడించాలని భావిస్తేమాత్రం ఈ సిరీస్ బౌలింగ్‌లో పెద్దగా ప్రభావంచూపలేకపోయిన అక్షర్‌పటేల్ స్తానంలో కుల్దీప్‌యాదవ్‌ను ఆడించే ఛాన్స్ ఉంది.

# ఐపిఎల్ 2023 సీజన్‌నుంచి 'డిఆర్ఎస్' పరిధి పెంపు!



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ జట్లకు గుడ్‌న్యూస్ అనే చెప్పాలి. ఐపిఎల్ 16వ సీజన్‌నుంచి డిఆర్ఎస్‌ను మరింత విస్తరిస్తున్నారు. ఔట్, నాటౌట్‌కే కాకుండా ఇకపై నోబాల్, వైడ్‌బాల్‌లకు కూడా ఆటగాళ్లు సమీక్ష కోరేలా నిబంధనలు మార్చారు. ఇప్పటికే వుమన్స్ ప్రీమియర్‌లీగ్‌లో ఉపయోగిస్తున్నారు. వుమన్‌ప్రీమియర్‌లీగ్ తొలి ఎడిషన్‌లో గుజరాత్ జెయింట్స్,ముంబయి ఇండియన్స్‌మధ్య మ్యాచ్‌లో కెప్టెన్ హర్మన్‌ప్రనీత్ వైడ్‌బాల్ పరంగా డిఆర్ఎస్‌కోరింది. పలితం హర్మన్‌కు అనుకూలంగా వచ్చింది. ఢిల్లీ కేపిటల్స్, ఆర్సీబి పోరులో కూడా ఈ రూల్‌ను వాడారు. మేఘన్ షూట్ ఫుల్‌టాస్‌గా వేసిన డెలివరీని అంపైర్ నోబాల్‌గా ప్రకటించలేదు. దాంతో బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్ సమీక్ష కోరింది. సఫలం కాలేదు. యుపి వారియర్స్ గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌ల్లోను ఇలాంటి సమీక్షలే కోరారు. ఒక్కోసారి అంపైర్‌తీసుకునే ఒక తప్పుడు నిర్ణయంతో మ్యాచ్ దమనమే మారిపోతున్నది. కొన్నిసార్లు గెలవాల్సిన మ్యాచ్‌లు ఓడిపోవాల్సి వస్తోంది. గతంలో ఇన్నింగ్స్ చివరి బంతులో నోబాల్ అయినా అంపైర్లు ఇవ్వకపోవడంతో భారీ విమర్శలు వెల్లువెత్తాయి. కొందరు ఆటగాళ్లు ఔట్ అయి పెవిలియన్‌కు చేరారు. ఇకపై ఇలాంటి విమర్శలు రాకుండా ఉండేందుకు ఆటగాళ్లకు మరో అవకాశం ఇవ్వాలని బిసిసిఐ నిర్ణయించింది. ప్రస్తుతం జరుగుతున్న వుమన్‌ప్రీమియర్‌లీగ్‌లోనోబాల్, వైడ్‌బాల్‌కోసం సమీక్ష కోరేలా సిబంధనలు సవరించింది. గ్రౌండ్‌లో అంపైర్లు తీసుకున్న నిర్ణయాలను సమీక్షించాలని క్రికెటర్లు కోరేఛాన్స్‌ఉంది. బ్యాటర్ ఔట్ అయ్యారోలేదో తెలుసుకోవచ్చు. వైడ్‌బాల్, నోబాల్ పరంగాను ఆన్‌ఫీల్డ్ అంపైర్‌నిర్ణయంపై సమీక్ష కోరవచ్చు అని డబ్ల్యుపిఎల్ నిబంధనల్లోనే చేర్చారు. రానున్న ఐపిఎల్ 2023సీజన్‌లోనూ ఈ రూల్ వర్తించనుంది.

# నవగిరేబ్యాట్‌పై ఎంఎస్‌డి07!




**ముంబయి:** భారత్‌లోప్రారంభం అయిన విమన్స్ ప్రీమియర్‌లీగ్ అందరినీ ఆకట్టుకుంటోంది. ప్లేయర్లు ఒకరితో మరొకరు పోటీపడుతూ మంచి ఆటతీరు చూపుతున్నారు. ప్రతిమ్యాచ్‌కూడా ఆసక్తికరంగానే సాగుతోంది. తొలి డబుల్ హీడర్‌లోనే ఆర్సీబిపై ఢిల్లీ కేపిటల్స్ 60 పరుగుల తేడాతో విజయం సాధించింది. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో యూపి వారియర్స్ 3 వికెట్లతేడాతో గెలిచింది. యుపికి చెందిన కిరణ్ నవగిరే ఓ ఎండ్‌లో వికెట్లు పడుతున్నా మరో ఎండ్‌లో అర్థసెంచరీతో సత్తాచాటింది. ఐదుఫోర్లు, రెండు సిక్స్‌లు బాదిన ఆమె 43 బంతుల్లో 53 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో ఆమె బ్యాటింగ్‌తో పాటు బ్యాట్‌మీద రాసిన అక్షరాలు కూడా ఆకట్టుకున్నాయి. కిరణ్ బ్యాట్‌పై స్పాన్సర్ లేబుళ్లు లేవు. దీనితో ఆమె తన బ్యాట్‌పై ఎంఎస్‌డి 07 అని స్కెచ్‌తో రాసుకుంది. గుజరాత్ జెయింట్స్ బౌలర్లపై నవగిరే ఎదురుదాడి చేస్తున్నపుడు వ్యాఖ్యాత ఆమె బ్యాట్‌పై ఉన్న అక్షరాలను గుర్తించారు. తన బ్యాట్‌పై ధోనీపేరు, ఆతడి జెర్సీ నంబర్ 07ను రాసుకున్న ఈ మహారాష్ట్రక్రికెటర్ తాను ధోనీకి ఏకలవ్య శిష్యురాలినని చెప్పకనే చెప్పింది. తాను దోనీని ఫాలో అవుతానని ఆతడిలా మ్యాచ్‌ఫినిష్‌చేయడమంటే ఇష్టమని చెప్పింది. అత్యంత నిరుపేదకుటుంబంనుంచి వచ్చిన కిరణ్ నవగిరే డబ్ల్యుపిఎల్‌లో బ్యాటింగ్‌చేస్తుండగా ఆమె తల్లితండ్రులు చిన్న ఎంట్లో అరుగుమీద నేలపై కూర్చుని ఫోన్లో ఆటను వీక్షించారు. కిరణ్‌బ్యాట్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ఆమెపై ధోనీ ఫ్యాన్స్‌తోపాటు నెటిజన్లు ప్రశంసల వర్షంకురిపించారు.

# పిఎస్ఎల్‌లో ఆఫ్రిది జట్టుకు తప్పని ఓటమి

**కరాచి:** పాకిస్తాన్ సూపర్‌లీగ్ 2023లో డిఫెండింగ్ ఛాంపియన్స్ లాహోర్ ఖలండర్స్‌కు తొలి ఓటమి ఎదురైంది. మంగళవారం పెషావర్ జాల్మీతోజరిగిన మ్యాచ్‌లో లాహోర్ ఖ్వాలండర్స్ 35 పరుగుల తేడాతో ఓటమి పాలయింది.

జట్టు కెప్టెన్ షాహీన్ ఆఫ్రిది 36 బంతుల్లో మూడుఫోర్లు ఐదు సిక్సులతో 52పరుగులుచేసాడు. హుస్సేన్ తలత్ 37 బంతుల్లో నాలుగు ఫోర్లు ఐదు సిక్సర్లతో 63 పరుగులుచేసి చితక్కొట్టినా ఓటమినుంచి తప్పించలేకపోయారు. పెషావర్ జాల్మీ బౌలింగ్‌లో అర్షద్ ఇక్బాల్, వహాబ్ రియాజ్‌లు చెరో మూడు వికెట్లు తీయగా అజ్మతుల్లా రెండు వికెట్లు తీసాడు. తొలుత బ్యాటింగ్ చేసిన పెషావర్ జాల్మీ 19.3 ఓవర్లలో 207 పరుగులకు ఆలౌట్ అయింది. ఓపెనర్లు నయీమ్ అయూబ్ 36 బంతుల్లో 68 పరుగులుచేసాడు. కెప్టెన్ బాబర్ ఆజమ్ 41 బంతుల్లో 50 పరుగులతో రాణించారు. ఇక కొహ్లెర్ కాడ్‌మోర్ 16 బంతుల్లో 36 పరుగులతో మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. లాహోర్ ఖలందర్స్ బౌలర్లలో షాహీన్ ఆఫ్రిది నాలుగు వికెట్లు తీయగా హ్యారిస్ రవూఫ్, జమాన్‌ఖాన్; రషీద్‌ఖాన్‌లు తలా రెండు వికెట్లు తీసారు.

## పరిస్థితిని బట్టి స్ట్రైక్‌రేట్ మారుతుంది!

### టీమిండియా సీనియర్‌బ్యాటర్ రాహుల్





**ముంబయి:** టీమిండియా బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో భాగంగా ఆసీస్‌తో నాలుగు టెస్టుల సిరీస్ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. టి20 ఫార్మాట్‌లో స్ట్రైక్‌రేట్‌పై సోషల్‌మీడియాలో తీవ్రస్థాయిలో కొనసాగుతున్న చర్చలపై టీమిండియా స్టార్ బ్యాటర్ కెఎల్‌రాహుల్ స్పందించాడు. స్ట్రైక్‌రేట్‌పై అతిగా అంచనావేస్తున్నారని వ్యాఖ్యానించాడు. లఖ్‌నవూ కెప్టెన్ అయిన రాహుల్ గతసీజన్‌లో మెరుగ్గానే రాణించాడు.

లక్నో జట్టు కొత్త జెర్సీ లాంచ్ సందర్భంగా రాహుల్ గౌతమ్ గంభీర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెఎల్‌రాహుల్‌మాట్లాడుతూ ఫార్మాట్ ఏదైనాసరే స్ట్రైక్‌రేట్ కీలకమే కానీ దానిని అతిగా అంచనావేసి చెప్పడం సరైనపద్ధతికాదన్నాడు. ఇదేమాట గతంలోకూడా చెప్పానని, మళ్లీ అదే చెపుతున్నట్లు పేర్కొన్నాడు. పరిస్థితిని బట్టి స్ట్రైక్‌రేట్ మారుతుందని, మీరు మ్యాచ్‌లో 140 పరుగులనే ఛేదించాల్సి వస్తే అప్పుడు స్ట్రైక్‌రేట్ 200 అవసరం లేదు. అందుకే మ్యాచ్‌ను బట్టి బ్యాటింగ్ దూకుడుగా చేయాల్సి ఉంటుందని తెలిపాడు. గడచిన కొన్నేళ్లుగా భారత్ తరపున గొప్పగా రాణించలేకపోతున్న కెఎల్‌రాహుల్‌పై ఆసీస్‌తో మూడో టెస్టులో వేటుపడింది. అయితే ఆతడిస్థానంలో వచ్చిన గిల్‌కూడా గొప్పగా ఏమీ ఆడలేదు. దీనితో నాలుగోటస్టులో రాహుల్‌కు చోటు కల్పించాలన్న డిమాండ్‌కూడా భారీ ఎత్తున వినవస్తోంది.

# పెట్టుబడులకు ఈ స్టాక్స్ అనుకూలం: యాక్సిస్ సెక్యూరిటీస్

**ముంబై, మార్చి 7:** స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టేందుకు రిటైల్ ఇన్వెస్టర్లు ఎక్కువగా ఆసక్తి చూపుతు న్నాయి. అయితే చాలా మందికి ఉన్న సమస్య ఏమిటంటే ఎలాంటి కంపెనీలను, షేర్లను ఎంచుకుని ఇన్వెస్ట్ చేయాలనే అవగాహన తక్కువగా ఉంటుంది. ఇలాంటి కారణాల వల్ల చాలా మంది నష్టా లను పొందుతున్నారు. దేశంలోని ప్రఖ్యాత బ్రోకరేజ్ యాక్సిస్ సెక్యూరిటీస్ కొన్ని కంపెనీల్లో పెట్టుబడులకు మంచి అవకాశాలను గుర్తించింది. దీర్ఘకాలంలో ఆ కంపెనీల్లో వృద్ధికి అవకాశం ఉన్నట్లు విశ్వసిస్తోంది. మొత్తం మార్కెట్‌కు మధ్యస్థ, దీర్ఘకాలిక దృక్పథం సానుకూలంగా ఉన్నప్పటికీ, స్వల్పకాలంలో మార్కెట్ అస్థిరత కనిపించవచ్చని బ్రోకరేజ్ హౌస్ పేర్కొంది. మంచి కంపెనీల షేర్లను బై ఆన్ డిప్స్ కింద కొనుగోలు చేయవచ్చని బ్రోకరేజ్ అభిప్రాయపడింది. ఈ నెలలో పెట్టుబడులు పెట్టేందుకు యాక్సిస్ బ్రోకరేజ్ అన్ని కంపెనీల షేర్లను ఇన్వెస్టర్లకు సూచిస్తోంది. ఇందుకోసం టాప్ కంపెనీలను పిక్ చేయడంతో పాటు వాటికి టార్గెట్ ధరలను కూడా బ్రోకరేజ్ వెల్లడించింది. ఐసిఐసిఐబ్యాంకు టార్గెట్ ప్రైస్ రూ.1,150, టెక్ మహీంద్రా టార్గెట్ ధర రూ.1,300, మారుతి సుజుకి ఇండియా టార్గెట్ ధర రూ.9,760, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా టార్గెట్ ధర రూ.750, దాల్మియా భారత్ టార్గెట్ ధర రూ.2,120, ఫెడరల్ బ్యాంకు టార్గెట్ ధర రూ.170గా యాక్సిస్ సెక్యూరిటీస్ అంచనా వేసింది. యాక్సిస్ సెక్యూరిటీస్ తన ఇన్వెస్టర్ల కోసం మొత్తం 16 షేర్లను కొను గోలు కోసం సిఫార్సు చేసింది. ఇందులో వరుణ్‌బెవరేజెస్ టార్గెట్‌ధర రూ.1,500, అశోక్‌లేలాండ్ టార్గెట్‌ధర రూ.175, ఇన్ఫోసిస్ టార్గెట్‌ధర రూ.1,800, పిఎన్‌జి ఇన్‌ఫ్రా టార్గెట్ ధర రూ.390, ఐటిసి టార్గెట్ ధర రూ.377, హెల్త్ కేర్ గ్లోబల్ ఎంటర్ ప్రైజెస్ టార్గెట్ ధర రూ.330, ప్రజ్ ఇండస్ట్రీస్ టార్గెట్ ధర రూ.550, సిసిఎల్ ప్రోడక్ట్స్ టార్గెట్ ధర రూ.650, పాలిక్యాబ్ ఇండి యా టార్గెట్ ధర రూ.3,390, బజాజ్ ఫైనాన్స్ టార్గెట్ ధర రూ.7,400గా సిఫార్సు చేసింది.

# మెటాలో మరోసారి ఉద్యోగాల కోత!




**వాషింగ్టన్, మార్చి 7:** ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ మాతృసంస్థ మెటా మరింత మంది ఉద్యోగులను తొలగించే యోచనలో ఉన్నట్లు సమాచారం. బహుశా వచ్చే వారం లోనే సదరు ఉద్యోగులకు సమాచారాన్ని అందచేసే అవకాశం ఉందని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు తెలిపారు. నవంబరులోనే మెటా 11వేల మందిని తొలగించిన విషయం విదితమే. భారీ ఎత్తున సిబ్బందిని తగ్గించుకునే యోచనలో మెటా ఉన్నట్లు తెలుస్తోంది. అవసరం లేని బృందాలన్నింటినీ తొలగించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఫలితంగా మరోసారి వేలాది మంది ఉద్యోగులు ఇంటిబాట పట్టకతప్పదని తెలుస్తోంది. ఇటీవలి కాలంలో మెటాకు వాణిజ్య ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయం గణనీయంగా తగ్గింది. దీంతో ఆర్థిక లక్ష్యాలను చేసుకోవడం కష్టతరంగా మారింది. దీంతో వ్యయ నియంత్రణ చర్యలు అనివార్యమయ్యాయి. అందులో భాగంగానే ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకుంటోంది. మరోవైపు వర్చువల్ రియాలిటీ వేదిక మెటావర్స్‌పై మెటా భారీ ఎత్తున ఖర్చు చేస్తోంది. దీని పరిశోధన, అభివృద్ధిపై పెద్ద ఎత్తున ఖర్చు చేస్తోంది. దీని పరిశోధన, అభివృద్ధిపై పెద్ద ఎత్తున ఆర్థిక వనరులను వెచ్చిస్తోంది. దీని నుంచి ఆదాయం రాబట్టుకోవడానికి ఇంకా సమయం పడుతుంది. ఈ నేపథ్యంలో ప్రస్తుత వనరులను జాగ్రత్తగా వినియోగించుకొనేందుకు ఖర్చులను తగ్గించుకుంటోంది.


# బ్యూటీ వ్యాపారంలో రిలయన్స్ దూకుడు!

**న్యూఢిల్లీ, మార్చి 7:** ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ గ్రూప్ వేగంగా విస్తరిస్తోంది. అయితే అంబానీకి చెందిన రిలయన్స్ రిటైల్ వ్యాపారం కుమార్తె ఇషాఅంబానీచేతికి వెళ్లిన తర్వాత గతంలో ఎన్నడూ చూడనివేగంతో దూసుకుపోతోంది. తాజాగా రిలయన్స్ రిటైల్ తన ఇ-కామర్స్ బ్యూటీ ప్లాట్‌ఫారమ్ తీరాను ప్రారంభించేందుకు సిద్ధమైంది. దీనికి తోడు త్వరలో తన ఆఫ్‌లైన్ స్టోర్లను విస్తరించాలని ప్లాన్ చేస్తోంది. ఇందులో భాగంగా మొదటి స్టోర్‌ను ముంబై నగరంలో ఏప్రిల్‌లో ఓపెన్ చేస్తోంది. రానున్న కాలంలో స్టోర్లను దేశం లోని తర నగరాలకూ విస్తరించేందుకు రిలయన్స్ గ్రూప్ సిద్ధంగా ఉంది. వీటిని 'షాప్-ఇన్-షాప్' , స్వతంత్ర ఫార్మాట్‌లలో ఏర్పాటు చేయనున్నట్లు కంపెనీ అధికారి ఒకరు వెల్లడించారు. కంపెనీ తన తీరా స్టోర్స్ ద్వారా మేకప్, స్కిన్ కేర్, హెయిర్ కేర్, బాతింగ్, సువాసన లు, మెన్స్ బ్యూటీ, లగ్జరీ ఉత్పత్తులను అందించ నుంది. ప్రస్తుతం ప్లాట్ ఫారమ్ రిలయన్స్ ఉద్యోగులందరికీ అందుబాటులో ఉంది. అయితే త్వరలో సాధారణ ప్రజల కోసం తెరవబడుతుందని రిలయన్స్ రిటైల్ డైరెక్టర్ వెల్లడించారు. తీరా స్టోర్‌లు వర్చువల్ ట్రై-ఆన్స్, కస్టమైజ్డ్ సిఫార్సు ల వంటి అనేక సాంకేతిక సౌకర్యాలను కలిగి ఉంది. లగ్జరీ ఉత్పత్తులు తీరా రెడ్ అనే ప్రత్యేక వర్గం కింద రిటైల్ చేయబడతాయి. గత సంవత్సరం రిలయన్స్ రిటైల్ మేకప్ అండ్ పర్సనల్ కేర్ బ్రాండ్ ఇన్‌సైట్ కాస్మటిక్స్‌లో నియంత్రణ వాటాను కొనుగోలు చేసిన విషయం విదితమే.

# అకస్మాత్తుగా పనిచేయని ట్విట్టర్ లింక్స్

**వాషింగ్టన్, మార్చి 7:** సోమవారం రాత్రి ట్విట్టర్ అకస్మాత్తుగా కొన్నిగంటల పాటు నిలిచిపోయింది. ట్విట్టర్‌లో లింక్స్ పనిచేయక కొందరు ఇబ్బంది పడితే, మరికొందరికి తమ ఫీడ్‌లో ఇతరుల ట్వీట్స్ కనబడలేదు. దీంతో ఒక్కసారిగా కలకలం రేగింది. ఈలోపు ట్విట్టర్ సిబ్బంది రంగంలోకి దిగడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. ట్విట్టర్ ఎపిఐలో తప్పుడు ఆర్పులతో ఈ పరిస్థితి తలెత్తినట్లు ప్లాట్‌ఫార్మర్ అనే టెక్ రంగ విశ్లేషణ సంస్థ తాజాగా వెల్లడించింది. ఈ సమయంలో విధుల్లో ఒక్కరే ఇంజినీర్ ఉన్నారని, ఆయన చేసిన పొరపాటు ఫలితంగానే ట్విట్టర్ కొన్ని గంటల పాటు స్తంభించిపోయిందని పేర్కొంది. ఎపిఐ మార్పులతో ట్విట్టర్ స్తంభించిపోవడమే కాకుండా అంతర్గత వ్యవస్థల్లోనూ సమస్యలు తలెత్తినట్లు సమాచారం. దీంతో ఇతర విభాగాల్లోని ఇంజినీర్లు రంగంలోకి పరిస్థితిని చక్కదిద్దారు. ఘటనపై ఎలాన్ మస్క్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. కాగా ఈ విషయమై ఆయన ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఎపిఐ కోడ్‌మొత్తం టచ్ చేసే కుప్పకూలేలా తయారైందని వ్యాఖ్యానించారు. కోడ్ మొత్తాన్ని మార్చాల్సి వస్తుందేమోనని కూడా అనుమానం వ్యక్తం చేశారు. ఖర్చుల తగ్గింపు పేరిట మస్క్ ట్విట్టర్‌లో ఉద్యోగుల తొలగింపునకు దిగాక సాంకేతిక సమస్యలు పెరిగాయని పరిశీలకులు చెబుతున్నారు.





డిజిసేస్తం, డిజిటల్ చెల్లింపు సంబంధిత సమాచారానికి ఆటోమేటెడ్ ప్రతిస్పందనల కోసం 24/7 హెల్ప్‌లైన్: టోల్-ఫ్రీ నంబర్: 1800-891-3333; షార్ట్ కోడ్: 14431; వెబ్‌సైట్: www.digisaathi.info

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.